www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్   సంపుటి : 16   సంచిక : 232 ఆదివారం, మే 17, 2026 , పేజీలు - 12   వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## పోలీసులకు లొంగిపోయిన భగీరథ

● లాయర్ల సమక్షంలో అప్పగించానన్న బండి

● నార్సింగ్ వద్ద అదుపులోకి తీసుకున్నట్లు పోలీసుల వెల్లడి



**హైదరాబాద్,మే 16 :** పోక్సో కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి సాయి భగీరథ్ ఎట్టకేలకు పోలీసుల ఎదుట లొంగిపోయారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కుమారుడు భగీరథ్‌ను అడ్వకేట్ల సమక్షంలో పోలీసులకు అప్పగించారు. చట్టం మీద గౌరవంతోనే భగీరథ్‌ను పోలీసులకు మిగతా2లో...

## ఐసిసి టెర్రరిస్ట్ అబూ బిలాల్ అల్ మినుకీ హతం

● నైజీరియాతో కలసి అంతమొందించిన అమెరికా ● మోస్ట్‌వాంటెడ్ ఉగ్రవాదిని అంతమొందించినట్లు ట్రంప్ ప్రకటన



2లో

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

- 18నుండి 23వరకు క్రీడా పర్యాటక వారోత్సవాలు
- జిల్లా కలెక్టర్లతో సిఎస్ టెలీకాన్ఫరెన్స్



**హైదరాబాద్,మే 16** ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 18 తేదీ నుండి 23వ తేదీ వరకు నిర్వహించే యువజన, క్రీడా, పర్యాటక వారోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మే 18 నుండి 23 వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమాల నిర్వహణపై స్పెషల్ సిఎస్ లు జయేష్ రంజన్, వాణి ప్రసాద్‌లతో మిగతా2లో...

# పెట్రో ధరల పెంపు.. ప్రజల నెత్తిన పిడుగు

● ఈ నిర్ణయంతో అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం

● ధరల పెంపు దారుణం అంటూ ఎక్స్‌లో సిఎం రేవంత్ పోస్ట్

**హైదరాబాద్,మే 16 :** పెట్రో ధరల పెంపు వల్ల నిత్యావసరాల ధరలు పెరిగి సామాన్యుల పాలిట పిడుగుపాటు అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై స్పందించారు. నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న పెట్రోల్, డీజిల్ ధరల పెంపు నిర్ణయం ఏ మాత్రం సమర్థనీయం కాదని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం చూపుతుందని తెలిపారు.మోదీ ప్రభుత్వ అసమర్థ పాలన, అనాలోచిత విధానాల కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందని సీఎం విమర్శించారు. ఆత్మనిర్భర్ కేవలం ఓట్లు రాల్చే నినాదమే తప్ప.. ఫలితాలు తెచ్చిన పాలసీ కాదన్నది తేలిపోయిందని సీఎం అన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు దెబ్బతిన్నాయని... యువత ఉపాధికి గ్యారెంటీ లేని పరిస్థితి దాపురించిందని వ్యాఖ్యానించారు. రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామన్న హామీ ఒట్టి మాటగా మిగిలిందన్నారు. గత పదేళ్లుగా రూపాయి విలువ పతనమవుతూ వస్తోందని... ఇప్పుడు ఆ పతనం పరాకాష్ఠకు చేరిందని అన్నారు. ఈ పరిస్థితుల్లో ఇరాన్ - ఇజ్రాయిల్ యుద్ధాన్ని సాకుగా చూపి పెట్రోల్, డీజిల్ రేట్లను పెంచడం సామాన్యుల నడ్డి విరచడమే అంటూ మిగతా2లో...



## జూన్ 25 నుంచి సర్ ప్రక్రియ

● ఇంటింటికి వెళ్లి బిఎల్‌వోల పరిశీలన ● సీఈవో సుదర్శన్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,మే 16 :**దేశ వ్యాప్తంగా సర్ పక్రియ ప్రారంభమైందని.. తెలంగాణలో జూన్ 25 నుంచి ఈ పక్రియ మొదలవుతుందని సీఈవో సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఇంటింటికీ వెళ్లి బీఎల్‌వో లు ప్రత్యేక సర్వే చేస్తారని అన్నారు. ప్రతి ఓటరుకూ ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తారని.. ప్రతి ఇంటినీ కనీసం మూడు సార్లు బీఎల్‌వో సందర్శిస్తారని చెప్పారు. కొత్త ఓటర్ల వివరాలను ఫారం-6లో ప్రత్యేకంగా నమోదు చేస్తారన్నారు. వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లోనూ ఎన్యుమరేషన్ అవకాశం ఉందని తెలిపారు. హెల్ప్‌లైన్ 1950తో పాటు కాల్ యువర్ బిలెన్‌వో సదుపాయం కల్పించినట్లు చెప్పారు. ఎన్యుమరేషన్ దశలో ఫారం తప్ప అదనపు పత్రాలు అవసరం లేదని సీఈవో తెలిపారు. ఫారం ఇచ్చిన వారందరి పేర్లు డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో చేర్చుతారని, ఫారం ఇవ్వని ఓటర్ల జాబితా బూత్ వారీగా ప్రదర్శిస్తారని తెలిపారు. డ్రాఫ్ట్ రోల్స్ తర్వాత మిగతా2లో...



## నెదర్లాండ్స్ పర్యటనలో ప్రధాని మోడీ

మోడీకి ప్రవాసభారతీయులు ఘన స్వాగతం

సెమీ కండక్టర్ల విషయలంఓ భారత్ దూసుకెళ్తోందని వెల్లడి

యూనికార్న్ సంస్థలు వందకు చేరాయని ప్రకటన

మన సంస్కృతీసంప్రదాయాలు చిరస్మరణీయమని కితాబు

**న్యూఢిల్లీ,మే 16 :**సెమీకండక్టర్ల విషయం లో భారత్ కీలక ముందడుగు వేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారతదేశం అభివృద్ధిలో దూసుకెళ్తోందని నరేంద్ర మోదీ అన్నారు. మిగతా2లో...

## నీట్ పేపర్ లీక్ వ్యవహారం.. ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించండి

- మోడీని డిమాండ్ చేసిన రాహుల్



**న్యూఢిల్లీ,మే 16:** సంచలనం సృష్టించిన 'నీట్' ప్రశ్నాపత్రం లీక్‌కు సంబంధించి కేంద్రంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ శనివారంనాడు విమర్శలు కొనసాగించారు. తక్షణం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. మిగతా2లో...

## 20న రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాపులు బంద్

- ఆన్‌లైన్ మెడికల్ దందాకు వ్యతిరేకంగా నిర్ణయం




**విజయవాడ,మే 16:** మే 20న రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాపులు బంద్ కానున్నాయి. కేంద్ర ప్రభుత్వం నిర్ణయానికి వ్యతిరేకంగా బందుకు డ్రగ్స్ కంట్రోల్ ఆఫీసర్స్ ఇండియా వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపునిచ్చింది.. కోవిడ్ సమయంలో వచ్చిన ఆదే శాలను అడ్డంగా పెట్టుకుని అక్రమ దందా జరుగుతుందని ఆరోపించింది. ఆన్‌లైన్ బిజినెస్ లో నకిలీ మందులతో పాటు ప్రమాదకరమైన మందులు సరఫరా అవుతున్నాయని అసోసియేషన్ పేర్కొన్నది.. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఆన్‌లైన్ సేవలకు ఫుల్ స్టాప్ పెట్టాలని అసోసియేషన్ డిమాండ్ చేస్తోంది. దీని వల్ల సామాన్య ప్రజలు మందులు కొనుగోలు చేయడంలో ఇబ్బందులు ఎదుర్కోవచ్చు. ఆన్‌లైన్‌లో మందులు విక్రయించే ఈ-ఫార్మసీ మిగతా2లో...



2లో

బుల్లెట్ బండి ఎక్కిన చంద్రబాబు

## మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు

- నమ్మకమైన బ్యాంక్‌గా స్త్రీనిధి ఎదగాలి: మంత్రి సీతక్క సూచన



**హైదరాబాద్,మే 16 :** ఉద్యోగులు హక్కులతో పాటు విధులు కూడా గుర్తుంచుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. స్త్రీనిధి సంస్థను అందరం కాపాడుకోవాల న్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు స్త్రీనిధి తోడ్పాటు అందిస్తోందని వెల్లడించారు. మైక్రో ఫైనాన్స్ బాధల నుంచి మహిళలకు విముక్తి కోసం స్త్రీనిధి ఏర్పాటయిందని తెలిపారు. ఇప్పటివరకు రూ.24 వేల కోట్ల రుణాలు పంపిణీ చేసిన స్త్రీనిధి అని చెప్పారు. 32 లక్షల మహిళలకు రుణాలు అందించిందని స్పష్టం చేశారు. తెలంగాణ మహిళలకు నమ్మకమైన బ్యాంక్‌గా స్త్రీనిధి మిగతా2లో...

# మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు

(మొదటి పేజీ తరువాయి)

ఎదగాలన్నారు. ఇతర రాష్ట్రాలు కూడా తెలంగాణ స్త్రీనిధి మోడల్‌ను అనుసరిస్తున్నాయని.. మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడుతున్న స్త్రీ నిధి బ్యాంక్‌పై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తప్పుడు ఆరోపణలు వస్తే వెంటనే వెరిఫై చేసి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అప్పుడు ఆరోపణలతో సంస్థ ప్రతిష్ట దెబ్బతినకూడదని మంత్రి వివరించా రు. మహిళల అభివృద్ధే సమాజ అభివృద్ధికి పునాది అని చెప్పారు.

చిన్న వ్యాపారాలు, గృహాధారిత ఉపాధికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిందింది. ఆదివాసీ మహిళల ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తున్నాం. స్త్రీనిధి మహిళల కోసం మహిళల ఆధ్వర్యంలో నడిచే సంస్థ. స్త్రీనిధిని కాపాడుకోవాలి. ఉద్యోగ అనుకూల ప్రభుత్వం మా ప్రభుత్వం. స్త్రీ నిధి ఏర్పాటులో, దాన్ని విజయవంతం చేయడంలో కృషిచేసిన విద్యాసాగర్ రెడ్డికి అభినందనలు. నూతన నాయకత్వంలో ఈ సంస్థ మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నానని మంత్రి సీతక్క వెల్లడించారు.

# జూన్ 25 నుంచి సర్ ప్రక్రియ

(మొదటి పేజీ తరువాయి)

అభ్యంతరాలను స్వీకరిస్తామని చెప్పారు. పుట్టిన తేదీ ఆధారంగా పత్రాల సమర్పణకు నిబంధనలు వర్తిస్తాయన్నారు. 1987 జూలై 1కు ముందు పుట్టిన వారికి ఒకే పత్రం సరిపోతుందని.. 1987 – 2004 మధ్య పుట్టిన వారికి తల్లిదండ్రుల వివరాలు కూడా తప్పనిసరి అని చెప్పారు.

2004 తర్వాత జన్మించిన వారికి తల్లిదండ్రుల పత్రాలు తప్పనిసరన్నారు. 200 2లో రాష్ట్రంలో సర్ చేశారని సీఈవో తెలిపారు. 18 సం.రాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండా లన్నదే ఎస్ఐఆర్ ఉద్దేశమన్నారు. రాష్ట్రంలో 3.45 కోట్ల ఓటర్లు, 35 వేల పోలింగ్ స్టేషన్లు ఉన్నాయ న్నా రు. పొలిటికల్ పార్టీలకు కూడా దీనిపై సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎన్యుమరేషన్ తర్వాత డ్రాఫ్ట్



విడుదల చేస్తామని.. అందులో చూసుకొని ఓటర్లు మార్పు, చేర్పులు చేసుకోవచ్చని సీఈవో సుందర్శన్ రెడ్డి వెల్లడించారు.

జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి సర్వే, జూలై 31న డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా విడుదల ఉంటుందని అన్నారు. జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుంది. అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితా విడుదల విడుదల చేస్తారు.

# నెదర్లాండ్స్ పర్యటనలో ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో ఉందని చెప్పారు. దేశంలో ప్రస్తుతం నెలకు 20 బిలియన్ డాలర్ల డిజిటల్ ట్రాన్సాక్షన్లు జరుగుతున్నాయని తెలిపారు. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవని.. ప్రస్తుతం అవి 100కు చేరాయన్నారు. సెమీకండక్టర్ల అంశం లోనూ భారత్ ముందడుగు వేసిందని.. ఆ దిశగా పనులు కూడా జరుగుతున్నాయని పేర్కొన్నారు. నెదర్లాండ్స్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ.. ది హేగ్ నగరంలో ప్రవాస భారతీయులను కలిశారు. వారితో మాటామంతీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐలపై ప్రశంసలు కురిపించారు. లక్ష్యాలను అధిగమించి వారు పని చేస్తున్నారని కొనియాడారు. సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రధానికి ఘనస్వాగతం లభించింది. ప్రవాస భారతీయులతో కరచాలనం, మాటామంతీ నిర్వహించారు. నెదర్లాండ్స్ నాయకత్వంతో ఎప్పుడు మాట్లాడినా ప్రవాస భారతీయులను ఎంతో ప్రశంసించేవారని ప్రధాని గుర్తు చేసుకున్నారు. హేగ్ నగరం భారతీయ స్నేహానికి సజీవ చిహ్నంగా మారిందన్నారు. కాలం మారినా.. భారతీయ సంస్కృతి మారలేదని కొనియాడారు. ఈ సందర్భంగా ఈయూ దేశాలనుద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ చెల్లింపుల్లో భారత్ అగ్రస్థానంలో ఉంది. నెలకు 20 బిలియన్ డాలర్ల విలువైన డిజిటల్ చెల్లింపులు జరుగుతున్నాయి. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవి. ఇప్పుడు 100కిపైగా ఉన్నాయి. భారత్‌లో సెమీ కండక్టర్ ప్లాంట్ల పనులు జరుగుతున్నాయి. మేడిన్ ఇండియా చిప్‌లు తయారవు తున్నాయి. ఏఐ సమ్మిట్, జీ20 సమావేశాలను విజయవంతంగా నిర్వహించగలిగాం. భారత్‌లో 90 కోట్ల మంది ఓటర్లుగా నమోదయ్యారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో 64 కోట్ల మంది ఓటు వేశారు.

ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. 'ఇంతటి ప్రేమ, ఉత్సాహాన్ని చూసి నెదర్లాండ్స్‌లో ఉన్నానన్న సంగతి ఒక్క క్షణం మర్చిపోయాను. భారతదేశంలోనే ఓ ఉత్సవానికి హాజరైనట్లు అనిపించింది. భారత స్నేహానికి ది హేగ్ సజీవ చిహ్నంగా మారిందని అనిపి స్తోంది. నేను నెదర్లాండ్స్ నాయకత్వంతో మాట్లాడిన ప్రతిసారీ వారు ప్రవాస భారతీయులను ప్రశంసిస్తూనే ఉంటారు. నెదర్లాండ్స్ సమాజానికి, ఆర్థిక వ్యవస్థకు మీరు చేసిన సేవకు ప్రతి భారతీయుడు గర్వపడుతు న్నాడు. మీ పూర్వీకులు ఇక్కడికి వచ్చినప్పుడు ఎన్నో విషయాలను వదిలేశారు. కానీ కొన్ని విషయాలు ఎల్లప్పుడూ వారితోనే ఉండిపోయాయి. భారతదేశ మట్టి పరిమళం, పండుగల జ్ఞాపకాలు, భక్తి గీతాల రాగాలు, పూర్వీకులు అందించిన విలువలు వారితోనే ఉన్నాయి. కాలక్రమేణా ఎన్నో సంస్కృతులు కనుమరుగయ్యాయనే వాస్తవానికి మానవ చరిత్రే సాక్ష్యం. కానీ భారతదేశ విభిన్న సంస్కృతి ఇప్పటికీ మన ప్రజల హృదయాల్లో బలంగా ఉంది. తరాలు మారాయి, దేశాలు మారాయి, పరిసరాలు మారాయి, కానీ కుటుంబ విలువలు, మనం ఒక సమూహానికి చెందినవారమనే భావన ఎన్నడూ మారలేదు. సరిగ్గా 12 ఏళ్ల క్రితం ఇదే రోజున, 2014 మే 16న లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. దశాబ్దాల తర్వాత భారత దేశంలో సంపూర్ణ మెజారిటీతో స్థిరమైన ప్రభుత్వం ఏర్పడింది. అప్పటి నుంచి కోట్లాది మంది భారతీయుల నమ్మకం నన్ను ఆగనివ్వదు, అలసిపోనివ్వదు' అని చెప్పుకొచ్చారు.

# 20న రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాపులు బంద్

(మొదటి పేజీ తరువాయి)

కంపెనీలకు వ్యతిరేకంగా ఈ సమ్మె జరుగుతోంది. సరైన పరీక్షలు చేయకుండానే ఆన్‌లైన్ ఎలాట్‌ఫామ్‌లలో మందులు అమ్ముతున్నారని, ఇది రోగుల భద్రతకు పెద్ద ముప్పుగా పరిణమించవచ్చని ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ చెబుతోంది. అనేక ఈ–ఫార్మసీ వెబ్‌సైట్లు సరైన వైద్య ధృవీకరణ లేకుండా మందులను పంపిణీ చేస్తున్నాయని ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ ఆరోపిస్తున్నాయి. పాత ప్రిస్క్రిప్షన్‌లను తరచుగా తిరిగి వాడుతున్నారు, ఇప్పుడు, ఏఐ సాంకేతికతతో, మందులను కొనుగోలు చేయడానికి నకిలీ ప్రిస్క్రిప్షన్‌లను సృష్టించవచ్చు. ఇది యాంటీబయాటిక్‌ల దుర్వినియోగం, వ్యసనపరులైన మందుల దుర్వినియోగంలో వేగవంతమైన పెరుగుదలకు దారితీయవచ్చు, ఇది భవిష్యత్తులో తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు కారణం కావచ్చు. అంతేకాకుండా, ఆన్‌లైన్ ఎలాట్‌ఫారమ్‌లలో మందులను భారీ తగ్గింపులకు అమ్మడం చిన్న దుకాణదారుల వ్యాపారాలను తీవ్రంగా దెబ్బతీస్తోంది. స్థానిక వైద్య దుకాణాలపై ప్రజలు ఆధారపడే గ్రామాలు, చిన్న పట్టణాలలో ఈ సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే, అనేక చిన్న మందుల దుకాణాలు మూతపడవచ్చని, దీనివల్ల మందుల లభ్యతపై ప్రభావం పడుతుందని ఏఐఓసీడీ పేర్కొంది.

# బుల్లెట్ బండి ఎక్కిన చంద్రబాబు




**శ్రీకాకుళం,మే 16 :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకాకుళం జిల్లా నర్సన్నపేటలో పర్యటించారు. 'స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజావేదిక సమీపంలోని స్టాళ్లను సీఎం చంద్రబాబు పరిశీలించారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో 'స్వర ఆర్ట్ గ్యాలరీ'లో గిరిజనులు ప్రత్యేకంగా రూపొందించిన ఓవర్‌కోట్‌ను ఆయన కొనుగోలు చేసి ధరించారు. అనంతరం శ్రీకాకుళం జిల్లాలో పోలీసులు ఏర్పాటు చేసిన 'హెల్మెట్ బ్యాంక్'ను సందర్శించారు. పోలీసులను అభినందించిన సీఎం హెల్మెట్ ధరించి బుల్లెట్ వాహనం ఎక్కారు. ఆయన వెంట కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు, అధికారులు ఉన్నారు.

# నా వ్యాఖ్యలను వక్రీకరించారు.. భారత యువతను చూసి గర్విస్తున్నా : సీజేఐ సూర్యకాంత్



**న్యూఢిల్లీ,మే 16 :** కొందరిని తాను పరాన్నజీవులుగాలేదా బొద్దింకలుగా పోల్చిన వివాదంపై భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ స్పందించారు. ఒక కేసు విచారణ సందర్భంగా తాను మౌఖికంగా చేసిన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని చెప్పారు. నకిలీ సర్టిఫికెట్‌లు, బోగస్ డిగ్రీలతో మీడియాలోకి, న్యాయవ్యవస్థలోకి, ఇతర వృత్తుల్లోకి ప్రవేశించేవారిని ఉద్దేశిస్తూ తాను ఈ వ్యాఖ్యలు చేశానని అన్నారు. అలాంటి వారే మీడియా (వీవంఋ), సోషల్ మీడియాతోపాటు ఇతర రంగాల్లోకి చొరబడ్డారని అన్నానని చెప్పారు. అలాంటి వారినే తాను పరాన్నజీవులుగా పేర్కొన్నట్లు తెలిపారు.కానీ మీడియాలో కొందరు తన వ్యాఖ్యలను వక్రీకరించారని ఆవేదన సీజేఐ ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. భారతీయ యువతపట్ల తాను ఎంతో గర్వపడుతున్నానని పేర్కొన్నారు. శుక్రవారం ఓ కేసు విచారణ సందర్భంగా మౌఖికంగా చేసిన వ్యాఖ్యలను మీడియాలోని ఒక వర్గం వక్రీకరించిన తీరును చదివి తాను ఆవేదన చెందానని చెప్పారు. మన దేశ యువతను విమర్శించానని చెప్పడం పూర్తిగా నిరాధారమని అన్నారు. మన దేశ యువతను చూసి తాను ఎంతో గర్వపడుతున్నానని పేర్కొన్నారు. తనపట్ల భారత యువతకు గౌరవ మర్యాదలు ఉన్నాయని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని అన్నారు. యువతను దేశాభివృద్ధికి మూలస్తంభాలుగానే చూస్తానని సూర్యకాంత్ తెలిపారు.

# పోలీసులకు లొంగిపోయిన భగీరథ

(మొదటి పేజీ తరువాయి)

అప్పగించినట్లు ఆయన తెలిపారు. చట్టం ముందు అందరూ సమానమే.. చట్టానికి అందరూ లోబడి ఉండాల్సిందే అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ..'నా కుమారుడు భగీరథ్‌పై పోక్సో కేసు ఆరోపణలు వచ్చాయి. చట్టాలపై ఉన్న గౌరవంతో అడ్వకేట్ల ద్వారా పోలీసుల విచారణకు అప్పగించాను. నేను ఇంతకు ముందే చెప్పా.. చట్టం ముందు నా బిడ్డ అయినా, సామాన్యుడైనా సమానమే. అందరం చట్టాలకి లోబడి ఉండాల్సిందే. మా అబ్బాయి ఏ తప్పూ చేయలేదని పదేపదే చెబుతున్నాడు. వాస్తవానికి ఫిర్యాదు రాగానే స్టేషన్‌లో అప్పగిద్దామని అనుకున్నా. లాయర్లను సంప్రదించి మా వద్ద ఉన్న ఆధారాలను నా కుమారుడు వారి ముందుంచాడు. వాటిని చూసి కేసు కొట్టేస్తారని.. బెయిల్ తప్పకుండా వస్తుందని లాయర్లు చెప్పారు. అందుకే కొంత జాప్యం జరిగింది. ఈరోజు కూడా బెయిల్ వస్తుందనే లాయర్లు చెబుతున్నారు. అయితే ఇంకా జాప్యం చేయడం సరికాదని అనుకున్నా. ఆ ఉద్దేశంతో మా అబ్బాయిని తీసుకొచ్చి లాయర్ల ద్వారా విచారణ కోసం అప్పగించాను. న్యాయ వ్యవస్థపై సంపూర్ణమైన నమ్మకం ఉంది. సోమవారం నాడు కోర్టు ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉన్నప్పటికీ.. న్యాయ వ్యవస్థపై ఉన్న గౌరవంతో ఇంకా ఆలస్యం కావొద్దని విచారణకు అప్పగించా' అని తెలిపారు. అయితే పోలీసుల కథనం మరోలా ఉంది. నార్సింగ్ పోలీస్ అకాడమీ సమీపంలో భగీరథను అదుపులోకి తీసుకున్నామని చెబుతున్నారు. అక్కడి నుంచి అతడిని పేటబషీరాబాద్ స్టేషన్‌కు తరలించామని డిసిపి రమేశ్ రెడ్డి వెల్లడించారు.

# ఐసిసి టెర్రరిస్ట్ అబూ బిలాల్ అల్ మినుకీ హతం

**వాషింగ్టన్,మే 16:** ఉగ్రసంస్థ ఐసిస్‌కు చెందిన మరో మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టును మట్టుపెట్టామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ప్రకటించారు. నైజీరియా దళాలతో కలిసి అమెరికా దళాలు ఐసిస్ టెర్రరిస్టు అబూ బిలాల్ అల్ మినుకీని అంతం చేశాయని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఐసిస్ కార్యకలాపాలను పర్యవేక్షించే అతడు సంస్థలో నెం.2 నాయకుడిగా ఉండేవాడని ట్రంప్ చెప్పారు.ఆఫ్రికాలో దాక్కుంటే తనను ఎవరు ఏమీ చేయలేరని అతడు భావించాడని అన్నారు. కానీ అతడి సమాచారం తమకు నిత్యం అందుతూనే ఉందన్న విషయాన్ని మాత్రం పసిగట్టలేకపోయాడని ఎద్దేవా చేశారు. ఆఫ్రికా ప్రజలకు అతడి పీడ విరగడయ్యిందని కూడా ట్రంప్ వ్యాఖ్యానించారు. అతడి ఉగ్రనీడ తొలగిపోయిందని చెప్పారు. అబూ బిలాల్ అంతంతో ఐసిస్ గ్లోబల్ కార్యకలాపాలకు కూడా పెద్ద దెబ్బతగిలిందని చెప్పారు. ఈ మిషన్‌లో అమెరికా దళాలకు సహకరించిన నైజీరియా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అమెరికా, నైజీరియా సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించాయి. అతడి మృతితో ప్రపంచవ్యాప్తంగా ఐసిస్ కార్యకలాపాలు మరింత బలహీనమవుతాయని ట్రూత్‌లో ట్రంప్ పోస్టు పెట్టారు. నా ఆదేశాల మేరకు అమెరికా బలగాలు, నైజీరియా భద్రతా బలగాలు ఐసిస్ అగ్ర కమాండర్ అబు–బిలాల్ అల్–మినూకిని మట్టుబెట్టాయి. ఐసిస్‌లో రెండో అత్యున్నత హోదాలో ఉన్న మినూకి ఆఫ్రికాలో దాక్కోగలనని భావించాడు. కానీ మా గూఢచార వర్గాలు అక్కడా ఉన్నాయనే విషయం తెలుసుకోలేకపోయాడు. ఇక అతడు ఆఫ్రికా ప్రజలను భయభ్రాంతులకు గురిచేయలేడు. అమెరికన్లు లక్ష్యంగా ఆపరేషన్లకు ప్లాన్ చేయడంలో సహకరించలేడు. అమెరికాతో కలిసి పనిచేసిన నైజీరియా ప్రభుత్వానికి థాంక్స్' అని ట్రంప్ రాసుకొచ్చారు. నైజీరియాలో జన్మించిన మినూకి ఇస్లామిక్ స్టేట్ వెస్ట్ ఆఫ్రికా ప్రావిన్స్ సీనియర్ కమాండర్. ఇస్లామిక్ స్టేట్ తరఫున టెర్రర్ సెల్స్‌కు సూచనలు ఇవ్వడం, అంతర్జాతీయ నిధులను దారి మళ్లించడం వంటి కార్యకలాపాల్లో పాల్గొనేవాడు. ఆ ఆరోపణలతో 2023లో అమెరికా అతడిని ఉగ్రవాదిగా గుర్తించింది.

# నీట్ పేపర్ లీక్ వ్యవహారం ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నాపత్రాల లీకేజీతో 22 లక్షల మంది నీట్ విద్యార్థులు నష్టపోయారని, అయినప్పటికీ ప్రధాని దీనిపై పెదవి విప్పడం లేదని విమర్శించారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను తక్షణం తొలగిస్తారా? స్వయంగా ప్రధానమంత్రే ఇందుకు బాధ్యత వహిస్తారా? అని ప్రశ్నించారు. 'మోదీ జీ... ధర్మేంద్ర ప్రధాన్‌ను ఇప్పుడే తొలగించండి' అని ఆ ట్వీట్‌లో రాహుల్ పేర్కొన్నారు. వైద్యకళాశాలల్లో అడ్మిషన్ల కోసం మే 3న నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ–కమ్–ఎంట్రన్స్ పరీక్షలో అవకతవకలు వెలుగుచూడటంతో దీనిని రద్దు చేశారు. దీంతో దేశంలోని నలుమూలల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. జూన్ 21 తిరిగి పరీక్షలు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీనిపై రాహుల్ విమర్శలు గుప్పిస్తూ, నీట్ పరీక్షల కోసం రెండేళ్ల పాటు 22 లక్షల మంది విద్యార్థులు రేయింబవళ్లూ కష్టపడ్డారని, వారి కఠోర శ్రమ బూడిదలో పోసిన పన్నీరయిందని అన్నారు. పరీక్షలకు రెండ్రోజుల ముందే నీట్ పేపర్ వాట్సాప్‌లో డిస్టిబ్యూట్ అయిన విషయం యావద్దేశానికి తెలుసునని చెప్పారు. దీనితో తనకెలాంటి సంబంధం లేదని ధర్మేంద్ర ప్రధాన్ చెబుతున్నారని అన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

(మొదటి పేజీ తరువాయి)

కలసి శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువతలో క్రీడా స్ఫూర్తి, దేహదారుఢ్యం, సామాజిక చైతన్యం, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకై ఈ కార్యక్రమాలను చేపట్టినట్టు తెలిపారు. అదేవిధంగా పర్యాటక ప్రాంతాలపై ప్రజల్లో పెద్ద ఎత్తున చైతన్యం కల్పించాలని, పర్యాటక ప్రాంతాలను ప్రజలు సందర్శించేలా తగు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రధానంగా స్పోర్ట్స్ కార్యక్రమాలను రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో నిర్వహించాలన్నారు. ప్రతీ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, యువజన సంఘాలను భాగస్వామ్యం చేయాలన్నారు. 18న నిర్వహించే 'ఫిట్– తెలంగాణా థీమ్ తో రాష్ట్ర , జిల్లా కేంద్రాలలో 5ఐ రన్, అదే విధంగా అన్ని మండల కేంద్రాలలో వ్యాకథాన్, యోగ తదితర కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. తెలంగాణలో పర్యాటక రంగానికి ఉన్న అపారమైన అవకాశాలను ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఈ వారోత్సవాలు దోహదపడతాయని, దీనిలో భాగంగా ఈ వారం రోజులు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని అన్ని మ్యూజియంలలో ఉచిత ప్రవేశం కల్పించనున్నట్టు వెల్లడించారు. అదేవిధంగా జిల్లాల్లో కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్లపై కూడా జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోళ్లలో ఎక్కడ జాప్యం లేకుండా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

# పెట్రో ధరల పెంపు.. ప్రజల నెత్తిన పిడుగు

(మొదటి పేజీ తరువాయి)

విరుచుకుపడ్డారు. ప్రపంచంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపామని ఘనంగా ప్రకటించుకుంటున్న మోదీ ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఎలా సమర్థించుకుంటుందని రేవంత్ ప్రశ్నించారు. ఇటీవల జరిగిన నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంత ఎన్నికలకు ముందు మోదీ ప్రభుత్వం 'పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచం' అని పదే పదే ప్రకటించిందని గుర్తుచేశారు. ఫలితాలు వచ్చి పది రోజులు కూడా గడవకముందే రూ.3 కు పైగా ధరలు పెంచడం ప్రజల నమ్మకాన్ని వంచించడమే అని అన్నారు. కేవలం ఓట్ల కోసం, ఎన్నికల్లో విజయం కోసం మోదీ అబద్దాలు చెబుతారని ప్రజలు భావిస్తున్నారని... ఇది విశ్వాస ఘాతుకం అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పోస్ట్ చేశారు.


## కోటగుళ్ళ లో భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ పూజలు





**గణపురం ప్రతినిధి మే 16 (పీపుల్స్ న్యూస్ ):**గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో శనివారం అమావాస్య పర్వదిన సందర్భంగా భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

## హీమోఫీలియా అంటే ఏమిటి.. ఎవరికి వస్తుంది.. ఎలాంటి చికిత్సలు చేస్తారు..?



హీమోఫీలియా అనేది అరుదుగా కనిపించే వారసత్వ రక్తస్రావ వ్యాధి. ఈ వ్యాధిలో రక్తం గడ్డకట్టే సామర్థ్యం తగ్గిపోవడంతో చిన్న గాయాలకే ఎక్కువసేపు రక్తస్రావం జరుగుతుంది. కొన్ని సందర్భాల్లో ఎలాంటి గాయం లేకుండానే అంతర్గత రక్తస్రావం కూడా సంభవిస్తుంది. సరైన సమయంలో చికిత్స అందకపోతే ఇది జీవితాంతం శారీరక ఇబ్బందులకు దారితీయొచ్చని నిపుణులు చెబుతున్నారు. అయితే ప్రస్తుతం వైద్య రంగంలో వచ్చిన పురోగతితో హీమోఫీలియాను నియంత్రించగలుగుతున్నారని పేర్కొంటున్నారు. హీమోఫీలియాలో ప్రధానంగా రక్తం గడ్డకట్టేందుకు అవసరమైన క్లాటింగ్ ఫ్యాక్టర్లు తక్కువగా ఉంటాయి. హీమోఫీలియా Aలో ఫ్యాక్టర్ VIII లోపం ఉండగా, హీమోఫీలియా బీలో ఫ్యాక్టర్ IX లోపం కనిపిస్తుంది. ఈ కారణంగా చిన్న గాయాలకే అధిక రక్తస్రావం జరుగుతుంది. అలాగే కీళ్లు, కండరాల్లో అంతర్గత రక్తస్రావం జరిగితే దీర్ఘకాలికంగా కీళ్ల నష్టం, నొప్పులు, కదలికల సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని చెబుతున్నారు.చిన్న వయస్సులోనే కనిపించే లక్షణాలు..ఈ వ్యాధి తీవ్రత క్లాటింగ్ ఫ్యాక్టర్ లోపం స్థాయిపై ఆధారపడి ఉంటుంది. కొందరిలో శస్త్రచికిత్స లేదా గాయం తర్వాత మాత్రమే సమస్య బయటపడితే, మరికొందరిలో చిన్న వయస్సులోనే లక్షణాలు కనిపిస్తాయి. తరచూ ముక్కు నుంచి రక్తస్రావం, తేలికగా గాయాల మచ్చలు రావడం, చిన్న గాయాలకే ఎక్కువసేపు రక్తస్రావం, మోకాళ్లు, మోచేతులు, కాళ్ల కీళ్లలో వాపు, నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొన్నిసార్లు మూత్రం లేదా మలంలో రక్తం కూడా కనిపించే అవకాశం ఉంటుంది. శిశువుల్లో సర్కంసిజన్ తర్వాత అధిక రక్తస్రావం జరగడం, తొంగి నడవడం ప్రారంభించినప్పుడు శరీరంపై తెలియని గాయాల మచ్చలు కనిపించడం కూడా ప్రారంభ సంకేతాలుగా భావిస్తారు. హీమోఫీలియాకు పూర్తిస్థాయి శాశ్వత చికిత్స లేకపోయినా, ప్రస్తుతం అందుబాటులో ఉన్న చికిత్సలతో సమస్యను నియంత్రించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ప్రధానంగా లోపించిన క్లాటింగ్ ఫ్యాక్టర్‌ను శిరామార్గం ద్వారా శరీరంలోకి అందించే రీప్లేస్‌మెంట్ థెరపీ ఉపయోగిస్తారు. దీన్ని రక్తస్రావం జరిగినప్పుడు లేదా ముందస్తుగా రక్తస్రావాన్ని నివారించేందుకు ఇస్తారు.పలు రకాల చికిత్సా విధానాలు..కొత్తగా వచ్చిన ఎక్స్‌టెండెడ్ హాఫ్ లైఫ్ థెరపీలు ఎక్కువసేపు శరీరంలో పనిచేయడం వల్ల తరచూ ఇంజెక్షన్లు అవసరం లేకుండా చేస్తాయని చెబుతున్నారు. అలాగే నాన్-ఫ్యాక్టర్ థెరపీలు శరీరంలో రక్తం గడ్డకట్టే ప్రక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతున్నాయి. జీన్ థెరపీ కూడా హీమోఫీలియా చికిత్సలో ఆశాజనకంగా మారుతోంది. ఈ విధానంలో శరీరంలో పనిచేసే క్లాటింగ్ ఫ్యాక్టర్ జీన్లను ప్రవేశపెట్టి దీర్ఘకాలిక ఫలితాలు పొందే ప్రయత్నాలు జరుగుతున్నాయి. భవిష్యత్తులో ఇది చికిత్స విధానాన్ని మరింత మార్చే అవకాశం ఉందని వైద్య నిపుణులు భావిస్తున్నారు. హీమోఫీలియాతో జీవించడం కేవలం మందులతో మాత్రమే పరిమితం కాదు. రోజువారీ జీవనశైలిలో కూడా అనేక జాగ్రత్తలు అవసరం అవుతాయి. క్రీడలు, ప్రయాణాలు, సాధారణ పనుల సమయంలో కూడా గాయాలు కాకుండా జాగ్రత్తపడాల్సి ఉంటుంది. ఎక్కువ దెబ్బలు తగిలే క్రీడలను దూరంగా ఉంచాలని సూచిస్తున్నారు. అయితే ఈత, సైక్లింగ్ వంటి తక్కువ ప్రమాదం ఉన్న వ్యాయామాలు కండరాలను బలపరచడంలో, కీళ్ల ఆరోగ్యాన్ని కాపాడడంలో సహాయపడతాయి.ముందస్తు జాగ్రత్తలు అవసరం..తరచూ అంతర్గత రక్తస్రావం జరగడం వల్ల దీర్ఘకాలిక కీళ్ల నొప్పులు, కదలికల సమస్యలు ఏర్పడే ప్రమాదం ఉంది. అలాగే ఆకస్మిక రక్తస్రావం భయం, చికిత్సపై ఆధారపడాల్సి రావడం, ఆర్థిక భారం వంటి కారణాలు రోగులు, వారి కుటుంబాలపై మానసిక ఒత్తిడిని కూడా పెంచుతాయని నిపుణులు చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులో లేకపోవడం కూడా చికిత్సలో పెద్ద సవాలుగా మారుతోంది. అందుకే హీమోఫీలియాపై అవగాహన పెరగడం, త్వరగా నిర్ధారణ కావడం, నిరంతర వైద్య పర్యవేక్షణ చాలా ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు. సరైన చికిత్స, ముందస్తు జాగ్రత్తలు, కుటుంబ సహకారం ఉంటే హీమోఫీలియాతో బాధపడుతున్నవారు కూడా సాధారణ జీవితాన్ని గడపగలరని వైద్య నిపుణులు చెబుతున్నారు.

# మోదీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ ఆందోళన

### -- కూకట్ పల్లి మండల కమిటీ కార్యదర్శి జి. కృష్ణ

**బాలానగర్ మే17 ( పీపుల్స్ న్యూస్):**కేంద్ర ప్రభుత్వం వరుసగా పెంచుతున్న పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఐ పార్టీ కూకట్ పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో బాలానగర్ ప్రశాంత్ నగర్ ప్రధాన రహదారిపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో మండల కార్యదర్శి జి. కృష్ణ నేతృత్వంలో జరిగిన ఈ ఆందోళన లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జి. కృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిరంతరం ఇంధన ధరలను పెంచుతూ సామాన్య ప్రజలపై పెనుభారం



భారం మోపుతోందన్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్న వేళ పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో రైతులు, చిన్న వ్యాపారులు, కార్మికులు, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంధన ధరల పెరుగుదల కారణంగా రవాణా ఖర్చులు పెరిగి ప్రతి వస్తువు ధరపై ప్రభావం పడుతోందని, దీని వల్ల సామాన్య కుటుంబాల జీవనం మరింత కష్టమవుతోందన్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. ప్రజలపై పెరుగుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించాలంటే పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. లేదంటే ప్రజల తరఫున మరింత ఉధృతమైన ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కె. మనోచారి, పాండు, రాజు గౌడ్, రాములు, హనుమంతు, ఉమారాణి, సరోజ, ఇంద్ర, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పురాతన శిల్పాలకు కాపలాగా 3 శ్వేత నాగులు

### వాటిని తొలగించిన కాసేపటికే ఊహించని సీన్

**ములుగు జిల్లా ప్రతినిధి మే 16(పీపుల్స్ న్యూస్):**ములుగు జిల్లాలోని జాతీయ సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ పరిధిలో ఒక విచిత్రమైన, కలకలం రేపే ఘటన వెలుగుచూసింది. యూనివర్సిటీ ప్రహరీ గోడ నిర్మాణ పనుల వేళ కాకతీయుల కాలం నాటి పురాతన ఆలయ శిలలతో పాటు, వాటి కింద నుండి ఏకంగా మూడు శ్వేతనాగులు బుసలు కొడుతూ బయటకు రావడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది.ఈ ఘటనతో భయాందోళనకు గురైన సిబ్బంది పనులను తాత్కాలికంగా నిలిపివేశారు.వివరాల్లోకి వెళ్తే.. సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ చుట్టూ రూ. 24 కోట్ల వ్యయంతో, 8.4 కిలోమీటర్ల మేర ప్రహరీ గోడ నిర్మాణ పనులు చేపట్టారు. ఇప్పటికే దాదాపు 50 శాతం పనులు పూర్తయ్యాయి. అయితే, ఈ పనులు ప్రారంభమైనప్పటి నుంచీ ఈ ప్రాంతంలో కాకతీయుల కాలం నాటి ఆలయాల ఆనవాళ్లు, చారిత్రక అవశేషాలు బయటపడుతూనే ఉన్నాయి. చారిత్రక నేపథ్యం ఉన్నప్పటికీ, నిర్మాణ సంస్థ జేసీబీల సహాయంతో ఆ శిలలను




తొలగిస్తూ పనులను ముందుకు తీసుకెళ్తోంది.ఈ క్రమంలోనే జేసీబీతో ప్రహరీ గోడ కోసం కందకాలు తవ్వుతుండగా కొన్ని భారీ రాళ్లు అడ్డువచ్చాయి. సాధారణ రాళ్లే అనుకుని జేసీబీ ఆపరేటర్ వాటిని తొలగించేందుకు ప్రయత్నించగా.. అవి పురాతన ఆలయ నిర్మాణానికి ఉపయోగించిన రాతి శిలలని తేలింది. వాటిని కదిలించే క్రమంలో ఒక్కసారిగా మూడు శ్వేతనాగులు పడగవిప్పి బుసలు కొడుతూ బయటకు వచ్చాయి. అయితే శిలలను తొలగించే క్రమంలో జేసీబీ బకెట్ తగలడంతో ఒక శ్వేతనాగు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. మిగిలిన రెండు పాములు భీకరంగా బుసలు కొట్టడంతో భయపడిపోయిన జేసీబీ డ్రైవర్, అక్కడి సిబ్బంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పరుగులు తీశారు.ఇక ఈ ఘటన జరిగిన కొద్దిసేపటి తర్వాత కోలుకున్న ఆపరేటర్ తిరిగి వచ్చి జేసీబీ స్టార్ట్ చేసి పనులు ప్రారంభించడానికి ప్రయత్నించాడు. కానీ, అంతవరకు బాగానే ఉన్న జేసీబీ ఒక్కసారిగా మొరాయించడం స్టార్ట్ చేసింది. ఎంత ప్రయత్నించినా వాహనం స్టార్ట్ కాకపోవడంతో అక్కడ ఏదో దైవిక శక్తి ఉందనే ప్రచారం ఊపందుకుంది. దైవ సంకల్పం వల్లే ఇలా జరిగిందని భావించిన కాంట్రాక్టర్, సిబ్బంది ప్రహరీ గోడ నిర్మాణ పనులను తాత్కాలికంగా నిలిపివేశారు.తవ్వకాల్లో బయటపడ్డ శిలల ఆకృతిని బట్టి ఇక్కడ కాకతీయుల నాటి పురాతన ఆలయం ఉండేదని స్పష్టమవుతోంది. అంతటి ప్రాచీన శిలల కింద శ్వేతనాగులు కాపలాగా ఉండటం, జేసీబీ మొరాయించడంతో ఈ ప్రాంతంలో ఏదో రహస్యం దాగి ఉందంటూ స్థానికులు తీవ్ర భయాందోళనలు, ఆసక్తిని వ్యక్తం చేస్తున్నారు. చారిత్రక పరిశోధకులు దీనిపై స్పందించాల్సి ఉంది.

# విద్యా వారోత్సవాలలో హస్త కళలు సాంస్కృతిక కార్యక్రమం

**గణపురం ప్రతినిధి మే 16 (పీపుల్స్ న్యూస్):**గణపురం మండల కేంద్రంలోని పీఎం శ్రీ ఆదర్శ మోడల్ పాఠశాల లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో భాగంగాకళలు, హస్తకళలు, సాంస్కృతిక కార్యక్రమాలుఅనే అంశంపై ఘనంగా సాంస్కృతిక ఉత్సవాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి నుండి వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటుతూ అద్భుతమైన ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాధికారి ఎం. రాజేందర్,సిఎంఓ రమేష్,ఏఎంఓ విజయపాల్ రెడ్డి,టీజీ ఎంఎస్ ప్రధానోపాధ్యాయులు తిరుపతి హాజరయ్యారు.అదేవిధంగా జిల్లా స్థాయి విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు ప్రజాప్రతినిధులు పాల్గొని



కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కార్యక్రమం అనంతరం ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాల ప్రదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సాంస్కృతిక



ఉత్సవం విద్యార్థులలో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, సాంస్కృతిక విలువలను పెంపొందించడంలో ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని తెలిపారు.

# రైతుల జీవనాడి అయిన కాలువలను పట్టించుకోని లస్కర్లు: పూడిక, నాచుతో దర్శనమిస్తున్న వైనం

### లస్కర్లు కూడా ఆఫీసర్లే... ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించాలని రైతుల వేడుకోలు

**ఖమ్మం/నేలకొండపల్లి /మే16/(పీపుల్స్ న్యూస్):**వ్యవసాయానికి ప్రాణాధారమైన సాగునీటి కాలువలు ప్రస్తుతం నిర్వహణ లోపంతో కొట్టుమిట్టాడుతున్నాయి. పొలాలకు సాఫీగా నీరందించాల్సిన కాలువలు నాచు, చెత్తాచెదారంతో నిండిపోయి దర్శనమిస్తున్నాయి. కాలువల నిర్వహణను పర్యవేక్షించాల్సిన 'లస్కర్లు' (కాలువల కావలివాళ్లు/సిబ్బంది) తమ విధులను విస్మరించడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది.
పేరుకుపోయిన నాచు.. నిలిచిపోయిన నీటి ప్రవాహం.చాలా కాలంగా కాలువలను శుభ్రం చేయకపోవడంతో లోపల భారీగా నాచు పేరుకుపోయింది. దీనికి తోడు ప్లాస్టిక్ వ్యర్థాలు, పూడిక చేరి నీటి ప్రవాహానికి తీవ్ర అడ్డంకిగా మారాయి. కాలువల్లో నీరు ఉన్నప్పటికీ, ఈ నాచు కారణంగా నీరు ముందుకు సాగని పరిస్థితి నెలకొంది. దీనివల్ల చివరి ఆయకట్టు రైతులకు సకాలంలో సాగునీరు అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కాలువ గట్లపై అడవిని తలపిస్తున్న చెట్లు.మరోవైపు, కాలువ ఇరుపక్కలా భారీ ఎత్తున పిచ్చిమొక్కలు, ముళ్లపొదలు, పెద్ద పెద్ద చెట్లు పెరిగిపోయాయి. ఇవి కాలువ లోపలికి వంగిపోవడంతో నీటి ప్రవాహం మరింత మందగిస్తోంది. అంతేకాకుండా, ఈ పొదల కారణంగా కాలువ గట్లు బలహీనపడి, ఎప్పుడు ఎక్కడ గండి పడుతుందోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. విషసర్పాలకు, పురుగులకు ఇవి నివాసాలుగా మారడంతో కాలువ గట్ల వెంట నడవడానికి కూడా రైతులు భయపడుతున్నారు.లస్కర్ల నిర్లక్ష్యంపై ఆగ్రహం.పేరుకే లస్కర్లు 15 మంది.. కానీ కాలువ వైపు చూసేవారే లేరు" అని స్థానిక రైతులు మండిపడుతున్నారు.కాలువల్లో ఎక్కడైనా అడ్డంకులు ఉంటే తొలగించడం, నీటి ప్రవాహాన్ని క్రమబద్ధీకరించడం, కాలువలను శుభ్రంగా ఉంచడం లస్కర్ల ప్రధాన బాధ్యత. కానీ, క్షేత్రస్థాయిలో లస్కర్లు అసలు పనులే చేయడం లేదనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. విధులకు



హాజరుకాకుండా నిర్లక్ష్యం వహిస్తున్నా, ఉన్నతాధికారులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.తక్షణమే చర్యలు చేపట్టాలి.ప్రస్తుతం సాగు సీజన్ ప్రారంభమవుతున్న తరుణంలో కాలువల పరిస్థితి ఇలాగే ఉంటే పంటలు ఎండిపోయే ప్రమాదం ఉంది. కాబట్టి, సంబంధిత నీటిపారుదల శాఖ (ఇరిగేషన్) అధికారులు తక్షణమే స్పందించాలి. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న లస్కర్లపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి. యుద్ధప్రాతిపదికన కాలువల్లోని నాచును, పూడికను తొలగించాలి. గట్లపై ఉన్న భారీ



చెట్లను, పొదలను నరికివేసి నీటి ప్రవాహానికి మార్గం సుగమం చేయాలి.అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి, కాలువలకు పూర్వవైభవం తీసుకువచ్చి తమ పంటలను కాపాడాలని రైతులు కోరుతున్నారు.

ఆదివారం,
మే 17, 2026

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# బండి భగీరథ్‌పై లుకౌట్ నోటీసులు జారీ - స్నేహితులు, బంధువుల ఇళ్లపై నిఘా



**హైదరాబాద్ :**తెలంగాణలో సంచలనం సృష్టించిన కేంద్ర మంత్రి కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో పోలీసుల దర్యాప్తు వేగవంతం చేశారు. పరారీలో ఉన్న బండి భగీరథ్ కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. అతను దేశం దాటి పోకుండా లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. అతని ఫోన్ కాల్ డేటా ఆధారంగా బంధువులు, స్నేహితుల ఇళ్లపై పోలీసులు నిఘా పెట్టారు. భగీరథ్ కోసం 5 బృందాలు గాలిస్తున్నాయి. బంజారాహిల్స్‌లోని అతని తండ్రి నివాసానికి వెళ్లిన ఓ బృందం గంటపాటు తనిఖీలు చేసింది. అనంతరం అక్కడి నుంచి పోలీసులు వెళ్లిపోయారు. జూబ్లీహిల్స్, బంజా రాహిల్స్‌లోని సన్నిహితులు బంధువుల ఇళ్లల్లో మరో మూడు బృందాలు నిఘా పెట్టాయి. వీటితో పాటు కరీంనగర్‌లో మరో బృందం గాలిస్తోంది. ఉదయం నుంచి బండి భగీరథ్ లొంగిపోతారని ప్రచారం సాగింది. సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయం వద్ద, పేట్ బషీరాబాద్ పోలీసు స్టేషన్ వద్ద పోలీసులు బందోబస్తు, బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఎలాంటి ఆందోళనకర పరిస్థితులు ఏర్పడవద్దనే కోణంలోనే బారికేడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మరోవైపు ప్రభుత్వం కూడా ఈ వ్యవహారంలో తీవ్రంగా పరిగణిస్తోంది. మరోరోజు విచారణ కు వస్తా : ఈనెల 12 న బండి భగీరథ్ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేశారు. అదే రోజు పేట్ బషీరాబాద్ పోలీసు లు బుధవారం స్టేషన్‌కు రావాలని నోటీసులు జారీచేశారు. వీటికి బండి భగీరథ్ గైర్హాజరయ్యారు. తరువాత మరోసారి విచారణకు హాజరవుతానని పేట్ బషీరాబాద్ పోలీసులకు మెయిల్ పంపారు. విచారణకు పూర్తిగా సహకరిస్తామని మెయిల్?లో వెల్లడించారు. ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేము : పోక్సో కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ బండి భగీరథ్ దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం సుదీర్ఘంగా వాదనలు కొనసాగాయి. న్యాయమూర్తి జస్టిస్ టి.మాధవీ దేవి శుక్రవారం రాత్రి 9 గంటల నుంచి దాదాపు అర్ధరాత్రి 12 గంటల వరకు విచారణ చేపట్టారు. ఇరుపక్షాల న్యాయవాదుల వాదనలు విన్న అనంతరం బాలిక వాంగ్మూలం పరిశీలించిన తర్వాత ఈ దశలో ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమని న్యాయమూర్తి స్పష్టం చేశారు. పారిపోవడం సరైన పద్ధతి కాదు : మరోవైపు ఇదే కేసు గురించి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాతుతూ, బండి సంజయ్? తీరు నైతికంగా సరైనది కాదని పేర్కొన్నారు. నేరారోపణలు వచ్చేసరికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కుమారుడు పారిపోవడం సరైన పద్ధతి కాదని వెల్లడించారు. త్వరగా అతడిని అప్పగించాలని కోరారు. ఈ పరిణామాల తరువాత పోలీసులు ఇవాళ బండి భగీరథ్‌పై లుక్ ఔట్ నోటీసులు జారీచేశారు.

# బోరుబావిలో పడ్డ మనవడిని రక్షించి.. తాత మృతి



**నల్లగొండ, మే 16:** మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామంలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. నాలుగేళ్ల బాలుడు ప్రమాదవశాత్తు బోరుబావిలో పడ్డాడు. విషయం తెలిసిన వెంటనే బాలుడి తాత వెంకన్న అక్కడకు చేరుకుని చిన్నారిని రక్షించేందుకు బోరుబావిలోకి దిగాడు. ఈ క్రమంలో బోరుబావిలో వెంకన్న తలకిందులుగా ఇరుక్కుపోయాడు. దీంతో స్థానికుల సమాచారం మేరకు పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. పోలీసు బృందం ఎంతో శ్రమించి తాత, మనవడిని బయటకు తీశారు. వెంటనే ఇద్దరినీ స్థానిక ఆస్పత్రికి తరలించారు. అయితే బోరుబావిలో తలకిందులుగా ఇరుక్కోవడంతో ఊపిరాడక వెంకన్న తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. బోరుబావులను సరిగా మూయకపోవడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మనవడిని రక్షించబోయి తాత ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# ప్రాణాల మీదకు తెచ్చిన ప్రభుత్వాస్పత్రి వైద్యుల నిర్లక్ష్యం



**సిద్దిపేట, మే 16:** సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం బయటపడింది. గత నెల(ఏప్రిల్) 14న రామాయంపేటకు చెందిన నందిని డెలివరీ కోసం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చింది. ఆపరేషన్ చేసిన తర్వాత బ్లీడింగ్ ఎక్కువ అవుతోందని డాక్టర్ సింధూరి కాటన్ పెట్టారు. అయితే కాటన్ తొలగించేందుకు మళ్లీ రావాల్సి ఉంటుందని పేషెంట్‌కు చెప్పడం మర్చిపోయారు డాక్టర్. దీంతో నెల రోజులుగా నందిని శరీరంలో కాటన్ అలాగే ఉండిపోవడంతో ఇన్ఫెక్షన్‌తో ఆమె అనారోగ్యానికి గురైంది. రోజు రోజుకు ఆరోగ్యం క్షీణిస్తుండటంతో నందిని ప్రైవేటు ఆస్పత్రికి వెళ్లింది. దీంతో ప్రభుత్వ డాక్టర్ చేసిన నిర్వాకం బయటపడింది. ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ నిర్లక్ష్యం వల్ల ఇన్ఫెక్షన్ వచ్చిందని ప్రైవేటు ఆస్పత్రి డాక్టర్ తేల్చి చెప్పారు. దీంతో నందిని కుటుంబసభ్యులు షాక్‌కు గురయ్యారు. వెంటనే సిద్దిపేట ప్రభుత్వాస్పత్రికి వెళ్లిన నందిని కుటుంబసభ్యులు, బంధువులు.. వైద్యుల నిర్లక్ష్యంపై నిలదీస్తూ ఆందోళనకు దిగారు. ప్రభుత్వ ఆస్పత్రి వైద్యుల తీరుపై బాధితులు, పేషెంట్లు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# జూన్ 15 నుంచి తెలంగాణలో ఎస్ఐఆర్ ప్రక్రియ




**హైదరాబాద్ :**ఓటరు జాబితాలో అనర్హులు లేకుండా చూడటం, అర్హులకు చోటు కల్పించడమే సర్ (ఎస్ఐఆర్) ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 25 ఏళ్ల తర్వాత సర్ ప్రక్రియ జరగబోతున్నారు. వచ్చే 15 నుంచి ప్రారంభమయ్యే సర్ ప్రక్రియ వివరాలను ఆయన హైదరాబాద్‌లో వెల్లడించారు. ఇంటింటికీ వెళ్లి వెరిఫికేషన్ : తెలంగాణ రాష్ట్రంలో వచ్చే నెల 15 నుంచి సర్ ప్రక్రియ మొదలవుతుందని సుదర్శన్ రెడ్డి తెలిపారు. జూన్ 25 నుంచి జులై 24 వరకు ఇంటింటికీ వెళ్లి వెరిఫికేషన్ చేస్తారని వివరించారు. బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ప్రతి ఓటర్‌కు రెండేసి ఎన్యుమరేషన్ ఫామ్‌లు ఇస్తారని చెప్పారు. ఆన్‌లైన్‌లోనూ ఎన్యుమరేషన్ చేసుకునే అవకాశముందని తెలిపారు. అనర్హులను తొలగించడమే సర్ లక్ష్యం : ఓటరు జాబితా డ్రాఫ్ట్‌ను రాజకీయ పార్టీలకు ఇవ్వడంతో పాటు వెబ్‌సైట్‌లోనూ పెడతామన సీఈఓ సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌పై జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు తెలపవచ్చని, అభ్యంతరాలు పరిశీలించాక అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా ప్రచురిస్తామని పేర్కొన్నారు. ఓటర్ జాబితాలో అనర్హులను తొలగించడమే సర్ లక్ష్యమని వెల్లడించారు. వెబ్‌సై ట్ ద్వారా ఎన్యుమరేషన్ : బీఎల్ వోలు ఇంటింటికీ వెళ్లి ఎన్యు మరేషన్ ఫామ్‌లు ఇస్తారని సీఈ వో తెలిపారు. ప్రతి ఓటర్‌కు రెండు ఎన్యుమరేషన్ ఫామ్‌లు ఇస్తారని, ఒకటి పూర్తి చేసి మళ్లీ బీఎల్‌వోలకు ఇవ్వాలని అన్నా రు. ఇంకో ఎన్యుమరేషన్ ఫామ్ ను ఓటరు దగ్గరే అక్‌నాలెడ్జ్ ఫామ్‌గా ఉంచుకోవచ్చని చెప్పారు. ఆన్‌లైన్‌లోనూ ఎన్యుమరేషన్ చేసుకు నే అవకాశం ఉందని, వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ లోనూ ఎన్యుమరేషన్ చేసుకోవచ్చని పేర్కొన్నా రు. పూర్తి చేసిన ఎన్యుమరేషన్ ఫామ్‌లు సేకరిం చి డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ఇస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో చివరిసారిగా 2002లో ఎస్ఐఆర్ ప్రక్రియ జరిగిందని సుదర్శన్ రెడ్డి గుర్తు చేశారు. దాదాపు 25 ఏళ్ల తర్వాత మళ్లీ రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియ జరగబోతుందని తెలిపారు. "వచ్చే నెల 15 నుంచి రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియ మట్నదలవుతుంది. జూన్ 25 నుంచి జులై 24 వరకు ఇంటింటికీ వెళ్లి వెరిఫికేషన్ చేస్తాం. బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫామ్‌లు ఇస్తారు. ప్రతి ఓటర్‌కు రెండు ఎన్యుమరేషన్ ఫామ్‌లు ఇస్తారు. ఒకటి పూర్తి చేసి మళ్లీ మాకు ఇవ్వాలి. ఇంకో ఎన్యుమరేషన్ ఫామ్‌ను ఓటరు దగ్గరే అక్‌నాలెడ్జ్‌ఫామ్‌గా ఉంచుకోవచ్చు. డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌పై జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు తెలపవచ్చు. అభ్యం తరాలు పరిశీలించాక అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా ప్రచురిస్తాం"

# ఉప్పల్ ఐపీఎల్ మ్యాచ్ క్రేజ్ క్రికెట్ అభిమానలకు హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరిక



**హైదరాబాద్ :**హైదరాబాద్ వేదికగా జరగబోయే ఐపీఎల్ మ్యాచ్‌లకు సంబంధించి క్రికెట్ అభిమానుల్లో ఉన్న విపరీతమైన క్రేజ్‌ను సైబర్ నేరగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. ముఖ్యంగా ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఈనెల 22న జరగనున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ , రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య పోరుకు నగరంలో ఊహించని డిమాండ్ ఏర్పడింది. విరాట్ కోహ్లీ, అభిషేక్, క్లాసెన్, ప్యాట్ కమిన్స్ వంటి స్టార్ ఆటగాళ్ల మ్యాచ్‌ను ప్రత్యక్షంగా చూడాలనే అభిమానుల ఉత్సాహాన్ని ఆసరాగా చేసుకుని.. సైబర్ కేటుగాళ్లు నకిలీ యాప్‌లు, మోసపూరిత వెబ్‌సైట్ల ద్వారా పెద్ద ఎత్తున దోపిడీకి తెరలేపారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్ క్రికెట్ ప్రియులకు హెచ్చరికలు జారీ చేస్తూ ట్విట్టర్ ఎక్స్ వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం ఫేస్‌బుక్, ఎక్స్ , ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ వంటి సామాజిక మాధ్యమాల వేదికగా ఐపీఎల్ టికెట్ల బుకింగ్‌కు సంబంధించి అనేక ఆకర్షణీయమైన ప్రకటనలు దర్శనమిస్తున్నాయి. ఐపీఎల్ అధికారిక టికెటింగ్ భాగస్వామి అయిన డిస్ట్రిక్ట్ యాప్‌ను అచ్చం పోలిన రంగులు, లోగోలు, డిజైన్లతో కూడిన నకిలీ యాప్‌లు, క్లోన్ వెబ్‌సైట్లను ఈ కేటుగాళ్లు సృష్టించారు. గూగుల్ ప్లే స్టోర్ లేదా అనధికారిక ఏపీకే ఫైల్స్ ద్వారా వీటిని డౌన్‌లోడ్ చేసుకునేలా లింకులు పంపుతున్నారు. కేవలం నిమిషాల వ్యవధిలోనే టికెట్లు బుక్ చేసుకోవచ్చునని పైగా తక్కువ ధరకే ప్రీమియం స్టాండ్ టికెట్లు ఇస్తామంటూ భారీ ఆఫర్లతో అమాయక క్రికెట్ ప్రియులను ఊరిస్తు న్నారు. ఈ నేపథ్యంలో సీపీ సజ్జనార్ తన అధికారిక ట్విట్టర్ ఎక్స్ వేదికగా చేసిన ట్వీట్‌లో ఈ మోసాల వెనుక ఉన్న అసలు రంగును బయటపె డుతూ హెచ్చరికలు జారీ చేశారు. 'ప్రస్తుతం సోషల్ మీడియా వేదికగచేసిన ట్వీట్‌లో ఈ మోసాల వెనుక ా ఐపీఎల్ టికెట్ల బుకింగ్‌కు సంబంధించి అనేక ప్రకటనలు దర్శనమి స్తున్నా యి. అధికారిక టికెటింగ్ భాగస్వామి అయిన డిస్ట్రిక్ట్ యాప్‌ను పోలిన రంగులు, లోగోలతో ఉన్న నకిలీ యాప్‌లను సృష్టించి, తక్కువ ధరకే టికెట్లు ఇస్తామంటూ ఊరిస్తు న్నారు. అచ్చం అసలు యాప్‌ను తలపించేలా ఉన్న ఈ నకిలీ లింకులను క్లిక్ చేసి టికెట్లు బుక్ చేసుకుంటే మీ సొమ్ము గల్లంతవ్వడం ఖాయం. పేమెంట్ చేసిన తర్వాత టికెట్లు రాకపోగా.. మీ బ్యాంకింగ్ వివరాలు కూడా సైబర్ నేరగాళ్ల పరమయ్యే ప్రమాదం ఉంది. మ్యాచ్ చూడాలనే ఉత్సాహంతో సోషల్ మీడియాలో వచ్చే అనధికారిక లింకులను నమ్మి మోసపోవద్దు. ఇలాంటి ఫేక్ యాప్‌లు, వెబ్‌సైట్స్ పట్ల నిఘా ఉంచాం. ఎవరైనా ఇటువంటి ఫేక్ యాప్స్ లేదా వెబ్‌సైట్ల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలి. మీ కష్టార్జితాన్ని కేటుగాళ్ల పాలు చేయకుండా అప్రమత్తంగా ఉండాలని క్రికెట్ ప్రియులకు విజ్ఞప్తి చేస్తున్నాం.' అని సజ్జనార్ ట్వీట్ చేశారు. మ్యాచ్ చూడాలనే మితిమీరిన ఉత్సాహంతో సోషల్ మీడియాలో వచ్చే అనధికారిక లింకులను, బ్లాక్ మార్కెట్ టికెట్ల ప్రకటనలను నమ్మి ఎవరూ మోసపోవద్దని సీపీ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు. ఇటువంటి ఫేక్ యాప్స్, అనుమానాస్పద వాట్సాప్ ఫార్వర్డ్ మెసేజ్‌లు లేదా నకిలీ వెబ్‌సైట్ల గురించి సమాచారం తెలిస్తే వెంటనే డయల్ 1930 నంబర్ ద్వారా లేదా స్థానిక సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు.

# మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో దారుణం.. వృద్ధుల దారుణ హత్య..




**రంగారెడ్డి:** మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో దారుణ ఘటన వెలుగు చూసింది. ఇద్దరు మహిళలను గుర్తుతెలియని వ్యక్తులు అతి దారుణంగా హత్య చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. హత్యకు గురైన వారి మృతదేహాలను పరిశీలించారు. అయితే, మృతులను తాండూరులో అదృశ్యమైన ఇద్దరు వృద్ధులుగా పోలీసులు గుర్తించారు. వీరి వయసు దాదాపు 60 సంవత్సరాలు ఉంటుందని భావిస్తున్నారు. బాధితులను వికారాబాద్ నుంచి తీసుకొచ్చి ఫామ్‌హౌస్‌లో హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఫైనాన్స్ డబ్బుల విషయంలోనే వీరి హత్య జరిగినట్లు భావిస్తున్నారు. డబ్బు ఇస్తామని పిలిచి అత్యంత దారుణంగా హత్య చేసినట్లు తెలుస్తోంది. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితుల గాలింపు చర్యలు చేపట్టారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి




**అనంతగిరి, మే 16 :** జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా అనంతగిరి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ఫిరోజ్ మాట్లాడుతూ.. ఒక్క దోమ అనేక ప్రమాదాలు అనే నినాదంతో ప్రజలలో అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఏడీస్ ఈజిప్ట్ దోమ వల్ల వ్యాధి వస్తుందన్నారు. మన ఇంటి లోపల ఉండే పూల కుండీలు, కూలర్లు, మంచినీటి తొట్లు, కొబ్బరి బోండాలు, నిల్వ ఉన్న మంచి నీటి పరిసరాలలో స్థావరం ఏర్పాటు చేసుకుని జబ్బు బారిన పడిన వ్యక్తి నుండి వాహకాన్ని మోసుకొచ్చి కుట్టడం వల్ల డెంగ్యూ వ్యాధి వస్తుందన్నారు. కావునా ఇంటి పరిసరాలలో వారానికి ఒకసారి నీరు నిల్వ లేకుండా డ్రై డే పాటించాలని సూచించారు. ఎవరికైనా జ్వరం బారిన పడినట్లయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో రక్త పరీక్షలు నిర్వహించుకుని నిర్ధారణ అయితే మందులు వాడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ ఉపేందర్, సూపర్‌వైజర్ ఉమామహేశ్వరి, యాతాకుల మధుబాబు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# బండి సంజయ్ తల్లికి అనారోగ్యం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచనలు





**హైదరాబాద్ :**కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తల్లి బండి శకుంతలమ్మ అనా రోగ్యానికి గురయ్యారు. శుక్రవారం ఆమెకు గుండెపోటు రాగా.. కరీంనగర్ నుంచి హైదరాబాద్ తరలించారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఆమె ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. బండి శకుంతలమ్మ ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉన్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ .. బండి సంజయ్‌కు కొన్ని సూచనలు చేశారు. అమ్మ ఎవరికైనా అమ్మేనంటూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ట్వీట్ చేశారు." కేంద్ర మంత్రి బండి సంజయ్ తల్లి శకుంతలమ్మ అనారోగ్యానికి గురైన సంగతి తెలిసిందే. గుండెపోటు రావటంతో ఆమెకు యాంజియోప్లాస్టీ నిర్వహించిన వైద్యులు స్టంట్ వేశారు. ప్రస్తుతం ఆవిడ ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం స్థిరంగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.. బండి సంజయ్‌కు కీలక సూచనలు చేశారు. బయట జరుగుతున్న పరిణామాలు ఆమెకు తెలియనివ్వొద్దని.. సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బండి సంజయ్ మాతృమూర్తి అనారోగ్యంతో ఆసుపత్రి పాలవడం చాలా బాధాకరం. అమ్మ ఎవరైనా అమ్మే. అమ్మ గారు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. సంజయ్ గారికి ఒక సలహా.. దయచేసి అమ్మ గారికి ఈ వయసులో మైనర్ బాలిక అంశంలో ఒకటొకటే బయటకు వస్తున్న విషయాలు, తన మనుమడి మీద వస్తున్న తీవ్ర ఆరోపణల గురించి, సోషల్ మీడియాలో జరుగుతున్న చర్చలు, హైకోర్టులో వచ్చిన నిర్ణయాల గురించి చెప్పకండి. సెల్ ఫోన్లకు దయచేసి దూరంగా ఉంచండి. ఈ వయసులో ఆమె ప్రశాంతంగా ఉండడం చాలా ముఖ్యం. "మీకు వీలయితే మైనర్ బాలిక తల్లిని కూడా ఒక సారి ఫోన్లో పలకరించండి. ఆమెతో మాట్లాడినప్పుడల్లా ఎందుకో భయంతో ఏడుస్తుంది. ఆమె ఆరోగ్యం కూడా చాలా ముఖ్యం. దేవుడు ఎట్ల రాసిపెట్టుంటే అట్ల అయితది. కేటీఆర్ గారి పుట్టుక గురించి కరీంనగర్ లో మాట్లాడిన విషయాలను ఇక్కడ ప్రస్తావించను సంజయ్ గారు. ఇది సందర్భం కాదు. సంస్కారం కాదు. ఐ లవ్ మై మామ్.. బీఆర్ఎస్ పార్టీ ఫైట్ ఫర్ రైట్స్ ఆఫ్ ఆల్ మదర్స్ "అంటూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ట్వీట్ చేశారు. మరోవైపు బండి శకుంతలమ్మ కరీంనగర్ చైతన్యపురిలోని సొంతింటిలో ఉంటున్నారు. శుక్రవారం రోజున ఆమెకు గుండెలో తీవ్రమైన నొప్పి రావడంతో వెంటనే స్థానికంగా ఉన్న ఓ ఆస్పత్రికి తరలించారు. అయితే శకుంతలమ్మ వయోభారం, ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. నానక్‌రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఉన్న ఓ కార్పొరేట్ శకుంతలమ్మను చేర్పించారు. అనంతరం ఆమెను పరీక్షించిన వైద్య నిపుణుల బృందం.. అత్యవసర పరీక్షలు నిర్వహించింది. ధమనులలో బ్లాక్స్ ఉన్నట్లు గుర్తించి.. యాంజియోప్లాస్టీ చేసి గుండెకు స్టెంట్ వేశారు. ప్రస్తుతం బండి శకుంతలమ్మను ఐసీయూలో ఉంచి పర్యవేక్షిస్తున్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం స్థిరంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ విషయం తెలియగానే ఢిల్లీలో ఉన్న బండి సంజయ్.. తన కార్యక్రమాలను రద్దు చేసుకుని హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి నేరుగా ఆసుపత్రికి వెళ్లారు. ఐసీయూలో చికిత్స పొందుతున్న తల్లిని పరామర్శించారు.

# ఏపీ ఐసెట్-2026 ఫలితాలు విడుదల




**అమరావతి:** ఆంధ్రప్రదేశ్లో నిర్వహించిన ఏపీ ఐసెట్-2026 ఫలితాలను మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా పరీక్షలో మొత్తం 91.41 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు వెల్లడించా రు. ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఈ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు హాజరయ్యారు. ఫలితాలను అధికారిక వెబ్సైట్ లో అందు బాటులో ఉంచినట్లు తెలిపారు. విద్యార్థులు తమ హాల్టికెట్ నంబర్ ద్వారా ఫలితాలను చెక్ చేసుకోవచ్చ ని సూచించారు.ర్యాంక్ కార్డు ను ఇలా డౌన్లోడ్ చేసుకోండి.అధికారిక పోర్టల్ ను సందర్శించాలి. హోమ్పే జీలో కనిపించే డౌన్లోడ్ ర్యాంక్ కార్డ్పై క్లిక్ చేయాలి.మీ లాగిన్ వివరాలైన రిజిస్ట్రేషన్ నెంబర్, హాల్ టికెట్ నెంబర్ లను ఎంటర్ చేయాలి.సబ్మిట్ బటన్ను క్లిక్ చేయాలి.మీ ర్యాంక్ కార్డ్ స్క్రీన్పై కనిపిస్తుంది.దానిని డౌన్లోడ్ చేసుకొని భవి ష్యత్తు కోసం ప్రింట్ తీసుకోని పెట్టుకోండి.

# క్రీడా విధానంలో మార్పులు - ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ పొందాలంటే అర్హత పరీక్ష తప్పనిసరి

**అమరావతి:**రాష్ట్ర ప్రభుత్వం క్రీడా విధానానికి (2024-29) కీలక సవరణలు చేస్తూ, దానికి సంబంధించిన మార్గదర్శకాలను శుక్రవారం విడుదల చేసింది. ఈ మేరకు క్రీడా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశా రు. తక్షణమే అమల్లోకి వచ్చేలా ప్రభుత్వ ఉద్యో గాలలో 3 శాతం క్రీడా కోటా రిజర్వే షన్ను పొందాలంటే క్రీడాకారులు సంబంధిత నియా మక సంస్థ నిర్వహించే పరీక్షకు హాజరై అర్హత మార్కులు (పాస్) తప్పనిసరిగా సాధించాలి. ఈ రిజర్వేషన్ కేవలం మెరిట్ ఆధారంగా అర్హత సాధించిన అభ్యర్థులకు మాత్రమే వర్తిస్తుంది. మార్గదర్శకాలు ఈ కింది విధంగా ఉన్నాయి. క్రీడాకారులు తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్లో




స్థానిక హోదాను కలిగి ఉండాలి, రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించి ఉండాలి.గుర్తింపు పొం దిన 65 క్రీడా విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారు మాత్రమే ఈ రిజర్వేషన్కు అర్హులు.క్రీడా విభాగాలను , 'దీ' ప్రాధాన్యతా స్థాయిల ఆధారంగా వర్గీకరించా రు. కేటగిరీ 'ఎ'లో బ్యాడ్మింటన్, చెస్, ఆర్చరీ, టెన్నిస్, బాల్ బ్యాడ్మింటన్, బాస్కెట్బాల్, సైక్లింగ్, ఫుట్బాల్తో సహా 36 క్రీడలు ఉండగా, కేటగిరీ 'బి'లో క్రికెట్, బాడీబిల్డింగ్, కరాటే, నెట్బాల్ ఉన్నాయి.క్రీడాకారులు సంబంధిత ఉద్యోగ స్థానానికి నిర్దేశించిన నిర్దిష్ట విద్యా , సాంకేతిక అర్హతలను కలిగి ఉండాలి.వయో అర్హతను 10వ తరగతి లేదా జదీూజు బోర్డు జారీ చేసిన సర్టిఫికెట్ల ఆధారంగా నిర్ధారిస్తారు. అభ్యర్థులు తమ క్రీడా విజయాలను నిర్దేశిత వెబ్సైట్లో నమోదు చేసుకోవాలి. ఒలింపిక్స్, పారాలింపి క్స్, గ్రాండ్ స్లామ్స్ , ప్రపంచ ఛాంపియన్ షిప్లకు మొదటి ప్రాధాన్యత ఇస్తారు. ఆ తర్వాత ఆసియా, కామన్వెల్త్ , జాతీయ క్రీడల తో పాటు ఖేలో ఇండియా గేమ్స్కు ప్రాధాన్యత ఇవ్వనుంది.వ్యక్తిగత ఈవెంట్లలో పాల్గొనేవారు, ఉన్నత స్థాయి టోర్నమెంట్లలో గెలుచుకున్న పతకాలతో పాటు, దిగువ స్థాయి టోర్నమెం ట్లలో గెలుచుకున్న పతకాలకు సంబంధించిన వివరాలను కూడా సమర్పిం చాలి. పర్యవేక్ష ణలో ఒక స్క్రీనింగ్ కమిటీ అభ్యర్థుల సర్టిఫికే ట్లను క్షుణ్ణంగా పరిశీలిస్తుం ది.క్రీడాకారులు సమర్పిం చిన సర్టిఫికెట్లు నకిలీవని తేలితే, వారిని ఉద్యోగం నుంచి తొలగించి, వారిపై క్రిమినల్ విచారణ ప్రారంభించింది.

# అత్యాచార ఆరోపణల కేసు - సీఐ చిన్నమల్లయ్య బెయిల్ పిటిషన్ తిరస్కరించిన హైకోర్టు

**అమరావతి:**అత్యాచార ఆరోపణల కేసులో నిందితుడిగా ఉన్న సీఐ చిన్నమల్లయ్యకు హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ముందస్తు బెయిలు మం జూరు చేయాలని కోరుతూ ఆయన దాఖలు చేసి న పిటిషన్ను హైకోర్టు తిరస్కరించింది. నేరారో పణల తీవ్రతను పరిగణనలోకి తీసుకుంటే ఇది ముందస్తు బెయిలు ఇచ్చే విధమైన కేసు కాదని కోర్టు స్పష్టం చేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మెడమల్లి బాలాజీ ఈ మేరకు తీర్పు వెలువరించారు. ఈ తీర్పు ప్రతి శుక్రవారం అందుబాటులోకి వచ్చింది.దర్యాప్తులో జోక్యం చేసుకునే అవకాశం : సీఐ హోదాను ఉపయోగించుకొని నిందితుడు దర్యాప్తుపై ప్రభావం చూపే అవకాశముందని కోర్టు అభిప్రాయపడింది. ముఖ్యంగా కేసు దర్యాప్తులో సాక్షులను ప్రభావితం చేయడం లేదా విచారణను మళ్లించే పరిస్థితులు తలెత్తవచ్చని న్యాయమూర్తి పేర్కొన్నారు. అందువల్ల ముందస్తు బెయిలు మంజూరు చేయడం సమం




జసం కాదని స్పష్టం చేశారు.బాధిత మహిళ ఆరోపణలు కీలకం : ఈ కేసులో బాధిత మహిళ కోర్టు ముందు కీలక వివరాలు ఉంచినట్లు తీర్పులో పేర్కొన్నారు. సీఐ తనయుడు తన ఫోన్కు సందేశాలు పంపి కేసులు పెడతామని బెదిరించాడని ఆమె కోర్టుకు వివరించినట్లు న్యాయమూర్తి గుర్తు చేశారు. ఈ అంశాలు కూడా బెయిలు పిటిషన్ తిరస్కరణకు కారణమైనట్లు తీర్పులో వెల్లడిం చారు.పోలీసు లకు హైకోర్టు సూచనలు : తీర్పులో పేర్కొన్న అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా స్వతంత్రంగా దర్యాప్తు కొనసా గించవచ్చని పోలీసులకు హైకోర్టు సూచిం చింది. విచారణను నిష్పక్షపాతంగా నిర్వహిం చాలని కోర్టు స్పష్టం చేసింది. ఈ కేసులో చట్టపర మైన ప్రక్రియను కచ్చితంగా అమలు చేయాలని కూడా సూచనలు ఇచ్చింది.కేసు నేపథ్యం : వీఆర్లో ఉన్న సీఐ బి. చిన్నమల్లయ్య తనపై అత్యాచారానికి పాల్పడ్డారని పల్నాడు జిల్లాకు చెందిన ఓ మహిళ ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు ఆధారంగా వినుకొండ పోలీసులు ఈ ఏడాది ఏప్రిల్ 29వ తేదీన సీఐ చిన్నమల్లయ్యపై కేసు నమోదు చేశారు. అనంతరం అరెస్టు భయంతో చిన్నమల్లయ్య హైకోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిలు మంజూరు చేయాలని కోరారు. గురువారం ఈ కేసులో ఇరుపక్షాల వాదనలు పూర్తయ్యాయి. అనంతరం హైకోర్టు పిటిషన్ను కొట్టివేస్తూ కీలక తీర్పు ఇచ్చింది. కర్నూలు ట్రాఫిక్ హరిప్ర సాద్ సస్పెండ్ : మరో ఘటనలో కర్నూలు ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ఎస్సై హరిప్రసాద్?ను సర్వీసు నుంచి తొలగిస్తూ కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఉత్తర్వులు జారీ చేశారు. వైఎస్సార్ కడప జిల్లాకు చెందిన హరిప్రసాద్ 2012 బ్యాచ్కు చెందిన అధికారి. నంద్యాల జిల్లాలో ఎక్కువ కాలం పనిచేసిన ఈయనకు వివాదాస్ప ద పోలీసు అధికారిగా పేరుంది. గతంలో ఆళ్లగడ్డ రూరల్ పోలీసు స్టేషన్లో పనిచేస్తున్న సమయంలో ఓ ట్రాక్టర్ డ్రైవర్?ను డబ్బు కోసం వేధించడంతో అతడు సెల్ఫీ వీడియో తీసుకుంటూ ఆత్మహత్యకు యత్నించా డు. ఈ వీడియోను విద్యాశాఖ మంత్రి లోకేశ్కు పంపారు. దీనిని తీవ్రంగా పరిగణించిన డీజీపీ హరిప్రసాద్ను సస్పెండ్ చేయాలని ఆదేశిం చారు. డీఐజీ ఆయన్ను సస్పెండ్ చేశారు.

# ప్రధాని పిలుపుతోనే ఆన్లైన్లో టీడీపీ మహానాడు

**కృష్ణాజిల్లా, మే 16:** పొదుపు చర్యలు పాటించా లంటూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు ుతో టీడీపీ మహానాడు కార్యక్రమాన్ని ఆన్లైన్ ద్వారా నిర్వహించాలని పార్టీ జాతీయ అధ్యక్షు లు చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకు న్నారని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. నెల్లూ రులో జరగాల్సిన మహానాడు కార్యక్రమాన్ని మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పొలిట్బ్యూరో సభ్యులు, తదితర ముఖ్య నాయకుల సమక్షంలో ఈ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాలలో క్లస్టర్స్ వారీగా స్క్రీన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపా రు. మహానాడు ఉద్దేశాలు, నిర్ణయాలను పార్టీ నాయకులు, కార్యకర్తలకు తెలియచేస్తామన్నా రు. యుద్ధ ప్రభావం వల్ల దేశవ్యాప్తంగా నెలకొ న్న విపత్కర పరిస్థితుల నేపథ్యంలో పార్టీ ఈ నిర్ణయం తీసుకుందన్నారు.నిత్యావసర సరకులు అధిక రేట్లకు విక్రయిస్తే చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి అభద్రతా భావానికి గురికావాల్సిన అవసరం




లేదన్నారు. దీన్ని కట్టడి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. ఇందుకోసం సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా ఓ కమిటీని నియమించినట్లు చెప్పారు. ఈ కమిటీకి రాష్ట్ర పౌరసఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నేతృత్వం వహిస్తున్నారని తెలిపారు. కృత్రిమ కొరత సృష్టించి నిత్యావసర సరకులను అధిక ధరలకు విక్రయిస్తే సహించమన్నారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేకమైన మానిటరింగ్ జరుగుతోందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# కాకినాడ ప్రమాదంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దిగ్భ్రాంతి

**అమరావతి:** కాకినాడ రూరల్ మండల పరిధిలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో నలుగురు మహిళా ఉపాధి హామీ శ్రామికులు మృతి చెంద డం బాధాకరమని అన్నారు. చీడిగ గ్రామానికి చెందిన ఆరుగురు మహిళా శ్రామికులు రోడ్డు దాటుతుండగా టిప్పర్ ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్టు అధికారులు చెప్పారని డిప్యూటీ సీఎం తెలిపారు.పని



ప్రదేశంలో ఇలాంటి విషాదకర ఘటన జరగడం తీవ్రంగా కలచివేసిందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కాకినాడ జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించినట్లు వెల్లడించారు. బాధితులు పూర్తిగా కోలుకునే వరకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని చెప్పారు. మృతి చెందిన శ్రామికుల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం పెంచిన పరిహారం రూ.4 లక్షలను త్వరితగతిన అందజేస్తామని తెలిపారు.

# సైబర్ నేరాలను దీటుగా ఎదుర్కొనేందుకు ఏపీ సైబర్ గార్డ్

**అమరావతి:**రాష్ట్రంలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు ఏపీ పోలీసుశాఖ "ఏపీ సైబర్ గార్డ్" పేరిట సరికొత్త వ్యవస్థకు శ్రీకారం చుట్టింది. 90 రోజుల కార్యాచరణ ప్రణాళికను ప్రవేశపెట్టింది. దీని అమలుపై డీజీపీ హరీష్ కుమార్ గుప్తా శుక్రవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎస్పీలు, నగర పోలీసు కమిషనర్లు, రేం జ్ల డీఐజీలు, ఐజీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం ఓచి దిశానిర్దేశం చేశారు. ప్రణాళిక లోని ప్రధానాంశాలు:గోల్డెన్ అవర్: సైబర్ నేరా నికి గురైన బాధితులు 1930 హెల్ప్లైన్ నంబ ర్కు ఫిర్యాదు చేసిన తొలి 30 నిమిషాలు అత్య ంత కీలకం. ఈలోగా పోలీసులు వేగంగా స్పందిస్తే పోగొట్టుకున్న సొమ్మును తిరిగి రాబట్టే అవకాశాలు ఎక్కువగా ఉంటాయితప్పనిసరి లియన్ మార్కింగ్: బాధితుల నుంచి ఫిర్యాదు అందిన వెంటనే, సైబర్ నేరగాళ్ల బ్యాంక్ ఖాతా ల్లోకి సొమ్ము జమ కాకుండా తాత్కాలికంగా నిలి పివేసేలా (హోల్డ్ చేసేలా) బ్యాంకుల్లో 30 నిమి షాల పాటు లియన్ మార్కింగ్ను తప్పనిసరి చేస్తున్నారు.6 అంశాల వ్యూహం: ఈ మొత్తం "ఏపీ సైబర్ గార్డ్" వ్యవస్థ ఆరు ప్రధాన వ్యూహా




త్మక అంశాల సమ్మిళితంగా పనిచేస్తుందని డీజీపీ హరీష్కుమార్ గుప్తా స్పష్టం చేశారు.సామాజిక మాధ్యమాల్లో ద్వారా తప్పుడు సమాచార వ్యాప్తి, దుష్ప్రచారం, అసభ్యదాడి, వ్యక్తిత్వ హననం, విద్వేషాలు రెచ్చగొట్టడం వంటి కార్యకలాపాలలో పాల్గొంటూ, ప్రభుత్వా న్ని లక్ష్యంగా చేసుకుంటున్న వ్యక్తులు, ఖాతాలు, గ్రూపులను గుర్తించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు స్టేషన్ స్థాయి వరకూ డీప్? ఇంటెలిజెన్స్ మ్యాపింగ్ ఎక్సర్?సైజ్, సమగ్ర సైబర్ స్వీప్ చేపట్టాలని డీజీపీ హరీష్?కుమార్ గుప్తా అన్ని జిల్లాల ఎస్పీలు, నగర పోలీసు కమిషనర్లు, రేంజ్ల ఐజీలు, డీఐజీలును ఆదేశించారు. దీనిలో భాగంగా సోషల్ మీడియాలో దుష్ప్రచాం ానికి పాల్పడుతున్న వారికి గతంలో ఏమైనా నేర చరిత్ర ఉందా అనే దానిపై లోతుగా పరిశీలి ంచాలని ఆయన అధికారులను సూచించారు. ప్రస్తుతం ఉన్న క్రిమినల్ ఇంటెలి జెన్స్ వ్యవస్థ తో పాటు రౌడీషీట్లు, హిస్టరీ షీట్లు, మత ఘర్షణ లు, వ్యవస్థీకృత నేరాలకు పాల్పడిన చరిత్ర, జైలు నుంచి విడుదలైన వ్యక్తుల వివరాలు, సైబర్ నేరాల రికార్డులు, బైండ్ ఓవర్ రికార్డుల్లో వీరి పేర్లు ఉన్నాయా? లేదా? ధ్రువీకరిం చుకోవాలని అధికారులకు నిర్దేశించారు. డివైజ్ సిగ్నేచర్లు, రిపీట్ ఐటీ ప్యాటర్న్లు, సిమ్ లింకేజీ విశ్లేషణ, ఫైనాన్షియల్ లింకేజి విశ్లేషణ వంటివి చేయాలిని డీజీపీ హరీష్?కుమార్ అన్నారు.ప్రధానాంశాలివి: రాష్ట్రంలో రాజ్యాం గబద్ధ పదవుల్లో ఉన్న వ్యక్తులు, ప్రజా ప్రతిని ధులు, ప్రభుత్వ సంస్థలు, పరిపాలన యంత్రా ంగాన్ని లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియా వేదికగా వ్యవస్థీకృతంగా అసభ్యకర దాడి, దుష్ప్రచారం జరుగుతున్నాయి. వీటిని శాంతి భద్రతలకు విఘాతం కలిగించే సంస్థల సమగ్ర తను దెబ్బ తీసే, విద్వేషాలు రెచ్చగొట్టే నేరాలు గా పరిగణించాలి.ఇటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై బీఎన్?ఎస్ సెక్షన్లతో పాటు ఐటీ చట్టంలోని సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకో వాలి. రాష్ట్రంలోని సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్లు, సైబర్ విభాగాలు, స్పెషల్ బ్రాంచ్ యూనిట్లు, జిల్లా క్రైమ్ బృందాలు, టెక్నికల్ సర్వైలెన్స్ బృందాలు, ఎస్హెచ్వో స్థాయి ఇంటెలిజెన్స్ నెట్వర్క్లు సమన్వయంతో పనిచేసి, ఇలాంటి నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలి.

# పీఎం, సీఎం ఆదేశాలతో ఇంధన పొదుపుపై ప్రత్యేక ఫోకస్

**అమరావతి, మే 16:** ప్రధాని మోదీ, ముఖ్య మంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఇంధన పొదుపు మీద ప్రత్యేకమైన దృష్టి సారించినట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఖర్చులు తగ్గించుకోవాలని, పగటిపూట మన ఇంటిపైనే సౌరశక్తి ద్వారా విద్యుత్ను తయా రుచేసుకుని వినియోగించుకోవాలని సీఎం చెప్పారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 6 లక్షల కనెక్షన్లు, ఒక్కో ఇంటిపైన 2 కిలోవాట్లు ఉచితంగా పేదలకు ఇవ్వాలని చాలా పెద్ద ఎత్తున సూర్యఘర్ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ప్రధాని దేశవ్యాప్తంగా కోటి కనెక్షన్లు పెడితే.. ఒక్క ఏపీలోనే 20 లక్షల కనెక్షన్లు ఇవ్వాలని టార్గెట్ పెట్టుకున్నామని చెప్పారు. ఇంధన పొదుపు అనేది చాలా ముఖ్యమైన అంశంగా ముఖ్యమంత్రి ముందుకువెళ్తున్నారని మంత్రి అన్నారు.గ్యాస్, పెట్రోల్, డీజిల్ లాంటి శిలాజ ఇంధనాలను భారతదేశం నిత్యం బయటి దేశాల నుంచి దిగుమతి చేసుకోవలసిన పరిస్థితి ఉందని మంత్రి తెలిపారు. సౌరశక్తి, గాలి ద్వారా ఇలా ప్రత్యమ్నాయ పద్ధతుల నుంచి విద్యుత్ ఉత్పత్తి చేయాలని సీఎం చెప్పారన్నారు. ప్రతి ఇంటిపై 2 కిలోవాట్లకు రూ.60 వేలు, 3 కిలోవాట్లకు రూ.78 వేలు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తోందన్నారు. అదనంగా ఇంకో రూ.20 వేలు కలిపి ఇవ్వాలని ముఖ్యమంత్రి తెలిపారన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 2 కిలోవాట్లకు



మొత్తం రూ.1.25 లక్షల సబ్సిడీని ప్రభుత్వమే ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో ఇంధన పొదుపు చాలా ముఖ్యమన్నారు.ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఆస్పత్రులపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి దాని ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసి.. ప్రజలపై భారం పడకుండా ఉండేలా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి తెలిపారు. గడిచిన రెండు సంవత్సరాల నుంచి విద్యుత్ బిల్లులు పెంచకుండా ఎటువంటి ఖర్చులు ఉన్నా ప్రభుత్వమే భరించిందని చెప్పుకొచ్చారు. గతంలో ఉన్న 5 వేల కోట్ల భారాన్ని ప్రజలపై పడకుండా ప్రభుత్వమే భరించేలా సీఎం చొరవ చూపారన్నారు. విద్యుత్ ఉత్పత్తి పెంచి, ప్రజలపై భారం పడకుండా నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచే స్తోందన్నారు. అందులో భాగంగానే తమ ప్రొటో కాల్ వాహనాలను తగ్గిస్తున్నామన్నారు. ప్రధా నమంత్రి, ముఖ్యమంత్రి సూచనలను అందరం ఆచరించాలని మంత్రి సూచించారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వం, ప్రజలు కలిసి పనిచేయాలన్నారు. గత ప్రభుత్వంలో ట్రూ అప్ ఛార్జీలు, విద్యుత్ సుంకమంటూ ప్రజలపై విపరీతంగా భారం వేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం మొదటగా 13 పైసలు తగ్గించిందని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో విద్యుత్ చార్జీలు తగ్గించాలని, ప్రజలపై భారం పడకుండా చేయాలని సీఎం లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు. గతంలో సీఎం తీసుకువచ్చిన సంస్కరణల వల్ల 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇవ్వగలిగిన స్థాయికి వచ్చామన్నారు. ఇప్పుడు సీఎం చంద్రబాబు సలహాలు, సూచనల మేరకు క్లీన్ ఎనర్జీ ఇచ్చే దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

# ఢిల్లీ వీధుల్లో 'సైకిల్ ఎంపీ' సందడి.. కలిశెట్టి దార్శనికతకు నెటిజన్ల సలామ్!

**ఢిల్లీ, మే 16:** దేశంలో పెరుగుతున్న ఇంధన అవసరాలను గుర్తించి ప్రధాని నరేంద్ర మోదీ ఇంధనం పొదుపు చేయాలని సూచించిన సంగతి తెలిసిందే. ప్రధాని పిలుపు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు తమ కాన్వాయ్లోని వాహనాల సంఖ్యను తగ్గించుకు న్నారు. అలానే పలువురు ప్రజాప్రతినిధులు కూడా ఇంధన పొదుపు పాటిస్తున్నారు. ఈ నేపథ్యంలో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పేరు సోషల్ మీడియాలో మార్మోగుతోంది. ఇంధన పొదుపు గురించి మోదీ చెప్పక ముందే అప్పలనాయుడు గతంలోనే ఈ ఆచరణను జీవితంలో భాగం చేసుకున్నారు. దీంతో ఈయన 'సైకిల్ ఎంపీ'గా ఇప్పుడు ట్రెండింగ్లో నిలిచారు.పార్లమెంట్ సమావేశాలకు రోజూ సైకిల్పైనే వెళ్లడం ద్వారా ఆయన అప్పుడే ఒక స్పష్టమైన సందేశాన్ని దేశానికి ఇచ్చారు. అధికార హోదా ఉన్నప్పటికీ ఆడంబరాలకు దూరంగా ఉంటూ, సాధారణ ప్రజల మాదిరిగానే ప్రయాణించడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది. పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలు.. మరోవైపు రోజురోజుకీ పెరుగుతున్న కాలుష్యం నేపథ్యంలో సైకిల్ ప్రయాణమే ఉత్తమ ప్రత్యామ్నాయమని ఆయన ఆచరణతో చాటిచెప్పారు. ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఆయన ఫొటోలు,



వీడియోలు నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. 'ఇది పబ్లిసిటీ స్టంట్' అని విమర్శించిన వారికి కూడా ఏళ్లుగా నిరంతరం అదే జీవనశైలిని కొనసాగిస్తూ తన పనితీరుతోనే సమాధానం ఇచ్చారంటూ పలువురు ప్రశంసిస్తున్నారు. 'మోదీ చెప్పకముందే ఇంధన పొదుపు పెడుతున్నారు.విజయనగరం నేల నుంచే నిరాడంబరతకు చిరునామాగా నిలిచిన కలిశెట్టి అప్పలనాయుడు, ఇప్పుడు దేశ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. అధికారంలో ఉన్నా అహంకారం లేకుండా, ప్రజలకు ఆదర్శంగా నిలవొచ్చని ఆయన నిరూపిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణపై చర్చలు మాటల్లోనే పరిమితమవుతున్న ఈ కాలంలో, సైకిల్పై పార్లమెంట్కు వెళ్లే ఎంపీగా కలిశెట్టి అప్పలనాయుడు చూపిస్తున్న నిబద్ధతకు సర్వత్రా ప్రశంసలు

# భారత్‌లో పెరిగిన నిరుద్యోగం- ఏకంగా 6 నెలల గరిష్ఠానికి!



**న్యూఢిల్లీ:** దేశంలో నిరుద్యోగిత రేటు పెరిగింది. 2026 ఏప్రిల్‌లో 5.2 శాతానికి చేరింది. ఇది ఆరు నెలల గరిష్ఠసాయి అని ప్రభుత్వం పేర్కొంది. మార్చిలో ఇది 5.1 శాతంగా ఉండగా, తాజాగా స్వల్పంగా పెరిగినట్లు తెలిపింది. అయితే పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగిత మాత్రం 10 నెలల కని ష్ఠానికి తగ్గినట్లు చెప్పింది. ఈ మేరకు కేంద్ర గణాంకాలు, కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్ఎఫ్ఎస్) నెలవారీ బులెటిన్‌లో పేర్కొంది.గ్రామీణ ప్రాంతాల్లోనే నిరుద్యోగిత పెరుగుదలదేశవ్యాప్తంగా నిరుద్యోగిత పెరగడానికి ప్రధాన కారణం గ్రామీణ భారతదేశమేనని నివేదిక తెలిపింది. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగిత రేటు మార్చిలో 4.3 శాతం ఉండగా, ఏప్రిల్‌లో 4.6 శాతానికి పెరిగింది. ఇక పట్టణ ప్రాంతాల్లో మాత్రం నిరుద్యోగిత 6.8 శాతం నుంచి 6.6 శాతానికి తగ్గింది. ఇది ఏప్రిల్? తర్వాత నమోదైన అత్యల్ప స్థాయి అని గణంకాలు తెలిపాయి. జనవరి-మార్చి త్రైమాసికంలో 6.6 శాతం నమోదైంది.పట్టణ మహిళలకు ఉపాధి అవకాశాలు- జాతీయ స్థాయిలో సవాళ్లుపట్టణ ప్రాంతాల్లో ఈ మెరుగుదల ముఖ్యంగా మహిళల్లో స్పష్టంగా కనిపించింది. పట్టణ మహిళల నిరుద్యోగిత రేటు మార్చిలో 9.0 శాతం ఉండగా, ఏప్రిల్‌లో 8.5 శాతానికి తగ్గింది. ఇది ఏడాది కనిష్ఠ స్థాయిని సూచిస్తుంది. పట్టణ పురుషుల నిరుద్యోగిత కూడా 6.1 శాతం నుంచి 5.9 శాతానికి తగ్గింది. దేశవ్యాప్తంగా చూస్తే మహిళల ఉద్యోగ పరిస్థితి ఇంకా సవాళ్లతోనే ఉందని నివేదిక తెలిపింది. మహిళల మొత్తం నిరుద్యోగిత రేటు మార్చిలో 5.3 శాతం ఉండగా, ఏప్రిల్‌లో 5.4 శాతానికి పెరి గింది. గత ఏడాది ఇదే కాలంలో ఇది 5.0 శాతంగా నమోదైంది. మార్చిలో 5.0 శాతం నుంచి ఏప్రిల్‌లో 5.1 శాతానికి పెరి గింది. అయితే 2025 ఏప్రిల్‌లో నమోదైన 5.2 శాతంతో పోలిస్తే స్వల్పంగా తక్కువగానే ఉంది.తగ్గిన కార్మిక భాగస్వామ్యంనిరుద్యోగిత పెరుగుదలతో పాటు కార్మిక శక్తిలో పాల్గొనే వారి సంఖ్య కూడా తగ్గినట్లు గణాంకాలు చెబుతున్నాయి. 15 ఏళ్లు పైబడిన వారి లేబర్ ఫోర్స్ పార్టిసిపేషన్ రేటు (ఎల్ఎఫ్‌పీఆర్) మార్చిలో 55.4 శాతం ఉండగా, ఏప్రిల్‌లో 55.0 శాతానికి పడిపోయింది. అలాగే వర్కర్ పాప్యులేషన్ రేషియో (డబ్ల్యూపీఆర్) 52.6 శాతం నుంచి 52.2 శాతానికి తగ్గింది. మహిళల కార్మిక భాగస్వామ్యం కూడా తగ్గుముఖం పట్టింది. మహిళల మొత్తం ఎల్ఎఫ్‌పీఆర్ మార్చిలో 34.4 శాతం ఉండగా, ఏప్రిల్‌లో ఎనిమిది నెలల కనిష్ఠమైన 33.9 శాతానికి పడిపోయింది. పట్టణ మహిళల భాగస్వామ్యం 25.2 శాతం నుంచి 25 శాతానికి తగ్గింది. ఈ సిరీస్‌లో ఇదే అత్యల్ప స్థాయి అని నివేదిక పేర్కొంది.ఏప్రిల్ నెలలో 15 ఏళ్లు, అతకంటే ఎక్కువ వయస్సు ఉన్న గ్రామీణ పురుషులలో డబ్ల్యూపీఆర్ 74.5 శాతంగా ఉంది. అదే సమయంలో గ్రామీణ మహిళల్లో డబ్ల్యూపీఆర్ 36.5శాతం గా నమోదైంది. పట్టణ ప్రాంతాల్లో, ఇదే కాలంలో పురుషులలో 70.7శాతం నమోదు కాగా, మహిళల్లో ఇది 22.9 శాతంగా ఉన్నట్లు నివేదికలు తెలిపింది.పట్టణాల్లో మెరుగుదల- గ్రామాల్లో ఒత్తిడిఈ గణాంకాలు చూస్తే ఉద్యోగాల సృష్టి సమానంగా జరగడం లేదని స్పష్టమవుతోంది. పట్టణ ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు మెరుగ్గా ఉండటంతో ఉపాధి పరిస్థితి కొంత మెరుగుపడుతున్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాలు మాత్రం ఇంకా ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయని నివేదిక విశ్లేషించింది.

# లోక్‌సభ ఎన్నికల్లో వివాదాస్పద ప్రసంగం.



**న్యూఢిల్లీ:** సమాజ్‌వాదీ పార్టీ సీనియర్ నేత అజాం ఖాన్ తిరిగి లీగల్ చిక్కుల్లో పడ్డారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు సంబంధించి ఆయనకు ఎంపీ-ఎమ్మెల్యే కోర్టు శనివారంనాడు రెండేళ్ల జైలు శిక్ష విధించింది. దీనితో పాటు రూ.5,000 జరిమానా కూడా విధించింది. గత కొన్నేళ్లుగా వరుసగా పలు లీగల్ చిక్కులు ఎదుర్కొంటున్న అజాంఖాన్‌కు మరోసారి ఈ తీర్పుతో ఎదురుదెబ్బ తగిలింది.అజాంఖాన్ 2019 లోక్‌సభ ఎన్నికల్లో జిల్లా యంత్రాంగం అధికారులపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అప్పట్లో ఆయన వ్యాఖ్యలు సంచలనం కాగా, ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్ అయ్యాయి. 'స్థిరంగా నిలబడండి. ఈ కలెక్టర్లు, అధికారులకు భయపడవద్దు. వాళ్లు జీతం తీసుకునే ఉద్యోగులు. వాళ్లకు మనం భయపడాల్సిన పనిలేదు. మీరు మాయావతి ఫొటోలు చూసే అంటారు. సీనియర్ అధికారులు ఆమె బూట్లను చేతిరుమాళ్లతో తుడిచారు. మనం ఆమెతో పొత్తు పెట్టుకున్నాం. అల్లా తలిస్తే ఈ ఆఫీసర్లతో కూడా ఆమె బూట్లు పాలిష్ చేయిస్తా' అని ఎన్నికల ర్యాలీలో అజాంఖాన్ వ్యాఖ్యానించారు. ఆయన వ్యాఖ్యలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిచేలా ఉన్నాయంటూ ఫిర్యాదు నమోదైంది. దానిపై ఎంపీ-ఎమ్మెల్యే కోర్టు విచారణ జరిపి తాజాగా తీర్పునిచ్చింది. అజాంఖాన్ ప్రస్తుతం రాంపూర్ జైలులో ఉన్నారు. అజాంఖాన్‌కు లీగల్‌గా దెబ్బతగలడం ఇదే మొదటిసారి కాదు. 2026 ఏప్రిల్‌లో అజాంఖాన్, ఆయన కుమార్ అబ్దుల్లా అజాంఖాన్ దాఖలు చేసిన అప్పీల్‌ను రాంపూర్ సెషన్స్ కోర్టు కొట్టివేసింది. 2019లో తండ్రీకొడుకులు రెండు వేర్వేరు పాన్ కార్డులు కలిగి ఉన్నారనే కేసులో వారిని దోషులుగా ఎంపీ-ఎమ్మెల్యే కోర్టు నిర్ధారించింది. 2025లో తీర్పు ప్రకటిస్తూ ఇద్దరికీ చెరో ఏడేళ్లు జైలుశిక్ష విధించింది. జరిమానా కూడా వేసింది.

## మంత్రుల జాబితా సిద్ధం చేస్తున్నాం, 18న ప్రమాణ స్వీకారం.



**తిరువనంతపురం:** కేరళంలో యూడీఎఫ్ ప్రభుత్వం కొలువు తీరేందుకు సిద్ధమవుతోంది. మంత్రివర్గం ఏర్పాటుపై భాగస్వామ్య పార్టీలతో చర్చలు జరుగుతున్నాయని, ఈనెల 17వ తేదీ ఆదివారంనాడు మంత్రుల జాబితాను గవర్నర్‌కు అందజేస్తామని ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టనున్నట్టు వీడీ సతీశన్ తెలిపారు. మే 18న తనతో పాటు మంత్రులంతా ప్రమాణ స్వీకారం చేస్తారని చెప్పారు.ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ (ఐయూఎంఎల్) నేతలతో శనివారంనాడు సమావేశానంతరం మీడియాతో సతీశన్ మాట్లాడుతూ, రాజకీయ ప్రత్యర్థులు ఎన్ని విమర్శలుచేసినా సెక్యులర్ విధానాన్ని కొనసాగించేందుకు తాము కట్టుబడి ఉన్నట్టు సతీశన్ చెప్పారు. 'కేరళంలో కొన్ని శక్తులు విద్వేష ప్రచారం సాగిస్తున్నాయి. కానీ ముస్లిం లీగ్, వారి నేత పనక్కాడ్ సైయిద్ సాదిఖ్ అలి బలమైన సెక్యులర్ విధానాలకు కట్టుబడి ఉన్నారు. యూడీఎఫ్ కూడా సెక్యులర్ విధానానికి కట్టుబడి ఉంది. ఈ విధానాన్ని కొనసాగిస్తాం' అని వివరించారు.ఎన్నికల ప్రచారంలో ఐయూఎంఎల్‌తో యూడీఎఫ్ పొత్తును బీజేపీ, సీపీఎం లక్ష్యంగా చేసుకుని ఆరోపణలు చేశాయని, కానీ ప్రజలు ఆ ఆరోపణలను తిప్పికొట్టి 102 సీట్లలో తమను గెలిపించారని సతీశన్ చెప్పారు. కాగా, దీనికి ముందు కాంగ్రెస్ సీనియర్ నేత రమేష్ చెన్నితాల నివాసానికి వెళ్లి సతీశన్ కలుసుకున్నారు. మంత్రివర్గం కూర్పు, శాఖలపై ఆయనతో చర్చించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో దశాబ్ద కాలంగా అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్‌పై యూడీఎఫ్ విజయం సాధించింది. 140 స్థానాల్ల 102 సీట్లు గెలుచుకుంది. 2021 నుంచి విపక్ష నేతగా సతీశన్ వ్యవహరిస్తూ ఎల్‌డీఎఫ్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవడంతో ఆయనను సీఎం అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ప్రకటించింది.

# ఆర్‌జీ కర్ హత్యాచార కేసు- విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు ముగ్గురు ఐపీఎస్‌లు సస్పెండ్




**బంగాల్ :** ఆర్‌జీ కర్ హత్యాచార ఘటన విషయంలో సువేందు అధికారి నేతృత్వంలోని బంగాల్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హత్యాచార ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో, దర్యాప్తు చేయడంలో తీవ్రమైన పరిపాలనా లోపాలు, నిర్లక్ష్యం వహించినందుకు ముగ్గురు ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐపీఎస్) అధికారులను బంగాల్ ప్రభుత్వం సస్పెండ్ చేసింది. తీవ్రమైన పరిపాలనా లోపాలు, ఎఫ్ఐఆర్ నమోదు, దర్యాప్తులో నిర్లక్ష్యం, బాధితురాలి కుటుంబానికి లంచాలు ఇవ్వజూపిన ఆరోపణలపై ముగ్గురు ఐపీఎస్ అధికారులు వినీత్ గోయల్, ఇందిరా ముఖర్జీ, అభిషేక్ గుప్తాపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు బంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి ప్రకటించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి, జైళ్లలో జరుగుతున్న అక్రమ కార్యకలాపాలు, ఆర్జీ కర్ ఘటన దర్యాప్తునకు సంబంధించి బంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి కీలక ప్రకటనలు చేశారు.టీఎంసీ పాలనలో రక్షకులే భక్షకులుగా మారారు : సువేందు అధికారిగత ప్రభుత్వ హయాంలో రక్షకులే భక్షకులుగా మారిన పరిస్థితి తలెత్తిందని బంగాల్ సీఎం సువేందు అధికారి మండిపడ్డారు. పరిపాలన విభాగంలోని కొన్ని వర్గాలు నేరస్థులతో సంబంధాలు పెట్టుకున్నాయని ఆరోపించారు. ఈ దుర్మార్గపు నెట్‌వర్క్‌ను అంతమొందించడానికి ప్రస్తుత బంగాల్ ప్రభుత్వం తన నిరంతర చర్యలను కొనసాగిస్తుందని పేర్కొన్నారు. మహిళలు, మాతృ శక్తిని ఇబ్బందులకు గురి చేసే సంఘటనల విషయంలో బంగాల్ సర్కార్ ఏమాత్రం రాజీపడదని స్పష్టం చేశారు. 'అభయ' సంఘటన యావత్ రాష్ట్రాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. దీనికి బాధ్యులైన వారిపై పారదర్శకమైన, నిష్పక్షపాత మైన విచారణ జరిగేలా చూసేందుకే ఈ పరిపాలనా పరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ మేరకు బంగాల్ రాష్ట్ర సచివా లయం (నబన్నా)లో జరిగిన విలేకరుల సమావే శంలో సువేందు వ్యాఖ్యానించారు.జైళ్లలో ఖైదీల ఫోన్ల వాడకంపై సీఎం సీరియస్ ప్రెసిడెన్సీ కరెక్షనల్ హోమ్ (జైలు)లో మొబైల్ ఫోన్‌లను పెద్ద ఎత్తున ఉపయోగిస్తున్నారని ఖైదీల బంధువుల నుంచి ఫిర్యా దులు అందినట్లు సువేందు అధికారి తెలిపారు. ఈ ఆరోప ణల నేపథ్యంలో రాష్ట్ర ముఖ్య కార్యదర్శి, హోం కార్యదర్శి, డీజీపీ, కోల్‌కతా పోలీసుల సమన్వయంతో తక్షణమే చర్యలు తీసుకోవాలని కరెక్షనల్ హోమ్స్ డీజీ ఎన్ రమేశ్ బాబును ఆదేశించారు. ఈ విషయంపై దర్యాప్తును క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ (సీఐడీ)కి అప్పగించనున్నట్లు ప్రకటించారు. అదే సమయంలో పరిపాలనా నిర్లక్ష్యం ఆరోపణలపై ప్రెసిడెన్సీ కరెక్షనల్ హోమ్ సూపరింటెండెంట్ ఎన్. కుజూర్, చీఫ్ కంట్రోలర్ దీప్తా ఘోరాయ్‌లను తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.జైల్లో దాడులుకోల్‌కతా పోలీసుల సహాయంతో ప్రెసిడెన్సీ జైలులో ఆకస్మిక దాడులు నిర్వహించినట్లు కరెక్షనల్ హోమ్స్ డీజీ ఎన్ రమేశ్ బాబు తెలిపారు. పది ప్రత్యేక బృందాలు దాదాపు నాలుగు గంటల పాటు సోదాలు నిర్వహించగా, వివిధ రహస్య ప్రదేశా ల నుంచి మొత్తం 23 మొబైల్ ఫోన్‌లను స్వాధీ ,నం చేసుకున్నారని వెల్లడించారు. ఈ ఫోన్లు జైలులోకి ఎలా ప్రవేశించాయి? వాటిని ఎవరు వాడుతున్నారు ఎవరితో సంప్రదింపులు జరుపుతున్నారు అనే విషయాలను నిర్ధారించడానికి సమగ్ర దర్యాప్తు జరుగుతోందన్నారు. యావత్ దేశాన్ని కుదిపేసిన ఘటన2024 ఆగస్టు 9వ తేదీ రాత్రి ఆర్?జీ కర్ ఆస్పత్రిలో వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన యావత్ దేశాన్ని కుదిపేసింది. ఈ కేసుకు సంబంధించి ఆస్పత్రిలోని సీసీటీవీలో నమోదైన దృశ్యాల ఆధారంగా నిందితుడు సంజయ్ రాయ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం సంజయ్ రాయ్‌ని దోషిగా తేల్చింది. ఈ క్రమంలో అతడికి జీవిత ఖైదును విధిస్తూ తీర్పునిచ్చింది.బంగాల్ ఎన్నికల్లో బాధితురాలి తల్లి ఘనవిజయంఅయితే ఇటీవలే జరిగిన బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్ల ఆర్‌జీ కర్ హత్యాచార బాధితురాలి తల్లి రత్నా దేవనాథ్‌ను బీజేపీ పానీహట్ నియోజకవర్గం నుంచి బరిలోకి దింపింది. ఆమె టీఎంసీ అభ్యర్థి తీర్థంకర్ ఘోష్‌పై 28వేలకు పైగా ఓట్లతో జయకేతనం ఎగురవేశారు.

# చరిత్రలో ఉంటారో లేదో పాక్ నిర్ణయించుకోవాలి



**న్యూఢిల్లీ:** పొరుగు దేశం పాకిస్థాన్‌కు భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పాకిస్థాన్ ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూ, భారత్‌కు వ్యతిరేకంగా కార్యకలాపాలు కొనసాగిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఒకవేళ టెర్రరిస్టులకు ఆశ్ర యం కల్పించి భారత్‌పై ప్రయోగిస్తే చరిత్రలో ఉంటారో లేదో పాక్ డిసైడ్ చేసుకోవాలని అన్నారు. దిల్లీలోని మాకెన్ షా సెంటర్‌లో 'యూనిఫామ్ అన్‌వీల్డ్' నిర్వహించిన ఒక ఇంటరాక్టివ్ సెషన్‌లో భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది పాల్గొన్నారు. గతేడాది ఆప రేషన్ సిందూర్‌కు దారితీసిన పరిస్థితులు మళ్లీ తలెత్తితే భారత సైన్యం ఎలా స్పందిస్తుందని ఆయనను ప్రశ్నించగా ధీటుగా బదులిచ్చారు. ఆపరేషన్ సిందూర్ వార్షికోత్సవం పూర్తి చేసుకున్న వేళ వ్యాఖ్యలుపాకిస్థాన్, పీఓకేలోని ఉగ్రస్థావరాలపై భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ చేపట్టి ఇటీవలే ఏడాది పూర్తైంది. ఆపరేషన్ సిందూర్ మొదటి వార్షికోత్సవాన్ని జరుపుకున్న కొద్ది రోజుల తర్వాత సేనా సంవాద్ కార్యక్రమంలో భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది ఈ వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదం పెంచి పోషిస్తే ఊరుకోబోమని పాకిస్థాన్‌కు గట్టి సందేశాన్ని ఇచ్చారు. టెర్రరి జానికి వ్యతిరేకంగా దేశ వైఖరిని పునరుద్ఘాటించారు.'అత్యంత కచ్చితత్వంతో గతంలోనూ ఆపరేషన్ సిందూర్ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది. ఆపరేషన్ సిందూర్ త్రివిధ దళాల సమన్వయానికి నిదర్శనమని కొనియాడారు. భద్రతా సవాళ్లను ఎదుర్కోవడంలో భారత్ సైనిక సంసిద్ధత ఈ ఆపరేషన్ ద్వారా స్పష్టమైందని తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌ను చాలా కచ్చితత్వంతో అమలు చేశామని చెప్పారు. 88 గంటల పాటు సాగిన ఆ ఆపరేషన్‌లో భారత త్రివిధ దళాలు అత్యంత సమర్థవంతంగా పనిచేశాయని గుర్తు చేసుకున్నారు. ఈ ఆపరేషన్ ద్వారా పాక్, పీఓకేలోని ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేయగలిగామని పేర్కొన్నారు. దాదాపు 100 మంది ఉగ్రవాదులను హతమార్చామని వెల్లడించారు. ఆ సమయంలో పెద్దఎత్తున బలగాలను సరిహద్దులకు తరలించామని వివరించారు. పాకిస్థాన్ చిన్న తప్పు చేసినా భూతల దాడులను ప్రారంభించేందుకు కూడా అప్పట్లో తాము పూర్తి సన్నద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. జమ్ముకశ్మీర్‌లో పరిస్థితులు సున్నితంగానే ఉన్నా, ప్రస్తుతం అవి నియంత్రణలోనే ఉన్నాయని అభిప్రాయపడ్డారు.

## మే 19న చైనా వెళ్లనున్న రష్యా అధ్యక్షుడు పుతిన్



**మాస్కో:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్.. చైనాలో పర్యటించనున్నారు. మే 19, 20వ తేదీల్లో ఆయన పర్యటన కొనసాగుతుంది. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో ఆయన భేటీ కానున్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టూర్ చేసిన కొన్ని రోజుల తేడాలోనే రష్యా అధ్యక్షుడు చైనా ట్రిప్‌కు వెళ్తున్నారు. పుతిన్, జిన్‌పింగ్ ఇద్దరూ ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారు. అంతర్జాతీయ, ప్రాంతీయ సమస్యలపై స్పందించనున్నారు. సంయుక్త డిక్లరేషన్‌పై ఇద్దరు నేతలు సంతకం చేయనున్నారు. ఇరాన్ సంక్షోభం నేపథ్యంలో ఇద్దరు నేతల భేటీ కీలకం కానున్నది. రష్యా అధ్యక్షుడికి చైనా ఆహ్వానం పంపినట్లు క్రెమ్లిన్ తన ప్రకటనలో తెలిపింది. పుతిన్ తన పర్యటనలో చైనా ప్రధాని లీ క్వియాంగ్‌ను కూడా కలుసుకుంటారు. వాణిజ్యం, ఆర్థిక సంబంధాలపై చర్చించుకోనున్నారు. గత ఆగస్టులోనే పుతిన్ చైనాలో విజిట్ చేశారు. బీజింగ్‌లో షాంఘై కార్పొరేషన్ ఆర్గనైజేషన్ సమ్మిట్ జరిగినప్పుడు పుతిన్ వెళ్లారు. ఈ ఏడాది పుతిన్ రెండు సార్లు చైనాలో పర్యటించనున్నారు. నవంబర్‌లో షెన్‌జెన్‌లో జరిగే ఏషియా పసిఫిక్ ఎకనామిక్ కార్పొరేషన్ మీటింగ్‌కు హాజరుకానున్నారు.

## ఐసిస్ టాప్ కమాండర్ హతం.. ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్



**అమెరికా:** అగ్ర కమాండర్ అబు-బిలాల్ అల్-మినూకిని హతమార్చినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అమెరికా, నైజీరియా ప్రత్యేక బలగాలు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించి మినూకిని మట్టుబెట్టినట్టు తెలిపారు. మినూకి మృతితో ప్రపంచవ్యాప్తంగా ఐసిస్ కార్యకలాపాలు మరింత బలహీనమవుతాయని తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్ సోషల్ లో ట్రంప్ పోస్టు పెట్టారు.'నా ఆదేశాల మేరకు అమెరికా బలగాలు, నైజీరియా భద్రతా బలగాలు సంయుక్తంగా ఐసిస్ అగ్ర కమాండర్ అబు-బిలాల్ అల్-మినూకిని మట్టుబెట్టాయి. ఐసిస్‌లో రెండో అత్యున్నత హోదాలో ఉన్న మినూకి ఆఫ్రికాలో దాక్కోగలనని భావించాడు. కానీ మా గూఢచార వర్గాలు అక్కడా ఉన్నాయనే విషయం మినూకి తెలుసుకోలేకపోయాడు. ఇకపై అతడు ఆఫ్రికా ప్రజలను భయభ్రాంతులకు గురిచేయలేడు. అమెరికన్లు లక్ష్యంగా ఆపరేషన్లకు ప్లాన్ చేయడంలో సహకరించలేడు. అమెరికాతో కలిసి పనిచేసిన నైజీరియా ప్రభుత్వానికి కృతజ్ఞతలు" అని ట్రంప్ పేర్కొన్నారు.నైజీరియాలో జన్మించిన మినూకి ఇస్లామిక్ స్టేట్ వెస్ట్ ఆఫ్రికా ప్రావిన్స్ )సీనియర్ కమాండర్‌గా పనిచేస్తున్నాడు. ఇస్లామిక్ స్టేట్ తరఫున టెర్రర్ సెల్స్‌కు సూచనలు ఇవ్వడం, అంతర్జాతీయ నిధులను దారి మళ్లించడం వంటి కార్యకలాపాల్లో పాల్గొనేవాడు. ఆ ఆరోపణలతో 2023లో అమెరికా అతడిని ఉగ్రవాదిగా గుర్తించింది.

## దాచడానికి నా దగ్గరేం లేదు- కానీ ఈడీ కేంద్రం ఆదేశాల మేరకే పని చేస్తుంది:



**షికోపూర్ :** భూ వ్యవహారానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ప్రముఖ వ్యాపారవేత్త, కాంగ్రెస్ నేత ప్రియాంకా గాంధీ భర్త రాబర్ట్ వాద్రాకు దిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ఊరట లభించింది. ఈ కేసులో విచారణ ఎదుర్కొంటున్న వాద్రాకు కోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. రూ.50 వేల పూచీకత్తు సమర్పించాలని సూచించిన న్యాయస్థానం, అదనపు షరతులు ఏవీ విధించలేదు. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను సమర్పించేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మరింత సమయం కోరడంతో తదుపరి విచారణను జూలై 10కు వాయిదా వేసింది.ఈ కేసులో కోర్టు జారీ చేసిన సమన్ల మేరకు వాద్రా శుక్రవారం రౌస్ అవెన్యూ కోర్టుకు హాజరయ్యారు. ఇటీవల ఈడీ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌ను కోర్టు పరిగణనలోకి తీసుకోవడంతో పాటు, వాద్రా సహా ఇతరులకు సమన్లు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఆయన వ్యక్తిగతంగా కోర్టు ఎదుట హాజరై బెయిల్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. వాద్రా తరఫున సీనియర్ న్యాయవాది దేవదత్ కామత్‌తో పాటు న్యాయవాదులు ప్రతీక్ చద్దా, అక్షత్ గుప్తా వాదనలు వినిపించారు.కోర్టు బెయిల్ మంజూరు చేసిన అనంతరం బయటకు వచ్చిన వాద్రా మీడియాతో మాట్లాడారు. దేశ న్యాయవ్యవస్థపై తనకు పూర్తి విశ్వాసం ఉందని స్పష్టం చేశారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని, దాచాల్సిందేమీ లేదని వ్యాఖ్యానించారు. "నేను ఎప్పుడూ విచారణకు సహకరిస్తాను. ఈడీ ప్రభుత్వం సూచనల మేరకు పనిచేస్తోందనే భావన ప్రజల్లో ఉంది. అయినప్పటికీ నేను చట్టపరమైన ప్రక్రియను గౌరవిస్తాను. అడిగిన ప్రతి ప్రశ్నకు సమాధానం చెబుతాను" అని వాద్రా తెలిపారు. తాను ఎలాంటి ఒత్తిడులకు భయపడనని, ధైర్యంగా న్యాయపోరాటం కొనసాగిస్తానని పేర్కొన్నారు. ఈ కేసుకు సంబంధించి ఒక రోజు ముందు దిల్లీ హైకోర్టులో కూడా కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ట్రయల్ కోర్టు ఈడీ ఛార్జ్‌షీట్‌ను పరిగణనలోకి తీసుకున్న తీర్పును సవాల్ చేస్తూ వాద్రా హైకోర్టును ఆశ్రయించారు. ఆయన తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. 2008 నుంచి 2012 మధ్య జరిగిన ఆరోపణల ఆధారంగా కేసు నమోదు చేశారని, అయితే అప్పట్లో కొన్ని నేరాలు మనీలాండరింగ్‌చేశారని, అయితే అప్పట్లో కొన్ని నేరాలు నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) పరిధిలో లేవని సింఘ్వీ కోర్టుకు వివరించారు. తరువాత వాటిని చట్ట పరిధిలోకి తీసుకొచ్చారని, అందువల్ల కేసు చట్టబద్ధతపై ప్రశ్నలు ఉన్నాయని వాదించారు.

# విష్ణు 'జయ విజయు'లకు శాపం ఇచ్చిన సనకసనందనాదులు ఎవరు? వారి చరిత్రలో దాగి ఉన్న ఆధ్యాత్మిక రహస్యాలు ఇవే!



శ్రీ మహావిష్ణువు నివసించే వైకుంఠానికి ద్వార పాలకులుగా ఉన్న జయ విజయులు ఒకానొక సమయంలో కొందరు మహర్షులను వైకుంఠం లోనికి రానివ్వకుండా అడ్డుకుంటారు. అందుకు శిక్షగా వారు రాక్షసులుగా భూలోకం మీద జన్మించాలన్న శాపాన్ని పొందుతారు. వీరిని సంహరించేందుకు శ్రీ మహా విష్ణువు నరసింహునిగా, రామునిగా, కృష్ణునిగా అవతారాలను స్వీకరించాడు. ఇంతకీ ఆ జయ విజయులకు శాపం ఇచ్చి, పరోక్షంగా లోకకళ్యాణానికి కారణమైన వారు మరెవరో కాదు.. సనకసనందనాదులు! ఇంతకీ ఎవరీ సనకసనందనాదులు? వారి చరిత్ర ఏమిటో తెలుసుకుందాం.

### ఎవరీ సనకసనందనాదులు?

చాలామంది సనకసనందనాదులు ఇద్దరనుకుంటారు. నిజానికి వీరు నలుగురు అన్నదమ్ములు. వారి పేర్లు సనక, సనందన, సనత్కుమార, సనత్సుజాతుడు. కొన్ని చోట్ల సనత్సుజాతుని పేరు బదులుగా సనాతన అన్న పేరు కనిపిస్తుంది. ఈ నలుగురు అన్నదమ్ములు బ్రహ్మ మానస పుత్రులు. ప్రాణులను సృష్టించే పనిని ప్రారంభించిన బ్రహ్మదేవుడు, తన పనిలో తోడుగా ఉంటారని తలంచి ఈ నలుగురినీ సృష్టించాడంట!

### బాల్యంలోనే బ్రహ్మజ్ఞానం

బ్రహ్మదేవుని మానసం నుంచి పూర్తి సత్వగుణంతో ఆవిర్భవించిన సనకసనందనాదులు తమ జీవితాలను వైరాగ్యంలోనే గడిపేందుకు సిద్ధపడ్డారు. సనకసనందనాదులు బాల్యంలోనే వేదాలను ఔపోసన పట్టేశారు. బ్రహ్మజ్ఞానం లోని లోతులను దాటేశారు. బ్రహ్మచారులై లోక సంచారం చేస్తూ, తమకు తెలిసిన జ్ఞానాన్ని పంచుతూ ఉండేవారట. నిష్కల్మషమైన మనసు కలిగిన వారు కావడం చేత వీరి శరీరాలు ఎప్పుడూ బాల్యావస్థలో ఉండేవి. అంటే వారు ఎప్పుడూ కౌమార ప్రాయంలోనే ఉండేవారు. కానీ వృద్ధులైన వారికి సైతం ఆధ్యాత్మిక రహస్యాలు అందించగల జ్ఞాన వృద్ధులుగా పేరొందారు. నారదుడు, మార్కండేయుడు వంటి మహారుషులు సైతం వీరి నుంచి బోధను గ్రహించినవారే.పురాణ పురుషులుగా!రామాయ , భారత భాగవతంలో సనకసన ఒదనాదుల ప్రస్తావన ఉంటుంది. భాగవత పురాణం ప్రకారం వీరు భగవంతుని లీలావత ారాలలో భాగం. రామాయణంలోని ఉత్తరకాండ లో సనకసనందనాదులు రాముని కలుసుకునే సన్నివేశం కనిపిస్తుంది. మహాభారతంలో అయితే జ్ఞాన బోధకులుగా వీరు పలుమార్లు కనిపిస్తారు. ఇలా సనకసనందనాదులు గురించి పురాణాలలో ఏవో ఒక ప్రస్తావనలు కనిపిస్తూనే ఉంటాయి. శివునికి పరీక్ష పెట్టిన సనకసనందనాదులుఅటు విష్ణు సంబంధమైన సాహిత్యంలోనూ, ఇటు శైవ సాహిత్యంలోనూ వీరి గురించి ఏవో ఒక గాథలు వినిపిస్తూనే ఉంటాయి. శివుడు దక్షిణామూర్తి గా అవతరించినప్పుడు, ఆయన జ్ఞానాన్ని పరీక్షించ దలచిన సనకసనందనాదులు అనేక క్లిష్టమైన ప్రశ్నలు వేశారట. కానీ పరమేశ్వరుడు వాటన్నింటినీ అలవోకగా జవాబు నివ్వడంతో సనకసనందాదులు వినమ్రతగా తమ ఓటమిని అంగీకరించారట.

### పుణ్య క్షేత్రాలతో ముడిపడిన వైనం

మన దేశంలో పుణ్యక్షేత్రాలకు సంబంధించిన స్థల పురాణాలలో కూడా సనకసనందనాదుల తో ముడిపడిన కథలు ఎన్నో కనిపిస్తాయి. సనకసనందనాదులు పరమేశ్వరునికి పూజలు నిర్వహించుకునేందుకు వీలుగా వారి తండ్రి బ్రహ్మదేవుడు మానస సరోవరాన్ని సృష్టించాడని ఓ గాథ ప్రచారంలో ఉంది. అలాగే వీరు కొన్నాళ్లు తిరుమలలో తపస్సు చేసుకున్నారని, వారు తపస్సు ఆచరించిన ప్రదేశం సనకసనంద తీర్థంగా ప్రసిద్ధి చెందినదని తెలుస్తోంది.భక్తి భావానికి ప్రతీఇలా సనకసనందనాదుల ప్రస్తావనలు హైందవ ధర్మంలో అడుగడుగునా కనిపిస్తాయి. అన్నదమ్ముల అనుబంధానికి, భక్తితో కూడిన జ్ఞానానికి, వైరాగ్య భావనలకు, నిష్కల్మష జీవితానికీ ప్రతీకగా నిలిచే సనకసనందనాదుల గురించి ప్రతి నిత్యం స్మరించుకోవడం వలన అన్నదమ్ముల మధ్య సఖ్యత పెరుగుతుందని, సత్ప్రవర్తన, భగవద్ భక్తి వృద్ధి చెందుతాయని విశ్వాసం. శుభం భూయాత్!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.విష్ణు 'జయ విజయు'లకు శాపం ఇచ్చిన సనకసనందనాదులు ఎవరు? వారి చరిత్రలో దాగి ఉన్న ఆధ్యాత్మిక రహస్యాలు ఇవే!శ్రీ మహావిష్ణువు నివసించే వైకుంఠానికి ద్వార పాలకులుగా ఉన్న జయ విజయులు ఒకానొక సమయంలో కొందరు మహర్షులను వైకుంఠం లోనికి రానివ్వకుండా అడ్డుకుంటారు. అందుకు శిక్షగా వారు రాక్షసులుగా భూలోకం మీద జన్మించాలన్న శాపాన్ని పొందుతారు. వీరిని సంహరించేందుకు శ్రీ మహా విష్ణువు నరసింహునిగా, రామునిగా, కృష్ణునిగా అవతారాలను స్వీకరించాడు. ఇంతకీ ఆ జయ విజయులకు శాపం ఇచ్చి, పరోక్షంగా లోకకళ్యాణానికి కారణమైన వారు మరెవరో కాదు.. సనకసనందనాదులు! ఇంతకీ ఎవరీ సనకసనందనాదులు? వారి చరిత్ర ఏమిటో తెలుసుకుందాం.

### ఎవరీ సనకసనందనాదులు?

చాలామంది సనకసనందనాదులు ఇద్దరనుకుంటారు. నిజానికి వీరు నలుగురు అన్నదమ్ములు. వారి పేర్లు సనక, సనందన, సనత్కుమార, సనత్సుజాతుడు. కొన్ని చోట్ల సనత్సుజాతుని పేరు బదులుగా సనాతన అన్న పేరు కనిపిస్తుంది. ఈ నలుగురు అన్నదమ్ములు బ్రహ్మ మానస పుత్రులు. ప్రాణులను సృష్టించే పనిని ప్రారంభించిన బ్రహ్మదేవుడు, తన పనిలో తోడుగా ఉంటారని తలంచి ఈ నలుగురినీ సృష్టించాడంట!

### బాల్యంలోనే బ్రహ్మజ్ఞానం

బ్రహ్మదేవుని మానసం నుంచి పూర్తి సత్వగుణంతో సనకసనందనాదులు తమ జీవితాలను వైరాగ్యంలోనే గడిపేందుకు లోని లోతులను దాటేశాఅన్నదమ్ముల మధ్య సఖ్యత చెందుతాయని విశ్వాసం. శుభం భూయాత్!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాల ేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# రాయల్ ఎన్‌ఫీల్డ్ నుంచి కొత్త మోడల్? వస్తోంది- కంపెనీ వదిలిన టీజర్ చూశారా?




మోటార్‌సైకిల్ తయారీ సంస్థ రాయల్ ఎన్‌ఫీల్డ్ తన అప్డేటెడ్ "2026 రాయల్ ఎన్‌ఫీల్డ్ గెరిల్లా 450" మోడల్‌ను మార్చి 27న భారత మార్కెట్లో విడుదల చేయనుంది. ఈ అప్డేటెడ్ మోటార్‌సైకిల్‌లో కొత్త ఎలక్ట్రానిక్ ఫీచర్లను పొందుపరుస్తారని, ఇది దాని ప్రజాదరణను మరింత పెంచడంలో సహాయపడుతుందని భావిస్తున్నారు.ఫీచర్ల పరంగా చూస్తే, కంపెనీ క్రూయిజ్ కంట్రోల్ అండ్ ట్రాక్షన్ కంట్రోల్ వంటి ఎలిమెంట్?లను కూడా చేర్చవచ్చు. తద్వారా ఈ రోడ్‌స్టర్ సుదూర ప్రయాణాలకు మరింత సామర్థ్యాన్ని జోడించవచ్చు. ఇంకా ఈ మోటార్‌సైకిల్‌లో క్విక్‌షిఫ్టర్‌ను కూడా అమర్చవచ్చు. ఇది క్లచ్ లేకుండా గేర్లు మార్చడానికి వీలు కల్పిస్తూ, రోజువారీ ప్రయాణాన్ని మరింత సులభతరం చేస్తుంది. ప్రయాణ సౌకర్యంపై ప్రత్యేక దృష్టి: మోటార్‌సైకిల్ వెనుక సస్పెన్షన్‌కు చేసే మార్పులు, ముఖ్యంగా గరుకుగా లేదా ఎగుడుదిగుడుగా ఉన్న రోడ్లపై, ప్రయాణ నాణ్యతను గణనీయంగా మెరుగుపరుస్తాయి. అంతేకాకుండా మరింత కచ్చితమైన హ్యాండ్లింగ్, మెరుగైన ఫీడ్‌బ్యాక్‌ను అందించే లక్ష్యంతో, అప్డేటెడ్ హ్యాండిల్‌బార్‌లు లేదా అప్‌సైడ్-డౌన్ ఫోర్క్‌లను చేర్చడం ద్వారా ముందు సస్పెన్షన్ సెటప్‌లో కూడా సర్దుబాట్లు చేయవచ్చు.ఈ మోటార్‌సైకిల్ మొత్తం హార్డ్‌వేర్ లేఅవుట్ మారకుండా ఉంటుందని అంచనా. అయినప్పటికీ, దీనికి మరింత రోడ్-ఫోకస్డ్ టైర్లను అమర్చవచ్చు. ఈ బైక్ 17-అంగుళాల అల్లాయ్ వీల్స్‌ను ఉపయోగించడం -పర్పస్ సెటప్‌తో పోలిస్తే కొత్త టైర్లు తారు రోడ్లపై మెరుగైన పట్టు, స్థిరత్వాన్ని అందించగలవు. ఇంజిన్, హార్డ్‌వేర్: యాంత్రికంగా, 2026 రాయల్ ఎన్‌ఫీల్డ్ గెరిల్లా 450లో ఎలాంటి మార్పులు ఉండవు. ఇది అదే 452సీసీ, సింగిల్-సిలిండర్, లిక్విడ్-కూల్డ్ ఇంజిన్‌ను ఉపయోగిస్తుంది. ఈ ఇంజిన్ 8,000 ఆర్పీఎం వద్ద 39.5 హెచ్‌పీ శక్తిని, 5,500 ఆర్పీఎం వద్ద 40 ఎన్ఎం టార్క్‌ను అందిస్తుంది. ఇది 6-స్పీడ్ గేర్‌బాక్స్?తో వస్తుంది.ఈ ఇంజిన్?ను స్టీల్ ట్విన్-స్పార్ ఫ్రేమ్‌లో అమరి ఉంటుంది, దీనికి ముందువైపు టెలిస్కోపిక్ ఫోర్కులు, వెనుకవైపు ప్రీలోడ్-అడ్జస్టబుల్ మోనోషాక్ సపోర్ట్‌గా ఉంటాయి. బ్రేకింగ్ కోసం, రెండు చక్రాలపై డిస్క్ బ్రేకులు ఉంటాయి. ఈ రెండింటికీ డ్యూయల్-ఛానల్ ఏబీఎస్ సపోర్ట్ ఉంటుంది. ధర ఎంత ఉండొచ్చు?: ధర విషయానికి వస్తే, ఈ రోడ్‌స్టర్ బైక్ అధికారిక ధర దాని ఆవిష్కరణ సమయంలోనే వెల్లడికానుంది. అయితే, ప్రస్తుత మోడల్ ఎక్స్-షోరూమ్ ధరరూ. 2.56 లక్షలతో పోలిస్తే, ఈ అప్డేటెడ్ మోడల్ ధర సుమారు రూ. 5,000 నుంచి రూ. 7,000 వరకు అధికంగా ఉండవచ్చు.

# ఏలినాటి శని అంటే భయపడాల్సిన అవసరం లేదు- ఇలా పరిహారాలు చేస్తే దోషాల నుంచి రిలీఫ్!





'ఏలినాటి శని' ఈ పేరు వింటేనే చాలు భయపడి పోవడం సహజం. కానీ ఏలినాటి శని గురించి సమగ్రంగా తెలుసుకుంటే అంత ఆందోళన పడాల్సిన అవసరం లేదు. పుట్టిన ప్రతి వ్యక్తికీ జీవితంలో ప్రతి 30 ఏళ్లకు ఒకసారి తప్పకుండా వచ్చే దశ ఏలినాటి శనిదశ. దీని నుంచి ఎవరు తప్పించుకోలేరు. అయితే కొన్ని పరిహారాలు పాటించడం వలన ఏలినాటి శని జరిగే సమయంలో వచ్చే ఇబ్బందుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా శనివారం చేయాల్సిన ఈ పరిహారాలు ఈ ఏడాది శనివారంతో పాటు శని జయంతి కలిసి వచ్చిన విశిష్టమైన రోజు చేయడం ఫలితాలు అధికంగా ఉంటాయని జ్యోతిష్య శాస్త్ర పండితులు చెబుతున్నారు.

**ఏలినాటి శని అంటే?**

ఏలినాటి శని అంటే వ్యక్తిగత జాతకంలో చంద్ర రాశికి 12, 1, 2 స్థానాల్లో శని సంచరించే 7.5 సంవత్సరాల కాలం. ఈ సమయంలో వృత్తి పరంగా, వ్యక్తిగతంగా, ఆరోగ్య పరంగా, ఆర్థికంగా కష్టనష్టాలు ఉంటాయి. అయితే ఏలినాటి శని గురించి పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జ్యోతిష్య శాస్త్ర పండితులు చెబుతున్నారు. నిజానికి శని ఆయుఃకారకుడు. అయితే శని మందగమనుడు కాబట్టి తలపెట్టిన పనులు ఆలస్యం అవుతాయేమో కానీ అసలు కాకుండా ఉండవు. నిజానికి పరిశీలించి చూస్తే ఒక వ్యక్తి జీవితంలో వివాహం, ఇల్లు కట్టుకోవడం వంటి శుభ కారా భగవానుని అనుగ్రహంతోనే నెరవేరుతాయి.

**ఏలినాటి శని సమయంలో ఇబ్బందులు తప్పవా?**

శని పాపగ్రహం కాబట్టి ఏలినాటి శని జరుగుతున్న సమయంలో కొన్ని ఇబ్బందులు ఉండవచ్చు. ధననష్టం, ఉద్యోగం పోవడం, ఆర్థిక సమస్యలు, రుణబాధలు, అనారోగ్య సమస్యలు వంటి బాధల నుంచి ఉపశమనం పొందడానికి శని జయంతి రోజు కొన్ని ప్రత్యేక పరిహారాలు పాటించాలని పండితులు చెబుతున్నారు. అవేంటో చూద్దాం.

**శని జయంతి ఎప్పుడు?**

తెలుగు పంచాంగం ప్రకారం వైశాఖ బహుళ అమావాస్యను శని జయంతిగా పరిగణిస్తారు. ఈ ఏడాది మే 16, శనివారం వైశాఖ బహుళ అమావాస్యను శని జయంతిగా జరుపుకోవాలని పంచాంగ కర్తలు సూచిస్తున్నారు. ఈసారి శని జయంతి శనివారం రావడం మరింత విశేషమని పండితులు చెబుతున్నారు. ఈ ప్రత్యేకమైన రోజు శని దోషాల నుంచి విముక్తి ం ఎలంటి పరిహారాలు పాటించాలో చూద్దాం.

**శని జన్మ దినోత్సవం రోజు ఎలాంటి పరిహారాలు పాటించాలి?**

వైశాఖ అమావాస్య శని జన్మదినం. అందుకే ఈ రోజును శని అమావాస్య అని కూడా అంటారు. నిజానికి శని న్యాయ దేవుడు. అధర్మ మార్గంలో నడిచే వారిని శిక్షించడంతో పాటు, ధర్మ మార్గంలో నడిచే వారికి సత్ఫలితాలు ప్రసాదిస్తాడు. శని జయంతి రోజు శనీశ్వరుని భయంతో కాకుండా భక్తితో పూజించాలి.

**ఇంట్లో పూజ ఇలా!**

ఇంట్లో శనీశ్వరుని పూజించేవారు పూజామందిరంలో శనీశ్వరుని చిత్రపటాన్ని ఉంచుకుని నువ్వుల నూనెతో దీపారాధన చేసి 'ఓం శనైశ్చరాయ నమః' అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి. శనీశ్వరునికి ఒక తమలపాకులో బెల్లం, నువ్వులు నైవేద్యంగా సమర్పించాలి. ఈ రోజంతా ఉపవాసం పాటించాలి. నల్లని వస్త్రాలు, నువ్వులు వంటివి దానం చేయాలి. కాకులకు, కుక్కలకు, నల్ల చీమలకు ఆహారాన్ని అందించాలి.

**ఆలయాల్లో ఇలా!**

శని జయంతి రోజు ఆలయాలకు వెళ్లే వారు నవగ్రహాల ఉన్న శివాలయానికి వెళ్లడం శ్రేయస్కరం. శనీశ్వరునికి తైలాభిషేకం చేయించడం, 9 ప్రదక్షిణాలు చేయడం ఉత్తమం. ఆలయంలోని పూజారికి నల్లని వస్త్రాలు, నువ్వులు దక్షిణ తాంబూలాలతో దానం చేయడం మంచిది. అనంతరం శివుని దర్శించుకుని ఇంటికి తిరిగి రావాలి. ఈ రోజంతా ఉపవాసం ఉండటం మంచిది. ఈ విధంగా శని ేయడం మంచిది. అనంతరం శివుని దర్శించుకుని ఇంటికి తిరిగి రావాలి. ఈ రోజంతా ఉపవాసం ఉండటం మంచిది. ఈ విధంగా శని జయంతి రోజు ప్రత్యేకమైన పరిహారాలు పాటించడం వలన శని సంబంధిత దోషాలు తొలగుశివుని దర్శించుకుని ఇంటికి తిరిగి రావాలి. ఈ తాయని, శుభాలు చేకూరుతాయని శాస్త్రం చెబుతోంది. అంతే కాదు ఈ రోజు శనిస్తోత్రాలు పఠించినా, సుందరకాండ పారాయణ చేసినా అద్భుతమైన ఫలితాలు ఉంటాయని పురాణాలు చెబుతున్నాయి. రానున్న శని జయంతి రోజు మనం కూడా ఈ పరిహారాలు పాటించి శని భగవానుని అనుగ్రహాన్ని పొందుదాం. ఓం శనైశ్చరాయ నమః!

**ముఖ్య గమనిక :** పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా వ్యక్తిగత విషయం.

# ఇంట్లో ఎటువంటి శివలింగం ఉంచాలి? - శాస్త్రాలు ఏం చెబుతున్నాయి!



పరమేశ్వరుడు, ప్రళయకాల రుద్రుడు, శివయ్య, భోళా శంకరుడు, అర్ధనారీశ్వరుడు.. కోరిన వెంటనే వరాలిచ్చే ఆ ముక్కంటికి ఎన్నో పేర్లు. ఏ పేరుతో పిలిచినా పలికే దైవం. అందుకే పండగ రోజుల్లో పాటు ప్రతీ సోమవారం శివాలయాలు శివనామ స్మరణతో మార్మోమోగుతాయి. ఈ క్రమంలోనే ఇంట్లో కూడా మహాశివుడికి నిత్యం పూజలు చేసుకోవాలనే ఉద్దేశంతో చాలా మంది.. పూజ గదిలో శివలింగం ప్రతిష్ఠించుకుంటారు. మరి, ఇంట్లో శివలింగం ప్రతిష్ఠించవచ్చా? ఏ సైజులో ఉండాలి? ఎటువంటి శివలింగం ఉంచాలి? అనే సందేహాలు చాలా మందికి వస్తాయి. మరి, వాటికి జ్యోతిష్యులు ఏం సమాధానమిస్తున్నారో ఈ స్టోరీలో చూద్దాం.ఇంట్లో శివలింగం ఉండొచ్చా?: ఇంట్లోని పూజ గదిలో శివలింగాన్ని ఉంచితే ఎవరికైనా అనుకూల ఫలితాలు కలుగుతాయని జ్యోతిష్యుడు మాచిరాజు కిరణ్? కుమార్? చెబుతున్నారు. శివమహా పురాణం ప్రకారం స్త్రీ, పురుష, నపుంసక బేధం లేకుండా పూజగదిలో శివలింగం ఉంచి దానికి అభిషేకం చేసుకోవచ్చని వివరిస్తున్నారు. అభిషేకం చేయడానికి వీలులేని రోజుల్లో ఓ గిన్నెలో శివలింగం ఉంచి అది మునిగే వరకు నీళ్లు పోసి మందిరంలో ఉంచితే ఎటువంటి తప్పూ ఉండదని అంటున్నారు.ఎన్ని అంగుళాలు ఉన్న శివలింగం ప్రతిష్ఠించాలి?: ధర్మశాస్త్రం ప్రకారం ఇంట్లో ప్రతిష్ఠించే శివలింగం ఎత్తుకు సంబంధించి ఓ శ్లోకం ఉందని మాచిరాజు చెబుతున్నారు. ఆ శ్లోకం ఏంటంటే..ఏక త్రి పంచ సప్తైవహి అంగుళాని ప్రమాణతఃశుభదం గృహమధ్యేతు శివలింగం ప్రశస్యతే ॥ఈ శ్లోకం ప్రకారం ఒకటి లేదా మూడు లేదా ఐదు లేదా ఏడు అంగుళాలు కలిగిన శివలింగాన్ని ఇంట్లో పూజ గదిలో ఏర్పాటు చేసుకుంటే శుభఫలితాలను కలిగిస్తుందని వివరిస్తున్నారు. వాస్తు, ప్రతిష్ఠలు, పూజగదిలో విగ్రహాల పరంగా ఎత్తును అంగుళాలలో లెక్కించేటప్పుడు బేసి సంఖ్య తీసుకోవాలని శాస్త్రం చెబుతున్నట్లు పేర్కొంటున్నారు. సరి సంఖ్య కాకుండా పైన చెప్పిన లెక్క ప్రకారం బేసి సంఖ్యలో అంగుళాల ఎత్తులో తీసుకోవాలని ముఖ్యంగా ఏడు అంగుళాలకు మించకూడదని చెబుతున్నారు. ఎలాంటి శివలింగాన్ని ప్రతిష్ఠించాలి: శివలింగాల్లో అనేక రకాలు ఉంటాయి. మరి, శాస్త్ర ప్రకారం ఎలాంటి లింగాన్ని ఎంచుకుంటే ఎటువంటి ఫలితాలు ఉంటాయంటే..స్పటిక లింగం: లక్ష శివలింగాలకు పూజ చేస్తే, అభిషేకం చేస్తే ఎంత ఫలితం లభిస్తుందో.. ఆ ఫలితానికి కోటిరెట్ల ఫలితం రావాలంటే స్పటిక శివలింగాన్ని పూజించాలని అంటున్నారు.పాదరస లింగం: ఎవరైతే పూజ గదిలో పాదరస లింగాన్ని ఉంచి పూజ, అభిషేకం చేస్తారో వారికి సర్వ సంపదలు, సర్వ సిద్ధులు లభిస్తాయని అంటున్నారు. అలాగే మోక్షం లభిస్తుందని అంటున్నారు.మరకత లింగం: ఎవరైతే పూజ గదిలో మరకత లింగాన్ని ఉంచి పూజ, అభిషేకం చేస్తారో వారికి జ్ఞానం కలుగుతుందని, విద్యలో రాణిస్తారని చెబుతున్నారు. అలాగే ధనధాన్యాలు, సౌభాగ్యం కలుగుతుందని వివరిస్తున్నారు. అంతేకాకుండా సర్వ వ్యాధులు నశిస్తాయని చెబుతున్నారు. ర్మదా బాణ లింగం: ఎవరైతే పూజ గదిలో నర్మదా బాణ లింగాన్ని ఉంచి పూజ, అభిషేకం చేస్తారో వారికి వైభవం కలుగుతుందని అంటున్నారు. భయంకరమైన శత్రు బాధలు తొలగిపోతాయని, సౌభాగ్యం కలుగుతుందని మాచిరాజు కిరణ్? కుమార్? చెబుతున్నారు. ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# ఆర్థిక కార్యాచరణ అత్యవసరం !

నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగిశాక బిజెపిలో కనిపించినంత ఆనందం మిగతా పార్టీల్లో కనిపించలేదు. కేరళలో అధికారం దక్కించుకున్నా కూడా కాంగ్రెస్‌లో అంతటి ఆనందం కనిపించలేదు. బెంగాల్ దక్కడంతో బిజెపిలో ఎక్కడలేని ఆనందం, ఉత్సాహం కనిపించింది. ఆ ఆనందాన్ని ప్రజలతో పంచుకునేందుకు బిజెపి సిద్దంగా లేదు. ఎందుకంటే పెట్రో,డీజిల్ ధరలు పెంచడం, ఆర్థిక వ్యవస్త రోజురోజుకూ కుదేలవ్వడంతో ప్రజల్లో ఒకింత నిరాసక్తి కనిపిస్తోంది. కొత్తగా రెండు రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి వచ్చింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ ఆనందంలో ఉండగానే దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర కష్టనష్టాల నెదుర్కొంటున్న వాస్తవాన్ని గుర్తించారు. హైదరాబాద్ పర్యటనలో ఆయన చేసిన వ్యాఖ్యలు రానున్న ముప్పును ముందే గమనించి చేసిన హెచ్చరికగా గుర్తించాలి. ఈ క్రమంలో ఒక్క బంగారం దిగుమతులే కాకుండా దేశీయ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీస్తున్న ఆహార దిగుమతులను కూడా నిలిపి వేయడం మంచిదని ప్రధాని ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచిది. ఆర్థిక వ్యవస్థ రానున్న రోజుల్లో మరింత బలహీనం కానుందన్న కఠోర సత్యాన్ని మోడీ ఒప్పుకున్నారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు చేసిన తప్పులకు ప్రజలు త్యాగాలు చేయాలని ప్రధానమంత్రి పిలుసపునిస్తున్నట్లుగా ఉంది. అందువల్ల రాజకీయ నాయకులకు సంబంధించి విప్లవాత్మక మార్పులు తీసుకుని వస్తే తప్ప సంక్షోభాన్ని గట్టెక్కలేమని ప్రధాని మోడీ గుర్తించడం లేదు. ఇరాన్‌పై అమెరికా,ఇజ్రాయెల్ సంయుక్త దాడులతో మొదలు పెట్టిన యుద్ధం ప్రారంభమై ఈ నెలాఖరుకు మూడు నెలలు పూర్తవుతాయి. ఫిబ్రవరి 28న మొదలైన ఈ యుద్ధం ఇప్పట్లో ముగస్తుందనడానికి లేదు. ట్రంప్ రోజుకో మాట మాట్లాడుతున్నారు. ఆయన తీరు చూస్తుంటే యుద్ధం ఆగిపోయే సూచనలు కానరావడం లేదు. పశ్చిమాసియాలోని దేశాలన్నీ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఆ యుద్ధంలో పాల్గొంటూనే ఉన్నాయి. ఈ క్రమంలో చమురు సరఫరా నిలిచి పోయింది. హోర్మూజ్ జలసంధి వద్ద అమెరికా ,ఇరాన్‌లు పట్టుబిగించాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 107 డాలర్లుగా ఉన్నది; రూపాయి మారకం విలువ డాలర్‌కు రూ.96కు చేరువలో ఉన్నది. రూపాయి విలువ ఎన్నడూ ఇంతగా పతనం కాలేదు. నిత్యం దాని ధర పతనం అవుతూనే ఉంది. దీనికి కారణం ఇబబడిముబ్బడిగా దిగుమతులే కారణమని చెప్పనక్కరలేదు. విదేశీ మారక నిల్వలు తగ్గిపోతున్నాయి. అధికారికంగా వినియోగ ధరల సూచీ ద్రవ్యోల్బణం 3.5శాతం కాగా ఆహార ద్రవ్యోల్బణం 4.33శాతంగా ఉంది. గృహావసరాల ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ.913 కాగా కమర్షియల్ సిలిండర్ ధర రూ.3077 నుంచి రూ.3237 దాకా ఉంటోంది; డబ్ల్యూపీఐ ద్రవ్యోల్బణం 8.3శాతంగా ఉంది. ఇవన్నీ కూడా మన ఆర్థిక దౌర్బల్యాన్ని సూచిస్తున్నాయి. నేరుగా ఇవన్నీ ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతున్నవని గుర్తించాలి. దీనిని తట్టుకుని నిలబడేందుకు ధరలు పెంచడం మార్గం కాదు. ప్రజల్లో కొనుగోలు శక్తి పెరగడానికి చర్యలు తీసుకోవడం లేదు. దేశీయంగా ఆహార వస్తువులను ప్రజలకు నేరుగా, చౌకగా అందించే ప్రణాళికలు చేయడం లేదు. తెలుగు రాష్ట్రాలను తీసుకుంటే ఇక్కడ వరి, మిర్చి, శనగ,మక్కజొన్న తదితర పంటలు విపరీతంగా పండుతున్నాయి. ఇవి పండిస్తున్న రైతులకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. అలాగే కొనుగోలుదారులకు సరసమైన ధరలకు వస్తువులు దక్కడం లేదు. ఈ వ్యత్యాసాన్ని ప్రభుత్వాలు గుర్తించడం లేదు. బంగారం దిగుమతులను నిలిపివేయడంతో పాటే ఇతర నిత్యావసరాల దిగుమతులను కూడా నిలిపివేయాలి. దేశీయంగా పండుతున్న పంటలకు పోటీగా వస్తున్న ఆహారా ధాన్యాల దగుమతులపై ఆంక్షలు విధించాలి. అలాగే మనవద్ద గోదాముల్లో మూలుగుతున్న ఆహార ధాన్యాలను ఉచితంగా కాకుండా ప్రజలకు సరసమైన ధరలకు అందించాలి. అలాగే అన్ని విషయాలలోను పొదుపు పాటించి తీరాలి. ఇంధన వినియోగం, వంటనూనెలు, ఎరువులు మొదలైన వాటి వినియోగంలో పొదుపు అవసరమే. అందుకోసం అనవసర



దిగుమతులను పూర్తిగా నిరోధించాలి. అనన్నింటికి మించి ప్రజాప్రతినిధుల దుబారాలపై ఆంక్షలు విధించాలి. జీతభత్యాలు, ఉచిత పథకాలపైనా కొంతకాలం ఆంక్షలు విధించాలి. ఈ విషయంలో పాలకులు ముఖ్యంగా ప్రధాని మోడీ ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. అడ్డూ అదుపూ లేకుండా ఇంధన వినియోగానికి కారణ మవుతున్న కాన్వాయ్‌లను రద్దు చేయాలి. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు విదేశీ మారకద్రవ్యం నిల్వలను మళ్లీ సమృద్ధం చేయడానికి కఠిన చర్యలు అవలంబిం చాల్సిందే. ఇవన్నీకూడా ఎమర్జెన్సీ కింద అమలు కావాలి. రూపాయి మారకం రేటును స్థిరీకరించకుంటే మన విదేశీమారక నిల్వలు హరించకు పోతాయి. అందుకోసం రూపాయి మారకం రేటు స్థిరపరచేందుకు అసవరమైన చర్యలను తక్షణం అమలు చేయాలి. దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సమిష్టి నిర్ణయాలు అవసరం. ఆర్థిక నిపుణులతో చర్చించాలి. క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి సూచనలు సలహాలు తీసుకోవాలి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కఠిన చర్యలకు ఉపక్రమించాలి. తక్షణ ప్రాతిపదికన చేపట్టవలసిన చర్యలపై సలహాలు ఇచ్చేందుకు తలపండిన ఆర్థికవేత్త నేతృత్వంలో ఒక నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేయాలి. ఇలా గ్రామాల నుంచి పట్టణాల వరకు నిరంతరంగా అభిప్రాయాలను సేకరించి, క్రోడీకరించాలి. మన దేశ వనరులు, వినియోగం, దిగుమతులను విశ్లేషించాలి. ఎక్కడ ఖర్చులు తగ్గించవచ్చో అన్నది ప్రజలతో పాటు, మేధావుల నుంచి సూచనలు స్వీకరించాలి. అప్పుడే మనకు ఒక పరిష్కారం దొరుకుతుంది. అంతే తప్ప కాన్వాయ్‌లలో ఒకటి రెండు కార్లను తగ్గించడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ చక్కబడదని ప్రధాని మోడీ త్వరగా గుర్తిస్తే మంచిది.



## నీట్ పేపర్ లీకుకు మరొకరు బలి

**• ఆందోళన కలిగిస్తున్న విద్యార్థుల ఆత్మహత్యలు**

**జయపుర,మే16:** నీట్–యూజీ 2026 పేపర్ లీక్ వ్యవహారం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ లీక్‌వల్ల పరీక్ష రద్దవడంతో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడటం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా రాజస్థాన్‌లోనూ ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకొని ప్రాణాలు కోల్పోయాడు. ఈ పరీక్షలో 650 మార్కులు వస్తాయని తన కుమారుడు చెప్పాడంటూ అతడి తండ్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఝున్‌ఝున్ జిల్లాకు చెందిన ప్రదీప్ మహిచ్.. తన ఇద్దరు సోదరులతో కలిసి సికార్‌లో నివసిస్తున్నాడు. అక్కడే నీట్ పరీక్ష కోసం ఒక ప్రైవేటు ఇన్‌స్టిట్యూట్‌లో కోచింగ్ తీసుకున్నాడు. మే 3న జరిగిన నీట్– యూజీ పరీక్ష రాశాడు. అయితే, శుక్రవారం మధ్యాహ్నం అతడు తన గదిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీన్ని గమనించిన అతడి సోదరి వెంటనే స్థానికుల సహాయంతో సమీప ఆస్పత్రికి తరలించగా, అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. నీట్ పరీక్షను బాగా రాసినట్లు తన కుమారుడు చెప్పాడని, 650 మార్కులు వస్తాయన్నాడని ప్రదీప్ తండ్రి పేర్కొన్నారు. ఈ ఏడాది ప్రభుత్వ సీటు ఖాయమని గట్టి నమ్మకంతో ఉన్నాడంటూ ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. పరీక్ష రద్దవడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. ఈ ఘటనపై రాజస్థాన్ మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్ తీవ్ర విచారం వ్యక్తంచేశారు. నీట్ పరీక్ష రద్దు నేపథ్యంలో దిల్లీ, యూపీల్లోనూ విద్యార్థుల ఆత్మహత్యల

## తైవాన్‌పై మాట మార్చిన ట్రంప్

**• చైనా పర్యటన తరవాత వైఖరిలో మార్పు**

**వాషింగ్టన్,మే16:** తైవాన్ అంశంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. అది తమకు కష్టమైన సమస్యేనని వెల్లడించారు. భౌగోళికంగా ఆ ప్రాంతం తమకు చాలా దూరంలో ఉందని వ్యాఖ్యానించారు. తైవాన్ అంశం క్లిష్టమైన సమస్యే. ఈ ద్వీపం.. చైనాకు కేవలం 95 కిలోమీటర్ల దూరంలో ఉండగా, అమెరికాకు మాత్రం 15 వేల కి.మీ.కు పైగా దూరంలో ఉంది. సుదూర ప్రాంతం కారణంగా మేం వేగంగా స్పందించడం కష్టమే. చైనా చాలా శక్తిమంతమైన, పెద్ద దేశం కూడా. ఉద్రిక్తతల విషయంలో చైనా, తైవాన్‌లు సంయమనం పాటించాలి అని ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ ట్రంప్ చెప్పారు. వారి స్వాతంత్ర్య ఆకాంక్షల కోసం అంతదూరం ప్రయాణించి మేం యుద్ధం చేయాలని అనుకోవడం లేదన్నారు. చైనా పర్యటన అనంతరం ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. తైవాన్ సమస్యను సరిగ్గా పరిష్కరించకపోతే.. అమెరికా–చైనా మధ్య ఘర్షణ తలెత్తే ప్రమాదం ఉందని ట్రంప్‌నకు జిన్‌పింగ్ స్పష్టం చేసినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. తైవాన్ జలసంధిలో అంతటా శాంతి, స్థిరత్వాన్ని పరిరక్షించడమే ఇరుదేశాల మధ్య ఉన్న అతిపెద్ద విషయమన్నారు. అమెరికా– చైనాలు భాగస్వామ్య దేశాలుగా ఉండాలే తప్పా... ప్రత్యర్థులుగా కాదని అన్నారు. తైవాన్‌ను



తనలో పూర్తిగా విలీనం చేసుకోవాలని చైనా కోరుకుంటోంది. తైవాన్ స్వాతంత్ర్యాన్ని అమెరికా బహిరంగంగా వ్యతిరేకించాలన్నది చైనా వాదన. 'తైవాన్ విషయంలో చైనా ఏకపక్ష చర్యలకు దిగరాదు' అని ఇంతకాలం అమెరికా స్పష్టం చేస్తూ వచ్చింది. దానికి భిన్నంగా ఇప్పుడు ట్రంప్ మాట్లాడుతున్నారు. తైవాన్‌కు ఆయుధాలు విక్రయించాలా, వద్దా అనే అంశంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పడమూ ఆయన వైఖరిలో మార్పును వెల్లడిస్తోంది.

## విదేశీ పర్యటనలపై పన్ను అంటూ కథనాలు

**- ఓ టీవీ ఛానల్ కథనంపై మోడీ స్పందన**

**- అలాంటిదేమీ లేదంటూ ఎక్స్‌లో పోస్ట్**

**న్యూఢిల్లీ,మే16):** విదేశీ పర్యటనలపై కూడా కేంద్ర ప్రభుత్వం పన్ను లేదా సర్‌చార్జ్ విధించేందుకు యోచిస్తోందంటూ వచ్చిన వార్తలపై ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. ఆ కథనంలో నిజమనేదే లేదని తేల్చి చెప్పారు. పశ్చిమాసియా ఘర్షణలతో ముడిచమురు ధరలు పెరగడం, రూపాయి మారకం విలువ అంతకంతకూ పతనం అవుతున్న నేపథ్యంలో ఆర్థిక రంగంపై ఒత్తిడి తగ్గించేందుకు ప్రభుత్వం విదేశీ పర్యటనలపై తాత్కాలికంగా పన్ను విధించేందుకు యోచిస్తోందని సీఎన్‌బీసీఒక కథనాన్ని ప్రసారం చేసింది. ఈ కథనంపై ప్రధాని ఘాటుగా స్పందించారు. 'ఇది పూర్తిగా అసత్యం. ఈ కథనంలో వాస్తవమనేదే లేదు. విదేశీ పర్యటనలపై ఆంక్షలు విధించే ప్రశ్నే లేదు. వ్యాపార నిర్వహణ, ప్రజల జీవనాన్ని మరింత సౌకర్యవంతంగా మార్చేందుకు మేము కట్టుబడి ఉన్నాము' అని ప్రధాని ఎక్స్ వేదికగా స్పష్టతనిచ్చారు. ప్రధాని పోస్టు తరువాత ఆ వార్తా ఛానల్ కూడా తన కథనాన్ని ఉపసంహరించుకుంది. తమ కథనంలో కచ్చితత్వం లోపించిందని అంగీకరించింది. ఈ తప్పిదానికి విచారం వ్యక్తం చేస్తున్నామంటూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది. దేశంలో ఇంధన రంగంలో గడ్డు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ప్రధాని శుక్రవారం యూఏఈలో పర్యటించారు. భారత్‌లో వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలకు సంబంధించి యూఏఈతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. దేశీయ ఇంధన రంగ భద్రత, ధరల హెచ్చుతగ్గుల నుంచి రక్షణ దిశగా ఈ ఒప్పందం కుదిరింది.



# ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కార్పొరేట్ స్థాయి వైద్యం

- దయాలసిస్ కేంద్రానికి నేటి నుంచి 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా
- ఏరియా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి






**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో,మే16 :** పేద,మధ్యతరగతి ప్రజలు చికిత్స నిమిత్తం ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ప్రభుత్వ వైద్యశాలల్లోనే అన్ని రకాల వైద్య సేవలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పర్యాటక,సాంస్కృతిక,అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. కొల్లాపూర్ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన రోగులకు అందుతున్న సేవలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు.దయాలసిస్ రోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యను పరిష్కరిస్తూ ఆసుపత్రికి నేటి నుంచే 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరాను అందుబాటులోకి తెచ్చినట్లు మంత్రి ప్రకటించారు.ప్రజలు వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ దవాఖానాల్లోనే అన్ని వసతులు కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు.రూపాయి ఖర్చు లేకుండా ఆధునిక వైద్య సేవలు,పరీక్షలు,నాణ్యమైన మందులు ఉచితంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.కొల్లాపూర్ ఏరియా ఆసుపత్రిలో త్వరలోనే పూర్తిస్థాయి సేవలను మరింత విస్తృతం చేస్తామని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యుత్ అంతరాయం కారణంగా దయాలసిస్ రోగులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి వారి కోసం ప్రత్యేక విద్యుత్ లైన్‌ను ఏర్పాటు చేయించినట్లు మంత్రి వెల్లడించారు.నేటి నుంచి ఎలాంటి బ్రేక్ లేకుండా 24 గంటల పాటు నిరంతరాయంగా విద్యుత్ అందుబాటులో ఉంటుందని చెప్పారు.దీనివల్ల రోగులకు సకాలంలో సురక్షితంగా వైద్యం అందుతుందన్నారు. అలాగే దయాలసిస్ కేంద్రంలో అదనపు బెడ్లు,ఏసీల ఏర్పాటుతో పాటు రోగుల కోసం ప్రత్యేకంగా మరో అంబులెన్స్‌ను కూడా అందుబాటులోకి తెస్తున్నట్లు వివరించారు.గత 2018 సంవత్సరంలో రూ.22 కోట్ల వ్యయంతో మంజూరైన 100 పడకల నూతన ఆసుపత్రి భవన పనులు పూర్తయ్యాయని త్వరలోనే వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా చేతుల మీదుగా దీనిని ప్రారంభించనున్నట్లు జూపల్లి తెలిపారు.పెండింగ్‌లో ఉన్న చిన్నచిన్న పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు .దూరప్రాంతాల నుంచి వచ్చే రోగుల సౌకర్యార్థం ఆసుపత్రి వద్ద రూ.5 లక్షల వ్యయంతో నూతన బస్ షెల్టర్ నిర్మిస్తున్నామని స్థానిక ప్రజాప్రతినిధులు ఆసుపత్రిని నిరంతరం పర్యవేక్షిస్తూ రోగులకు అండగా ఉండాలని మంత్రి సూచించారు.

# ఓటరు జాబితా పరిశీలనలో ప్రత్యేక చర్యలు

- స్వచ్ఛమైన ఓటరు జాబితా కోసం జిల్లా యంత్రాంగం
- జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్




**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో,మే16 :**భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా ఎన్నికల అధికారులు ఎన్నికల నమోదు అధికారులు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ సి.స ుదర్శన్ రెడ్డి,ఐఎఎస్ శనివారం హైదరాబాద్‌లోని సీఈఓ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా కార్యక్రమాన్ని భారత ఎన్నికల సంఘం త్వరలో ప్రకటించనున్నందున మ్యాపింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేసి పురోగతి సాధించాలని కలెక్టర్లు,ఐజూాం లను ఆయన ఆదేశించారు.నాగర్ కర్నూల్ కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ హాజరై మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 75 శాతం మ్యాపింగ్ ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందన్నారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఓటరు జాబితాల పరిశీలన,బూత్‌ల వారీగా వివరాల సేకరణ,సిబ్బంది సమన్వయం వంటి అంశాల్లో ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా స్థాయిలో చేపడుతున్న ఏర్పాట్లను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డికు వివరించారు.

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి సర్ ప్రక్రియలో రాజకీయ పార్టీల సహకారం ఎంతో అవసరమని అందుకోసం వారికి పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని కలెక్టర్ వివరించారు. ముఖ్యంగా బూత్ స్థాయి ఏజెంట్ల నియామకంపై పార్టీలకు సూచనలు చేయనున్నట్లు జిల్లాలో పెరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్,సంబంధిత పనిభారాన్ని దృష్టిలో ఉంచుకుని అదనంగా ముగ్గురు సహాయ అధికారులను నియమించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి ని కోరారు. అదనపు అధికారుల నియామకం ద్వారా మ్యాపింగ్,ఓటరు జాబితా పరిశీలన,ఫీల్డ్ స్థాయి పర్యవేక్షణ మరింత సమర్థవంతంగా కొనసాగుతాయని తెలిపారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రతి దశను కచ్చితంగా అమలు చేస్తూ స్వచ్ఛమైన మరియు నిష్పాక్షిక ఓటర్ జాబితా రూపకల్పనకు జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందని కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి వివరించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఆర్డీవోలు సురేష్ బాబు,యాదగిరి,బన్సీలాల్, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

# విద్యా వారోత్సవాల్లో మెరిసిన విద్యార్థుల ప్రతిభ

- గ్రామీణ విద్యార్థుల్లో అపార ప్రతిభ ఉంది
- ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు బహుమతులు అందజేసిన
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్






**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో,మే16 :**
విద్యార్థులు పాఠ్యపుస్తకాలలోని విషయాలను మాత్రమే నేర్చుకోవడం సరిపోదని జీవితంలో విజయవంతం కావాలంటే ఇతర రంగాల్లో కూడా చురుకుగా పాల్గొనాల్సిన అవసరం ఉందని సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసం,వేదికపై మాట్లాడే ధైర్యం మరియు కళాత్మక ప్రతిభను పెంపొందిస్తాయని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నిర్వహించిన విద్యా వారోత్సవాలను విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాల్లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాన్ని శనివారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అత్యంత వైభవంగా జరిగింది. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు,విద్యా ప్రదర్శనలు,ప్రతిభా ప్రదర్శనలతో సభా ప్రాంగణం ఉత్సాహభరిత వాతావరణాన్ని సంతరించుకుంది.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు స్వాగత నృత్యాలు,జానపద కళారూపాలు,దేశభక్తి గీతాలు, సామాజిక సందేశాలతో కూడిన నాటికలను ప్రదర్శించి అతిథులను అలరించారు. విద్యార్థులు రూపొందించిన టిఎల్‌ఎంను తిలకించి విద్యార్థుల ప్రతిభను చూసి జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సాంస్కృతిక,క్రీడా,సృజనాత్మక కార్యక్ర మాల్లోనూ చురుకుగా పాల్గొనాలని సూచించారు.విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంలో ఇలాంటి విద్యా వారోత్సవాలు కీలక పాత్ర పోషిస్తాయని భవిష్యత్ సమాజ నిర్మాణంలో విద్యార్థులే ప్రధాన శక్తిగా నిలుస్తారని అందుకే వారిలో నాయకత్వ లక్షణాలు,సామాజిక బాధ్యత,క్రమశిక్షణ పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం అనేక సంస్కరణలు అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. డిజిటల్ విద్య,స్మార్ట్ క్లాస్‌రూ మ్స్,మౌలిక వసతుల అభివృద్ధి,ఆంగ్ల మాధ్యమ బోధన వంటి చర్యల ద్వారా ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేస్తున్నామని చెప్పారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి వారిని ఉన్నత లక్ష్యాల దిశగా నడిపించాలని సూచించారు.

విద్యార్థుల సమగ్రాభివృద్ధి కోసం విద్యతో పాటు నైతిక విలువలు కూడా ఎంతో అవసరమని కలెక్టర్ అన్నారు. ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని స్పష్టంగా నిర్దేశించుకుని కృషి చేస్తే తప్పకుండా విజయం సాధించగలడని ప్రోత్సహించారు.గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా ఉన్నత స్థాయికి ఎదగగల సామర్థ్యం కలిగి ఉన్నారని వారికి సరైన మార్గదర్శకత్వం లభిస్తే దేశానికి ఆదర్శంగా నిలుస్తారని అన్నారు.విద్యా వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసర చన,చిత్రలేఖనం,క్విజ్,సైన్స్ ప్రదర్శ నలు ,క్రీడా పోటీలు,సాంస్కృతిక పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్ ప్రశంసాపత్రాలు,మెడల్స్,బహుమతులు అందజేశారు. బహుమతులు అందుకున్న విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్,నోడల్ అధికారి కురుమయ్య,సెక్టోరియల్ అధికారులు కిరణ్ కుమార్,నూరుద్దీన్,వెంకటయ్య మురళీధర్ రెడ్డి శోభారాణి,షర్ఫుద్దీన్,ఎస్ జి ఎఫ్ కార్యదర్శి నాగేశ్వర్ రావు,వివిధ మండలాల విద్యాధికారులు ,ప్రధానో పాధ్యా యులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు మరియు ఇతర అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతనంగా బీఎస్సీ ఫిషరీస్ కోర్సు మంజూరు
## ప్రిన్సిపాల్ మదన్ మోహన్




**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో,మే16 :**నాగర్‌కర్నూల్ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ ఫిషరీస్ కోర్సు నూతనంగా మంజూరు చేయబడిందని కళాశాల ప్రిన్సిపాల్ మదన్మోహన్ తెలిపారు. జిల్లాలో కోర్సు మొదటి సారిగా ప్రారంభం కావడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు.ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియ రెండవ విడత శుక్రవారం నుంచి ప్రారంభమైందని విద్యార్థులు ఇంటర్ పూర్తి చేసిన వారు ఐూూ వెబ్‌సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని అడ్మిషన్ పొందవచ్చని తెలిపారు.ఇక కళాశాలలో బీఎస్సీ లైఫ్ సైన్సెస్ మరియు డైరీ టెక్నాలజీ కోర్సులతో పాటు వీూజ,వీూజూ కోర్సులు కూడా అందుబాటులో ఉన్నాయని విద్యార్థులు ఈ అవకాశాలను వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ మదన్ మోహన్ కోరారు.

## వేసవిలో రోజూ కొబ్బరి నీళ్లను తాగడం వల్ల ఎన్నో లాభాలు.. ఒక నెల రోజుల పాటు ట్రై చేయండి..



కొబ్బరి నీళ్లు వేసవిలో శరీరానికి చల్లదనాన్ని ఇచ్చే సహజ పానీయంగా చాలా మంది తాగుతుంటారు. రుచితోపాటు ఆరోగ్య ప్రయోజనాల కారణంగా కూడా ఇవి ప్రజాదరణ పొందాయి. అయితే రోజూ ఒక నెలపాటు కొబ్బరి నీళ్లు తాగితే శరీరంలో కొన్ని నెమ్మదిగా కనిపించే మార్పులు చోటు చేసుకుంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి ఒక్కసారిగా కనిపించకపోయినా, క్రమంగా శరీరానికి ఉపశమనం, సమతుల్యతను అందిస్తాయని అంటున్నారు. కొబ్బరి నీళ్లలో పొటాషియం, సోడియం, మెగ్నీషియం వంటి ఎలక్ట్రోలైట్లు సహజంగా ఉంటాయి. ఇవి శరీరంలో ద్రవాల సమతుల్యతను కాపాడటానికి సహాయపడతాయి. ముఖ్యంగా వేడి వాతావరణంలో రోజూ కొబ్బరి నీళ్లు తాగడం వల్ల శరీరం మరింత హైడ్రేటెడ్‌గా ఉండే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.గుండె ఆరోగ్యానికి మేలు..పొటాషియం సమృద్ధిగా ఉండటం వల్ల కండరాల పనితీరు, నరాల సంకేతాలు, గుండె ఆరోగ్యానికి కూడా మేలు కలుగుతుందని చెబుతున్నారు. శరీరంలో పొటాషియం లోపం ఉన్నవారికి ఇది సహజమైన మద్దతు అందిస్తుందని పేర్కొంటున్నారు. కొబ్బరి నీళ్లు తేలికగా జీర్ణమవుతాయి. కొంతమంది రోజూ తాగడం వల్ల కడుపు ఉబ్బరం లేదా భోజనం తరువాత భారంగా అనిపించడం తగ్గినట్టు గమనించవచ్చని నిపుణులు అంటున్నారు. ఇది ఆమ్లత్వం తక్కువగా ఉండటం వల్ల జీర్ణవ్యవస్థపై ఒత్తిడి తగ్గించడంలో సహాయపడుతుందని చెబుతున్నారు. చక్కెర పానీయాలతో పోలిస్తే కొబ్బరి నీళ్లలో సహజ చక్కెర తక్కువగా ఉంటుంది. అందువల్ల శరీరానికి తేలికపాటి శక్తిని అందిస్తూ, ఒక్కసారిగా షుగర్ పెరగకుండా సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల మధ్యాహ్న సమయంలో అలసట తగ్గి శరీరం కొంత ఉత్సాహంగా అనిపించే అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు.చర్మ సంరక్షణకు..తగినంత హైడ్రేషన్ వల్ల చర్మంపై కూడా ప్రభావం కనిపిస్తుంది. కొబ్బరి నీళ్లు శరీరానికి ద్రవాలను అందించడం ద్వారా చర్మం మసకబారినట్టు కనిపించడం తగ్గించి కొంత తేమగా కనిపించేందుకు సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. కొబ్బరి నీళ్లు పండ్ల రసాలతో పోలిస్తే తక్కువ చక్కెర కలిగి ఉన్నప్పటికీ, పూర్తిగా షుగర్ లేనివి కావని వైద్యులు గుర్తు చేస్తున్నారు. సాధారణ పరిమితిలో రోజుకు ఒకసారి తాగడం ఆరోగ్యవంతులలో రక్తంలో చక్కెర స్థాయిలను పెద్దగా ప్రభావితం చేయకపోవచ్చని చెబుతున్నారు. అయితే మధుమేహం ఉన్నవారు పరిమాణాన్ని నియంత్రించడం మంచిదని సూచిస్తున్నారు. అయితే ప్రతి ఒక్కరికీ ఒకే విధమైన ఫలితాలు కనిపించకపోవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొందరికి అధికంగా తాగితే పొటాషియం ఎక్కువై అంటున్నారు.

## నాలుకపై కనిపించే రంగు, మచ్చలను బట్టి ఎలాంటి వ్యాధులు ఉన్నాయో ఇలా చెప్పవచ్చు



మన శరీరంలో ఏదైనా సమస్య ప్రారంభమైతే ముందుగా కొన్ని చిన్న సంకేతాల రూపంలో కనిపిస్తుంది. ఇలా సంకేతాలను చూపించే వాటిలో నాలుక కూడా ఒక ముఖ్యమైన సూచికగా పనిచేస్తుందని నిపుణులు చెబుతు న్నారు. నాలుక రంగు, పైపొర, ఆకారం, మచ్చలు వంటి మార్పులు శరీర ఆరోగ్య పరిస్థితిపై సంకేతాలు ఇవ్వగలవని వైద్యులు సూచిస్తున్నారు. సాధారణంగా నిర్లక్ష్యం చేసే ఈ మార్పులు కొన్నిసార్లు పోషకాహార లోపాలు లేదా ఇతర ఆరోగ్య సమస్యలకు సూచన కావచ్చని చెబుతున్నారు. ఆరోగ్యకరమైన నాలుక సాధారణంగా లేత గులాబీ రంగులో ఉంటుంది. ఇది సరైన పోషకాహారం, తగినంత నీరు తీసుకోవడం, మంచి నోటి పరిశుభ్రతను సూచిస్తుంది. పలుచని తెల్లటి పొర ఉండటం సహజమని నిపుణులు చెబుతున్నారు.ఐరన్, విటమిన్ బి12 లోపం ఉంటే..నాలుక చాలా పలుచగా లేదా తెల్లగా కనిపిస్తే అది ఐరన్ లోపం, విటమిన్ బి12 కొరత లేదా రక్తహీనతకు సంకేతం కావచ్చు. కొన్నిసార్లు దీంర్ఘకాలిక అలసట లేదా శరీరంలో శక్తి లోపాన్ని కూడా ఇది సూచిస్తుందని చెబుతున్నారు. నాలుకపై మందమైన తెల్లని పొర కనిపిస్తే అది నోటి పరిశుభ్రత సరిగా లేకపోవడం, డీహైడ్రేషన్, ధూమపానం వంటి కారణాలతో అయ్యే అవకాశాలు ఉంటాయి. అలాగే ఫంగల్ ఇన్ఫెక్షన్, ఐరన్ లేదా విటమిన్ బి12 లోపం వంటి సమస్యలకు కూడా ఇది సంకేతం కావచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. నాలుకపై పసుపు రంగు పొర కనిపించడం సాధారణంగా మృత కణాలు, బ్యాక్టీరియా లేదా జరుగుతుంది.

# పరిసరాల పరిశుభ్రతతోనే డెంగ్యూ వ్యాధి నివారణ సాధ్యం

**- దోమలను నివారిద్దాం డెంగీ ని అంతం చేద్దాం.**
**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డి ఎం హెచ్ ఓ డాక్టర్ తుకారం రాథోడ్,**





**కొత్తగూడెం, మే 16 :** మే 16 వ తారీకు ప్రపంచ డెంగీ దినోత్సవం సందర్భంగా జిల్లా మలేరియా నివా రణ అధికారి డాక్టర్ రామదాస్ ఆధ్వర్యంలో స్థానిక సులా నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బందితో అవగాహన ర్యాలీ, మాన వహారం మరియు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకా రం రాథోడ్ హాజరయ్యి ప్రజలకు సిబ్బందికి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ తుకారం రాథోడ్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కువ మానవ మరణాలు అత్యంత చిన్న కీటకమైన దోమకాటు ద్వారా సంభవిస్తున్నాయని ఇది అత్యంత బాధాకరమైన విషయమని,

ఇంటి పరిసరాలలో ఎటువంటి నీటి నిల్వలు లేకుండా చేసుకుని ప్రతి మంగళవారం శుక్రవారం డ్రైడే విధిగా పాటిస్తూ దోమ పుట్టకుండా దోమ కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరి మీద ఉందని గ్రామాల్లోని డ్రైనేజీల్లో మోరీల్లో ప్రజలు నిర్లక్ష్యంగా చెత్తాచెదారం వేయడం ద్వారా మురుగునీరు సక్రమంగా ప్రవహించకుండా నీటి నిల్వలు పేరు కొనిపోయి దోమలు విపరీతంగా పెరుగుతున్నాయని మురుగునీరు ప్రవహించే కాలువల్లో మోరీలో చెత్త వేయడం ప్రజా ఆరోగ్య రక్షణ చట్టంలో నేరపూరితమైన చర్య అని దయచేసి ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు అలాగే నీటి ట్యాంకులు డబ్బాలు మూతలతో మూసి ఉంచాలని, రాత్రి పూట దోమతెరలు వినియోగించాలని, గృహాలకు దోమ జాలీలు అమర్చుకోవాలని, నిండుగా బట్టలు ధరించాలని దోమల నివారణ కోసం అన్ని రకాల చిట్కాలు చేయడం ద్వారా దోమకాటు ద్వారా వచ్చే డెంగీ,మలేరియా, బోధకాలు మెదడు వాపు వంటి వ్యాధుల బారిన పడకుండా ఉండొచ్చని డెంగ్యూ లక్షణాలైనా విపరీతమైన జ్వరం, తలనొప్పి,చలి, వణుకు, ఒళ్లు నొప్పులు, వాంతులు, అలసట ఉంటే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకొని తగిన చికిత్స తీసుకోవాలని కోరారు మన సంకల్పం - డెంగీ రహిత భారత్ అని, మన చర్యలు, మన రక్షణ ఆరోగ్యకరమైన కుటుంబం - సురక్షితమైన సమాజం అని, డెంగీ రాకుండా ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని డెంగీ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని కోరారు కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ కంచర్ల వెంకటేశ్, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ కుమారస్వామి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, సీసీ రాంప్రసాద్,డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ గన్య పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ , సభ్ యూనిట్ ఆఫీసర్ జాబిశెట్టి శ్రీనివాస్ సూపర్వైజర్లు గుజ్జా విజయ కౌసల్య సింగ్, నాగుబండి వెంకటేశ్వర్లు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు హారిక ధరణి రుక్సానా, ల్యాబ్ టెక్నీషియన్ రమేష్, ఫార్మసీ ఆఫీసర్ కిరణ్ కుమారి, దనసరి రాంబాబు ఏఎన్‌ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో రోజూ కొబ్బరి నీళ్లను తాగడం వల్ల ఎన్నో లాభాలు.. ఒక నెల రోజుల పాటు ట్రై చేయండి..



కొబ్బరి నీళ్లు వేసవిలో శరీరానికి చల్లదనాన్ని ఇచ్చే సహజ పానీయంగా చాలా మంది తాగుతుంటారు. రుచితోపాటు ఆరోగ్య ప్రయోజనాల కారణంగా కూడా ఇవి ప్రజాదరణ పొందాయి. అయితే రోజూ ఒక నెలపాటు కొబ్బరి నీళ్లు తాగితే శరీరంలో కొన్ని నెమ్మదిగా కనిపించే మార్పులు చోటు చేసుకుంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి ఒక్కసారిగా కనిపించకపోయినా, క్రమంగా శరీరానికి ఉపశమనం, సమతుల్యతను అందిస్తాయని అంటున్నారు. కొబ్బరి నీళ్లలో పొటాషియం, సోడియం, మెగ్నీషియం వంటి ఎలక్ట్రోలైట్లు సహజంగా ఉంటాయి. ఇవి శరీరంలో ద్రవాల సమతుల్యతను కాపాడటానికి సహాయపడతాయి. ముఖ్యంగా వేడి వాతావరణంలో రోజూ కొబ్బరి నీళ్లు తాగడం వల్ల శరీరం మరింత హైడ్రేటెడ్‌గా ఉండే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.గుండె ఆరోగ్యానికి మేలు..పొటాషియం సమృద్ధిగా ఉండటం వల్ల కండరాల పనితీరు, నరాల సంకేతాలు, గుండె ఆరోగ్యానికి కూడా మేలు కలుగుతుందని చెబుతున్నారు. శరీరంలో పొటాషియం లోపం ఉన్నవారికి ఇది సహజమైన మద్దతు అందిస్తుందని పేర్కొంటున్నారు. కొబ్బరి నీళ్లు తేలికగా జీర్ణమవుతాయి. కొంతమంది రోజూ తాగడం వల్ల కడుపు ఉబ్బరం లేదా భోజనం తరువాత భారంగా అనిపించడం తగ్గినట్టు గమనించవచ్చని నిపుణులు అంటున్నారు. ఇది ఆమ్లత్వం తక్కువగా ఉండటం వల్ల జీర్ణవ్యవస్థపై ఒత్తిడి తగ్గించడంలో సహాయపడుతుందని చెబుతున్నారు. చక్కెర పానీయాలతో పోలిస్తే కొబ్బరి నీళ్లలో సహజ చక్కెర తక్కువగా ఉంటుంది. అందువల్ల శరీరానికి తేలికపాటి శక్తిని అందిస్తూ, ఒక్కసారిగా షుగర్ పెరగకుండా సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల మధ్యాహ్న సమయంలో అలసట తగ్గి శరీరం కొంత ఉత్సాహంగా అనిపించే అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు.చర్మ సంరక్షణకు..తగినంత హైడ్రేషన్ వల్ల చర్మంపై కూడా ప్రభావం కనిపిస్తుంది. కొబ్బరి నీళ్లు శరీరానికి ద్రవాలను అందించడం ద్వారా చర్మం మసకబారినట్టు కనిపించడం తగ్గించి కొంత తేమగా కనిపించేందుకు సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. కొబ్బరి నీళ్లు పండ్ల రసాలతో పోలిస్తే తక్కువ చక్కెర కలిగి ఉన్నప్పటికీ, పూర్తిగా షుగర్ లేనివి కావని వైద్యులు గుర్తు చేస్తున్నారు. సాధారణ పరిమితిలో రోజుకు ఒకసారి తాగడం ఆరోగ్యవంతులలో రక్తంలో చక్కెర స్థాయిలను పెద్దగా ప్రభావితం చేయకపోవచ్చని చెబుతున్నారు. అయితే మధుమేహం ఉన్నవారు పరిమాణాన్ని నియంత్రించడం మంచిదని సూచిస్తున్నారు. అయితే ప్రతి ఒక్కరికీ ఒకే విధమైన ఫలితాలు కనిపించకపోవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొందరికి అధికంగా తాగితే పొటాషియం ఎక్కువై కడుపు ఉబ్బరం లేదా అసౌకర్యం కలిగే అవకాశాలు ఉంటాయని అంటున్నారు. ముఖ్యంగా కిడ్నీ సమస్యలు ఉన్నవారు జాగ్రత్తగా తీసుకోవాలని సూచిస్తున్నారు. రోజూ కొబ్బరి నీళ్లు తాగడం వల్ల అద్భుత మార్పులు జరగకపోయినా, శరీరం తేలికగా, తాజాగా, సమతుల్యంగా అనిపిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

## నిద్ర రావడం లేదని రాత్రి పూట మెలటోనిన్ సప్లిమెంట్లను వాడుతున్నారా..? అయితే జాగ్రత్త..!

ఆధునిక జీవనశైలి కారణంగా నిద్ర సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఒత్తిడి, ఎక్కువ సేపు మొబైల్, స్క్రీన్‌ల వినియోగం, రాత్రివేళల్లో కృత్రిమ వెలుతురు వంటి కారణాలతో చాలా మంది నిద్రలేమితో బాధపడుతున్నారు. ఈ పరిస్థితుల్లో త్వరగా నిద్ర పట్టేందుకు మెలటోనిన్ సప్లిమెంట్ల వినియోగం విపరీతంగా పెరిగింది. అయితే వీటిని ఎక్కువకాలం వాడటం ఆరోగ్యానికి హానికరమవుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మెలటోనిన్ అనేది మన శరీరంలో సహజంగా ఉత్పత్తి అయ్యే హార్మోన్. ఇది నిద్ర–మెలకువ చక్రాన్ని నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. మెలటోనిన్ సప్లిమెంట్లు ఈ సహజ హార్మోన్‌లా పనిచేసి శరీరానికి విశ్రాంతి సమయం వచ్చిందని సంకేతం ఇస్తాయి. దీంతో త్వరగా నిద్ర పట్టేందుకు, నిద్ర నాణ్యత మెరుగుపడేందుకు సహాయపడతాయి.సహజ నిద్ర చక్రం దెబ్బతినే ప్రమాదం..అయితే నిద్ర సమస్యలు ఎక్కువ కావడంతో చాలామంది మెలటోనిన్‌ను అధికంగా లేదా నిరంతరం వినియోగించడం ప్రారంభిస్తున్నారని నిపుణులు చెబుతున్నారు. దీర్ఘకాలంగా వాడితే శరీరంలోని సహజ నిద్ర చక్రం దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. మెలటోనిన్‌ను ఎక్కువకాలం వాడటం వల్ల పగటి సమయంలో మత్తుగా ఉండటం, తలనొప్పి, తల తిరగడం, మెదడు మందగించినట్టుగా అనిపించడం వంటి సమస్యలు రావచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. కొంతమందిలో అలసట,ఏకాగ్రత లోపం కూడా కనిపిస్తాయి. అధిక మోతాదులో లేదా దీర్ఘకాలంగా మెలటోనిన్ వాడితే శరీరంలో సహజంగా మెలటోనిన్ ఉత్పత్తి తగ్గే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ఫలితంగా సప్లిమెంట్లు ఆపిన తరువాత సహజంగా నిద్రపోవడం మరింత కష్టమయ్యే ప్రమాదం ఉంటుంది. అలాగే నిద్ర సమయం పెరిగినా, నిద్ర నాణ్యత తగ్గిపోతుందని చెబుతున్నారు.తాత్కాలిక పరిష్కారం మాత్రమే..మెలటోనిన్‌ను తాత్కాలిక పరిష్కారంగా మాత్రమే ఉపయోగించాలని నిపుణులు సూచిస్తున్నారు. సాధారణంగా 2 నుంచి 6 వారాల మధ్య మాత్రమే వాడటం మంచిదని పేర్కొంటున్నారు. నిద్ర సమస్యలు తగ్గిన తరువాత వీటిని ఆపేయాలని సూచిస్తున్నారు. మెలటోనిన్ తీసుకున్న తరువాత మత్తు ఎక్కువగా ఉండటం, అలసట, విచిత్రమైన కలలు రావడం లేదా ఎలాంటి ప్రయోజనం కనిపించకపోవడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వినియోగం నిలిపివేయాలని నిపుణులు చెబుతున్నారు. నిద్రలేమికి కారణమయ్యే ఒత్తిడి, ఆందోళన, చెడు నిద్ర అలవాట్లు వంటి మూల కారణాలను కూడా పరిష్కరించడం అవసరమని వైద్యులు సూచిస్తున్నారు.

ఎక్కువకాలంగా మెలటోనిన్ వాడుతున్నవారు ఒక్కసారిగా ఆపకుండా మోతాదును క్రమంగా తగ్గించడం మంచిదని చెబుతున్నారు. మెలటోనిన్‌ను వాడేటప్పుడు తక్కువ మోతాదుతో ప్రారంభించి, నిద్రకు అరగంట నుంచి గంట ముందు తీసుకోవడం ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు. నిద్ర సమస్యలు కొనసాగితే స్వయంగా మందులు వాడకుండా వైద్యులను సంప్రదించడం అవసరమని హెచ్చరిస్తున్నారు.

## 800 ఏళ్ల నాటి వ్యాయామం, బీపీని తగ్గించే పురాతన రహస్యం!

నిశ్శబ్ద శత్రువుగా పిలువబడే అధిక రక్తపోటు (హైపర్ టెన్షన్) గుండె జబ్బులు, స్ట్రోక్‌లకు ప్రధాన కారణం. దీనిని నియంత్రించడానికి జిమ్ములు, కఠినమైన వర్కౌట్లు చేయలేక ఇబ్బంది పడే వారికి 'బడువాన్‌జిన్' అనే సాంప్రదాయ చైనీస్ వ్యాయామం గొప్ప ప్రత్యామ్నాయంగా నిలుస్తోంది. 800 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ సున్నితమైన కదలికల ప్రక్రియ, రక్తపోటును తగ్గించడంలో మొదటి శ్రేణి మందులకు దాదాపు సమానంగా పనిచేస్తుందని శాస్త్రవేత్తలు గుర్తించారు.చైనీస్ సంస్కృతిలో శతాబ్దాలుగా భాగమైన ఈ వ్యాయామంలో కేవలం ఎనిమిది సరళమైన కదలికలు ఉంటాయి. ఇందులో శారీరక కదలికలతో పాటు శ్వాస నియంత్రణ, ధ్యానం మిళితమై ఉంటాయి. ఎటువంటి ఖరీదైన పరికరాలు అవసరం లేకుండా, కేవలం 10 నుండి 15 నిమిషాల పాటు ఎక్కడైనా చేయగలిగే ఈ పద్ధతి వశ్యతను, మానసిక ప్రశాంతతను పెంచుతుంది.నిరూపితమైన ఫలితాలు చైనాలోని నేషనల్ సెంటర్ ఫర్ కార్డియోవాస్కులర్ డిసీజెస్ ఒక ఏడాది పాటు నిర్వహించిన క్లినికల్ ట్రయల్స్ ఫలితాలను 'జర్నల్ ఆఫ్ ది అమెరికన్ కాలేజ్ ఆఫ్ కార్డియాలజీ' ప్రచురించింది. 40 ఏళ్లు పైబడిన 216 మంది హైపర్‌టెన్షన్ రోగులను మూడు బృందాలుగా విభజించారు. వారానికి ఐదు రోజులు బడువాన్‌జిన్ చేసిన వారిలో మూడు నెలలకే సిస్టోలిక్ రక్తపోటులో స్పష్టమైన తగ్గుదల కనిపించింది. ఏడాది తర్వాత వారి రక్తపోటు సగటున 5 ఎంఎం ఎస్త్ర తగ్గింది. ఇది సాధారణంగా బీపీ మందులు వాడినప్పుడు కనిపించే ఫలితానికి సమానం కావడం విశేషం.నడక కంటే మెరుగైనదా?సాధారణంగా వైద్యులు వేగవంతమైన నడక (Brisk Walking) చేయమని సలహా ఇస్తారు. అయితే ఈ అధ్యయనంలో వేగంగా నడిచే వారితో పోలిస్తే, బడువాన్‌జిన్ అభ్యసించే వారిలో రక్తపోటు మరింత సమర్థవంతంగా నియంత్రణలో ఉన్నట్లు పరిశోధకులు కనుగొన్నారు. కఠినమైన వ్యాయామాలు చేయలేని వృద్ధులకు మరియు దీర్ఘకాలిక రోగులకు ఇది అత్యంత సురక్షితమైన మార్గమని బీజింగ్‌కు చెందిన డాక్టర్ జింగ్ లీ పేర్కొన్నారు.ఆధునిక వైద్యుల ప్రశంసలు యేల్ స్కూల్ ఆఫ్ మెడిసిన్ ప్రొఫెసర్ హార్లన్ క్రుమ్‌హోల్జ్ ఈ పరిశోధనను ప్రశంసించారు. "పురాతన పద్ధతులకు ఆధునిక విజ్ఞానం తోడైతే లభించే అద్భుత ఫలితాలకు ఇది నిదర్శనం. మందుల ఖర్చులు మరియు దుష్ప్రభావాలు) లేకుండా గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఇది సులువైన మార్గం"అని ఆయన అభివర్ణించారు. మారిన జీవనశైలిలో ఒత్తిడిని తగ్గించుకుంటూ, గుండెను పదిలంగా ఉంచుకోవాలనుకునే వారికి ఈ 'బడువాన్‌జిన్' ఒక సహజమైన మరియు శక్తివంతమైన ఆయుధంగా మారుతోంది

# మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సమన్వయ కమిటీల ఏర్పాటు

**మహేశ్వరం ప్రతినిధి :** మహేశ్వరం నియోజకవర్గంలోని జిల్లెలగూడ సామ యాదిరెడ్డి గార్డెన్లో ఈరోజు బిఆర్ఎస్ పార్టీకి చెందిన మండలాల వారీ సమన్వయ కమిటీలను,మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఏర్పాటు చేశారు.రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ కమిటీలను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించడం, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, అలాగే ఎస్ఐఆర్ వంటి అంశాలపై సమర్థవంతమైన సమన్వయం సాధించేందుకు ప్రత్యేక కమిటీలను రూపొందించినట్లు పేర్కొన్నారు.రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని, గ్రామ స్థాయి నుంచి డివిజన్ స్థాయి వరకు నాయకులు



సమిష్టిగా ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ గ్రంథాలయ చైర్మన్




ఐచితం శ్రీధర్, మాజీ కార్పొరేటర్లు, సమన్వయ కమిటీ సభ్యులు, వివిధ మండలాల పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# జగిత్యాల కు కేటాయించిన కేంద్రీయ విద్యాలయానికి, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ లకు స్థలం కేటాయింపు జి.వో. జారీ అయింది.....

### ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు. జగిత్యాల జిల్లా మరియు నియోజకవర్గ ప్రజలకు శుభవార్త...

**జగిత్యాల** జిల్లా చల్గల్ కు మంజూరైన కేంద్రీయ విద్యాలయనికి 2 ఎకరాల స్థలం,మరియు గౌరవ ముఖ్యమంత్రి గారు జిల్లా కు మంజూరు చేసిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ కోసం 10 ఎకరాల స్థలం కేటాయించడం జరిగింది., స్థలం కేటాయింపునకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి,జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారికి జిల్లా మరియు జగిత్యాల నియోజకవర్గ ప్రజల పక్షాన హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు.చల్గల్ లో ఉన్న వాలంతరి అనేది అటానమస్ సంస్థ అని రైతుల కోసం ఏర్పాటు చేసింది అని, నేషనల్ హై వేకు దగ్గరగా ఉన్న చాలా విలువైన స్థలాన్ని కేటాయించడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తెలంగాణ రాష్ట్రంలో 65 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు కాగా ,జగిత్యాలకు సైతం మంజూరు చేయాలని కోరగా రెండవ దశలో



GOVERNMENT OF TELANGANA
IRRIGATION & CAD (LA) DEPARTMENT

Memo No.9901/LA/A2/2025 Dated:16-05-2026

Sub:- I&CAD Department – LA- Jagtial District - Request for Sanction of land from WALAMTARI land in Chelgal(V), Jagtial District for establishment of educational institutions – permission accorded - Regarding.

Ref:- 1) From the District Collector, Jagtial, Lr.No.E1/960/2024, Dt.22.12.2025
2) From the District Collector, Jagtial, Lr.No.E1/532/2022, Dt.10.02.2025 & 22.12.2025.
3) From Sri Adluri Lakshman Kumar, Hon'ble Minister for SCD, Tribal Welfare & Empowerment of PwDs, Senior Citizens and Transgender persons, Govt. of Telangana, Lr.No. 104/M(SC, ST &EPsDs)/2026, dated:23.04.2026 and 04.05.2026.

x-x-x-x

In the references 1st cited, District Collector, Jagtial has represented that there is a need for establishment of Kendriya Vidyalaya School in Jagtial District to encourage the students and their parents for their studies and requested to allot land belonging to PDDF Chelgal, Irrigation Department for construction of the Kendriya Vidyalaya. In the reference 2nd cited, he has further informed that Government have issued directions to identify suitable land for construction of Young India Integrated Residential School Complex, in Jagtial District and requested for allotment of 25 Acres of land belonging to PDDF Chelgal, Irrigation Department

2. Further, Honble Minister for SC,ST &EPwDs while forwarding representation of Hon'ble MLA, Jagital has requested to allocate available land from the WALAMTARI at Chelgal(V), Jagtial (M&D) for establishment of important public institutions in Jagtial District for the benefit students, youth and the local community, particularly SC/ST and other marginalized sections in the region.

3. After careful examination of the request and earlier orders of Government in the matter, hereby accord consent to allot 12 Acres of land at PDDF Chelgal, as detailed below for establishment of educational institutions in terms of the orders prescribed in G.O.Ms.No.571, Revenue (Assignment.I) Department dated 14.09.2012 & operational guidelines of CCLA's Ref.No.B1/457/2011, dated 08.02.2013 on Government Land Allotment Policy .

(i) 10 acres of land for establishment of Young India Integrated Residential School Complex.
(ii) 2 acres of land for establishment of Kendriya Vidyalaya.

4. The Engineer-in-Chief(General), I&CAD Department, the DG, WALAMTARI and the District Collector, Jagtial are further informed that, the land is to be utilized only for the purpose for which it is allotted, if the land is proposed to be utilized for any other purpose, the District Collector, shall take prior permission of the Irrigation Department, failing which the land shall be taken over by the DG, WALAMTARI and inform Government.

5. The Engineer-in-Chief(General), I&CAD Department, District Collector, Jagital and DG, WALAMTARI shall take further necessary action in the matter identify the exact location, prepare subdivision record and send proposals in complete shape for further necessary action.

E. SRIDHAR
SECRETARY TO GOVERNMENT

To
The Engineer-in-Chief(General), I&CAD Department.
The District Collector, Jagital.
The DG, WALAMTARI
Copy to: The School Education Department.

// FORWARDED :: BY ORDER //

SECTION OFFICER

8 మంజూరు చేస్తే జగిత్యాల కు సైతం మంజూరు చేయటం జరిగింది అని అన్నారు.బీజేపీ నాయకులు కావాలని కేంద్రీయ విద్యాలయం స్థలం ను రాజకీయం గా వాడుకోవాలని చూస్తున్నారు.., విద్య సంస్థల స్థలాల విషయం లో వేరే చోట్ల ప్రజలకు అందుబాటులో స్థలాలను గుర్తించడం జరిగింది.
నాకు చల్గల్ లో ఏర్పాటు చేయాలని మొదటి నుండి చిత్తశుద్ధి తో ఉన్న. నేషనల్ హై వే కు దగ్గర లో ఉంది., నేడు 12 ఎకరాల విలువైన స్థలాన్ని కేటాయించడం జరిగింది.జి వో కూడా రావడం జరిగింది.బీజేపీ నాయకులు వారి భాష యాస ను ప్రజలు గమనిస్తున్నారు.నేను అలా మాట్లాడదలచుకోలేదు.. జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కోసమే నా తాపత్రయం, ప్రత్యేక చొరవ తీసుకుని కేంద్రీయ విద్యాలయం సంస్థ కు జిల్లా కలెక్టర్ గారితో లెటర్ కూడా ఇప్పిస్తా వారికి స్థలం పొజిషన్ ఇస్తారు అని అన్నారు., 10 ఎకరాలు ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం యం డీ గణపతి రెడ్డి గారికి కూడా స్థలం పొజిషన్ ఇస్తాం..పాఠశాలల ఆట స్థలం కోసం అవసరమైన స్థలాన్ని కేటాయించడానికి తన వంతుగా కృషి చేస్తామని అన్నారు
విద్య సంస్థల విషయం లో అన్ని రాజకీయ పార్టీలు రాజకీయ కోణంలో చూడవద్దని,విద్యార్థుల కు నాణ్యమైన విద్య అందించే విధంగా ఆలోచన చేయాలని సూచించారు.

# జగిత్యాలలో ఉద్రిక్తత

- కేంద్రీయ విద్యాలయం కోసం పోరాటం
- బీజేపీ ఆందోళనతో ఉద్రిక్తంగా మారిన తహసీల్ చౌరస్తా
- మహిళా నాయకురాలు డాక్టర్ భోగ శ్రావణిని ఈడ్చికెళ్లిన పోలీసులు
- బీజేపీ కార్యకర్తల్లో ఆగ్రహం

**జగిత్యాల :** జగిత్యాల జిల్లా కేంద్రంలో శనివారం రాజకీయ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కేంద్రీయ విద్యాలయానికి స్థలం కేటాయించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు చేపట్టిన ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. ఈ నెల 18న నిర్వహించనున్న ఎంపీ ధర్మపురి అరవింద్ ధర్మదీక్షకు పోలీసులు అనుమతులు నిరాకరించడంతో బీజేపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి.ఈ నేపథ్యంలో జగిత్యాల తహసీల్ చౌరస్తా వద్ద బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ భోగ శ్రావణి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. "జగిత్యాల విద్యార్థుల భవిష్యత్తు కోసం కేంద్రీయ విద్యాలయం అవసరం" అంటూ బీజేపీ కార్యకర్తలు నినాదాలు చేశారు. ప్రభుత్వం కావాలనే కేంద్రీయ విద్యాలయ ఏర్పాటును అడ్డుకుంటోందని ఆరోపించారు.ఆందోళన తీవ్రరూపం దాల్చడంతో పోలీసులు భారీగా మోహరించి నిరసనకారులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో డాక్టర్ భోగ శ్రావణితో పాటు పలువురు బీజేపీ కార్యకర్తలను పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకుని ఈడ్చికెళ్లారు. మహిళా నాయకురాలు అని కూడా చూడకుండా పోలీసులు వ్యవహరించారంటూ బీజేపీ శ్రేణులు మండిపడ్డాయి.పోలీసులు ఈడ్చికెళ్లే సమయంలో జరిగిన






తోపులాటలో డాక్టర్ భోగ శ్రావణికి స్వల్ప గాయాలు అయినట్లు సమాచారం. ఆమెను అదుపులోకి తీసుకెళ్తున్న దృశ్యాలు అక్కడ ఉద్రిక్తతను మరింత పెంచాయి. తమ నాయకురాలిపై పోలీసులు దురుసుగా ప్రవర్తించారని కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు.



అనంతరం డాక్టర్ భోగ శ్రావణితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్కడ కూడా బీజేపీ కార్యకర్తలు ఆందోళన కొనసాగిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేంద్రీయ విద్యాలయానికి స్థలం కేటాయించే వరకు పోరాటం ఆపబోమని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ భోగ శ్రావణి మాట్లాడుతూ, "జగిత్యాల యువతకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో మేము పోరాటం చేస్తున్నాం. ధర్మదీక్షకు అనుమతి ఇవ్వకుండా ప్రజాస్వామ్య హక్కులను ప్రభుత్వం కాలరాస్తోంది. పోలీసులు బలప్రయోగంతో ఉద్యమాన్ని అణచివేయాలని చూస్తున్నారు. అయినా మా పోరాటం ఆగదు" అని హెచ్చరించారు.జగిత్యాలలో చోటుచేసుకున్న ఈ ఘటనతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. కేంద్రీయ విద్యాలయం అంశం జిల్లాలో ప్రధాన రాజకీయ చర్చగా మారింది.

# ఆదివాసులకు మెరుగైన విద్య వైద్యం అందించాలి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామచందర్

**తిర్యాణి:** గిరిజన తెగల అభిప్రాయాలు తెలుసుకుని సమస్యల పరిష్కారానికి ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ మంద మకరందం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిర్యాణి మండలం నుంచి ముఖ్యఅతిథిగా ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పర్ధాన్ పురోహిత్ సంఘ సభ్యులు తిర్యాణి మండలానికి చెందిన నైతం రామచందర్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో గోండు, కోలాం, ప్రధాన్, థోటి, నాయక్‌పోడ్, అంధ్, మన్నెవార్, లంబాడీ, కొండారెడ్డి తెగల ప్రతినిధులు పాల్గొన్నారు. 1/70 చట్టం కఠిన అమలు, పోడు భూములకు పట్టాలు, ఆశ్రమ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం, వ్యవసాయానికి సబ్సిడీపై రుణాలు కల్పించాలని పిఓని మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామచందర్ కోరినట్లు తెలిపారు.గిరిజన హక్కుల పరిరక్షణ, చట్టాల అమలు, సంక్షేమ పథకాల సక్రమ అందజేతకు ప్రాధాన్యం ఇస్తామని,ప్రతి సమస్యను రికార్డు చేసి కార్యాచరణ రూపొందిస్తాం అని పీవో హామీ ఇచ్చారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల ఆదివాసి నాయకులు కూన సురేష్, ధర్ము శంకర్, సాగర్,తదితరులు పాల్గొన్నారు



# టీమిండియాలో భారీ మార్పులు..



2025 ఛాంపియన్స్ ట్రోఫీ ఘన విజయం తర్వాత భారత వన్డే జట్టు ప్రదర్శన గ్రాఫ్ ఒక్కసారిగా పడిపోయింది. ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో పరాజయం, ఆ తర్వాత పర్యటనకు వచ్చిన న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాభవం అభిమానులను తీవ్రంగా నిరాశపరిచాయి. ఈ నేపథ్యంలో అఫ్గానిస్తాన్‌తో జరిగే వన్డే సిరీస్ భారత్‌కు అత్యంత కీలకంగా మారింది. 2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని, సెలెక్టర్లు ఇప్పటి నుంచే జట్టును పునర్నిర్మించే పనిలో పడ్డారు. దీనిలో భాగంగానే దేశవాళీ క్రికెట్‌లో అద్భుతంగా రాణించిన యువ ఆటగాళ్లకు ఈ సిరీస్‌లో పెద్దపీట వేయబోతున్నట్లు సమాచారం. కర్ణాటకకు చెందిన ఎడమచేతి వాటం బ్యాటర్ దేవదత్ పడిక్కల్ గత కొంతకాలంగా సెలెక్టర్ల తలుపు తడుతూనే ఉన్నాడు. విజయ్ హజారే ట్రోఫీలో అతడు సృష్టించిన పరుగుల సునామీ చూస్తే ఎవరైనా ముక్కున వేలేసుకోవాల్సిందే. కేవలం తొమ్మిది మ్యాచ్‌ల్లోనే 90కి పైగా సగటుతో 725 పరుగులు సాధించి, టోర్నీలోనే రెండో అత్యధిక రన్ స్కోరర్‌గా నిలిచాడు. ఇందులో నాలుగు భారీ సెంచరీలు ఉండటం విశేషం. ప్రస్తుతం టీమిండియా రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ హ్యామ్‌స్ట్రింగ్ గాయంతో పూర్తిగా ఫిట్‌గా లేకపోవడంతో, అఫ్గాన్ సిరీస్‌లో శుభ్‌మన్ గిల్‌తో కలిసి పడిక్కల్ ఇన్నింగ్స్ ప్రారంభించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. భారత జట్టులోకి మరో వికెట్ కీపర్ బ్యాటర్‌ను తీసుకోవాలని యాజమాన్యం గట్టిగా భావిస్తోంది. ఈ రేసులో అందరికంటే ముందు వరుసలో ఉన్నాడు ఇషాన్ కిషన్. దేశవాళీ క్రికెట్‌లో పరుగుల వేట సాగించిన కిషన్, 2026 టీ20 ప్రపంచకప్ విజయంలోనూ కీలక పాత్ర పోషించాడు. మధ్య ఓవర్లలో స్పిన్నర్లపై విరుచుకుపడుతూ వేగంగా పరుగులు రాబట్టడంలో కిషన్ దిట్ట. కేఎల్ రాహుల్ మొదటి ఛాయిస్ కీపర్‌గా ఉన్నప్పటికీ, కిషన్ రూపంలో ఒక ఎడమచేతి వాటం దూకుడున్న బ్యాటర్ జట్టుకు అదనపు బలాన్ని ఇస్తాడనడంలో సందేహం లేదు. వన్డేల్లో 27 మ్యాచ్‌లాడి 42 సగటుతో ఒక డబుల్ సెంచరీతో సహా 933 పరుగులు చేసిన ఘనమైన రికార్డు ఇషాన్ సొంతం. ఐపీఎల్ 2026 కనుగొన్న అద్భుత వజ్రం ప్రిన్స్ యాదవ్. తన బుల్లెట్ లాంటి వేగంతో ప్రత్యర్థి బ్యాటర్లను బెంబేలెత్తించడం ఇతడి శైలి. ఈ సీజన్‌లో విరాట్ కోహ్లీని అవుట్ చేసిన తీరే ఇతడి నైపుణ్యానికి నిదర్శనం. కేవలం ఐపీఎల్‌లోనే కాకుండా విజయ్ హజారే ట్రోఫీలోనూ ప్రిన్స్ సత్తా చాటాడు. టోర్నీలో 18 వికెట్లతో టాప్-5 బౌలర్లలో ఒకడిగా నిలిచాడు. 2027 ప్రపంచకప్ దక్షిణాఫ్రికాలోని బౌన్సీ పిచ్‌లపై జరగనుంది. అలాంటి పిచ్‌లపై ప్రత్యర్థులను భయపెట్టే ఎక్స్‌ప్రెస్ పేసర్ భారత్‌కు ఎంతో అవసరం. ఆ లోటును భర్తీ చేయగల సత్తా ప్రిన్స్ యాదవ్‌కు ఉంది. అందుకే అతడిని వన్డే జట్టులోకి తీసుకురావాలని సెలెక్టర్లు భావిస్తున్నారు. అఫ్గానిస్తాన్‌తో జరిగే వన్డే సిరీస్ టీమిండియా భవిష్యత్తుకు దిక్సూచి లాంటిది. పాత తప్పులను సరిదిద్దుకుంటూ, యువ రక్తాన్ని జట్టులోకి ఆహ్వానించి కొత్త శకానికి నాంది పలకడానికి ఇది సరైన సమయం. దేవదత్ పడిక్కల్ క్లాస్ బ్యాటింగ్, ఇషాన్ కిషన్ మాస్ పవర్, ప్రిన్స్ యాదవ్ బుల్లెట్ వేగం తోడైతే భారత జట్టు వన్డేల్లో మళ్లీ నంబర్ వన్ స్థానాన్ని కైవసం చేసుకోవడం పెద్ద కష్టమేమీ కాదు. సెలెక్టర్ల సాహసోపేత నిర్ణయాలు ఎలాంటి ఫలితాలను ఇస్తాయో చూడాలి.


# రిషబ్ పంత్‌కు బీసీసీఐ బిగ్ షాక్!



సీఎస్కేతో జరిగిన కీలక మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ అద్భుత విజయాన్ని సాధించింది. లక్నో జట్టు గెలిచినా ఆ జట్టు కెప్టెన్ రిషబ్ పంత్ కు బీసీసీఐ బిగ్ షాక్ ఇచ్చింది. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు గానూ పంత్‌పై బీసీసీఐ క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. లక్నోలోని ఎకానా స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ రిషబ్ పంత్ కు రూ.12 లక్షల జరిమానా విధించింది. ఐపీఎల్ ప్రవర్తన నియమావళిలోని ఆర్టికల్ 2.22 ప్రకారం కనీస ఓవర్ రేట్ నిబంధనలను పాటించడంలో విఫలమైనందుకు రిషబ్ పంత్‌ను దోషిగా తేల్చారు. లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు ఈ సీజన్లో ఇది మొదటి తప్పిదం కావడంతో కేవలం కెప్టెన్‌కు మాత్రమే రూ. 12 లక్షల జరిమానాతో సరిపెట్టారు. ఒకవేళ ఇదే తప్పు మళ్లీ పునరావృతమైతే జరిమానా మొత్తం పెరగడంతో పాటు జట్టులోని మిగిలిన సభ్యులకు కూడా మ్యాచ్ ఫీజులో కోత పడే అవకాశం ఉంటుంది. ఈ సీజన్ ముగియడానికి మరో 15 రోజులు మాత్రమే ఉండటంతో మ్యాచ్‌ల తీవ్రత దృష్ట్యా బౌలింగ్ సమయాన్ని నియంత్రించడం కెప్టెన్లకు పెద్ద సవాలుగా మారింది. ఈ మ్యాచ్‌లో లక్నో జట్టు 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించడంపై కెప్టెన్ రిషబ్ పంత్ సంతోషం వ్యక్తం చేశాడు. మ్యాచ్ అనంతరం జరిగిన ప్రెజెంటేషన్‌లో రిషబ్ పంత్ మాట్లాడుతూ.. ఈ విజయం జట్టు నైతిక స్థైర్యాన్ని ఎంతగానో పెంచిందని అన్నాడు. ఈ సీజన్ ఎలా ముగిసినా సరే, లక్నో జట్టుగా గర్వపడేలా ఆడటమే తమ లక్ష్యమని స్పష్టం చేశాడు. అలాగే జట్టులోని ఆటగాళ్లందరికీ స్పష్టమైన బాధ్యతలు అప్పగించడం వల్లే ఈ విజయం సాధ్యమైందని, తీవ్రమైన ఒత్తిడి ఉండే ఇలాంటి టోర్నమెంట్లలో వ్యూహాలను చాలా సరళంగా ఉంచుకోవడం ముఖ్యమని పంత్ పేర్కొన్నాడు. ఇదే క్రమంలో లక్నో పేసర్ ఆకాష్ సింగ్ ప్రదర్శనను రిషబ్ పంత్ ప్రత్యేకంగా అభినందించాడు. ఆకాష్ సింగ్ ప్లాన్స్ మార్చకుండా క్రమశిక్షణతో బౌలింగ్ చేశాడని, అతని కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందని కొనియాడాడు. అలాగే టాక్టికల్ నిర్ణయాల్లో భాగంగా ఇద్దరు విదేశీ ఆటగాళ్లను ఓపెనర్లుగా పంపి, నికోలస్ పూరన్‌ను వన్ డౌన్‌లో (నంబర్ 3) బ్యాటింగ్‌కు పంపాలనే వ్యూహం కూడా తమకు బాగా కలిసివచ్చిందని రిషభ్ పంత్ వివరించాడు.

# టైటిల్ గెలవాలంటే ఆటగాళ్ళు రాణించాలి

## గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్



బ్యాటర్లతో మ్యాచ్‌లు గెలవచ్చని, టైటిల్ గెలవాలంటే మాత్రం బౌలర్లు రాణించాలని గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అన్నాడు. అదృష్టవశాత్తు ఈ సీజన్‌లో తమ బౌలర్లు అదరగొడుతున్నాడని తెలిపాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్)తో ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో గుజరాత్ టైటన్స్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. ఈ సందర్భంగా మాట్లాడిన శుభ్‌మన్ గిల్ పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే బౌలింగ్ ఎంచుకున్నానని చెప్పాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. పిచ్‌పై తేమ ఉన్నట్లు కనిపిస్తుంది. నిన్న వర్షం పడటంతో పిచ్ కొంచెం జిగటగా ఉంది. సెకండ్ ఇన్నింగ్స్ సమయంలో పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా మారవచ్చు. మా బౌలర్ల అసాధారణ ప్రదర్శనతో వరుసగా ఐదు మ్యాచ్‌ల్లో గెలిచాం. మా బౌలర్లను మేం నమ్ముతున్నాం. బ్యాటర్లు మ్యాచ్‌లు గెలిపించవచ్చు. కానీ టైటిల్ గెలవాలంటే బౌలింగ్ విభాగం ఫామ్‌లో ఉండాలి. అదృష్టవశాత్తూ మా బౌలర్లు అద్భుతంగా రాణిస్తున్నారు. ఈ సీజన్‌లో మా బౌలింగ్ విభాగం అత్యుత్తమంగా ఉంది. మాకు మంచి మూమెంటమ్ లభించింది. మా నిలకడైన ప్రదర్శనను కొనసాగించాలి. ప్రస్తుతం ఏ జట్టును తక్కువ అంచనా వేసే దశ కాదు. మేం తదుపరి రెండు మ్యాచ్‌లు గెలిచి టాప్-2లో నిలవాలనుకుంటున్నాం. టాప్-2లో నిలిస్తే అదనపు ప్రయోజనం చేకూరుతోంది. మరో మ్యాచ్ ఆడే అవకాశం దక్కుతుంది. ఆ మ్యాచ్ ఆడే పరిస్థితి రాకూడదని మేం కోరుకుంటున్నాం. కానీ ఆ ఆప్షన్ ఉండటం వల్ల సహజంగా ఆడే అవకాశం లభిస్తుంది. ఈ మ్యాచ్‌లో మేం మా విన్నింగ్ కాంబినేషన్‌తో బరిలోకి దిగుతున్నాం.'అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు. మరోవైపు టాస్ గెలిస్తే బౌలింగ్ ఎంచుకునేవాళ్లమని కేకేఆర్ కెప్టెన్ అజింక్యా రహానే అన్నాడు. పిచ్‌లో తేమ ఉన్నప్పటికీ, గాలులు వీస్తున్నాయని, సెకండ్ ఇన్నింగ్స్‌లో పెద్దగా మార్పు ఉండే అవకాశం లేదన్నాడు. తాము ఇంకా మూడు మ్యాచ్‌లు గెలవాలని, ఒక్కో మ్యాచ్ గెలిచి, ఆ తర్వాత ఏం జరుగుతుందో చూడాలన్నాడు. గత ఐదు మ్యాచ్‌ల్లో నాలుగు గెలవడం సంతోషంగా ఉందని, తమ జట్టు కాంబినేషన్ కూడా సెట్ అయ్యిందన్నాడు. ఏది ఏమైనా బ్యాటింగ్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చి, బౌలింగ్ సత్తా చాటే ప్రయత్నం చేస్తామని తెలిపాడు. వరుణ్ చక్రవర్తి జట్టులోకి తిరిగి వచ్చాడని చెప్పాడు.

# కోహ్లీ, ధోనీ సరసన సునీల్ నరైన్..




ధనాధన్ లీగ్‌లో భాగంగా ఈడెన్ గార్డెన్స్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్ నరైన్ కెరీర్‌లో ఒక మధుర జ్ఞాపకంగా మిగిలిపోనుంది. కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున అతడికి ఇది 200వ ఐపీఎల్ మ్యాచ్. లీగ్ చరిత్రలో ఒకే జట్టు తరఫున ఈ మైలురాయిని అందుకున్న నలుగురు అగ్రశ్రేణి ఆటగాళ్ల జాబితాలోకి నరైన్ చేరిపోయాడు. నిలకడకు, జట్టుపై ఉన్న విధేయతకు ప్రతీకగా నిలిచిన ఆటగాళ్లు మాత్రమే ఈ ఘనత సాధించారు. 2008 తొలి సీజన్ నుంచి బెంగళూరు జట్టుతోనే ఉన్న విరాట్ కోహ్లీ ఈ జాబితాలో అగ్రస్థానంలో కొనసాగుతుండగా, ఆ తర్వాత ధోనీ, రోహిత్ శర్మ వంటి భారతీయ క్రికెట్ దిగ్గజాలు ఉన్నారు. ఇప్పుడు వీరి సరసన ఓ విదేశీ ఆటగాడిగా నరైన్ నిలవడం అతడి అంకితభావానికి నిదర్శనం. సునీల్ నరైన్ కేవలం మ్యాచ్‌లు ఆడటమే కాదు, కోల్‌కతా జట్టుకు ఎన్నో అద్భుత విజయాలను అందించాడు. ఐపీఎల్ కెరీర్ మొత్తంలో అతడు ఇప్పటివరకు 203 వికెట్లు పడగొట్టాడు. ఇందులో కేవలం 19 పరుగులిచ్చి 5 వికెట్లు తీయడం అతడి అత్యుత్తమ ప్రదర్శన. బ్యాటర్లను ఉక్కిరిబిక్కిరి చేస్తూ కేవలం 6.78 ఎకానమీతో బౌలింగ్ చేయడం నరైన్‌కే చెల్లింది. లోయర్ ఆర్డర్‌లో వచ్చి మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడే పించ్ హిట్టర్‌గానూ జట్టుకు ఎన్నో సేవలు అందించాడు. ప్రస్తుత సీజన్‌లోనూ నరైన్ తనదైన శైలిలో రాణిస్తున్నాడు. ఆడిన పది మ్యాచ్‌ల్లో 11 వికెట్లు తీసినప్పటికీ, అతడి ఎకానమీ రేటు 6.64గా ఉండటం గమనార్హం. పరుగులు వరదలా పారుతున్న ఈ లీగ్‌లో ఇంత తక్కువ ఎకానమీతో బౌలింగ్ చేయడం విశేషం. ముఖ్యంగా సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ జట్లతో జరిగిన మ్యాచ్‌లలో రెండేసి వికెట్లు తీసి ప్రత్యర్థి బ్యాటర్ల జోరుకు అడ్డుకట్ట వేశాడు. వ్యక్తిగతంగా సునీల్ నరైన్ అద్భుత మైలురాయిని అందుకున్నప్పటికీ, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు పరిస్థితి మాత్రం ప్రస్తుతం అంత ఆశాజనకంగా లేదు. ప్లేఆఫ్స్ రేసులో ఆ జట్టు ఉనికి ఇప్పుడు చెదిరిపోయే స్థితికి చేరింది. బెంగళూరుతో జరిగిన కీలక మ్యాచ్‌లో ఓడిపోవడంతో కేకేఆర్ అవకాశాలు క్లిష్టంగా మారాయి. సమీకరణాల ప్రకారం కోల్‌కతా జట్టు టోర్నీలో నిలవాలంటే ఇకపై ఆడబోయే మిగిలిన మూడు మ్యాచ్‌ల్లోనూ భారీ తేడాతో విజయం సాధించాలి.

# మిచెల్ మార్ష్ విధ్వంసం



చెన్నై సూపర్ కింగ్స్ జోరుకు బ్రేక్ పడింది. హ్యాట్రిక్ విజయాలతో జోష్‌మీదున్న ఆ జట్టుకు లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ తాజాగా షాకిచ్చింది. గత మ్యాచ్ ఓటమికి ప్రతీకారం తీర్చుకుంటూ, చెన్నై నిర్దేశించిన 188 పరుగుల టార్గెట్‌ను లఖ్‌నవూ 16.4 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి ఈజీగా ఛేదించేసింది. ఓపెనర్ మిచెల్ మార్ష్ (90 పరుగులు) ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. నికోలస్ పూరన్ (32) చెన్నై బౌలర్లలో ముకేశ్ చౌదరి, స్పెన్సర్ జాన్సన్ చెరో వికెట్ దక్కించుకున్నారు. తొలుత చెన్నై ఇన్నింగ్స్ పడుతూ లేస్తూ సాగింది. 20 ఓవర్లలో సీఎస్కే 5 వికెట్లకు 187 పరుగులు చేసింది. కార్తిక్ శర్మ (71 పరుగులు, 42 బంతుల్లో) సూపర్ హాఫ్ సెంచరీకి తోడు చివర్లో డివాల్డ్ బ్రెవిస్ (25 పరుగులు), శివమ్ దూబే (32 పరుగులు) మెరుపులు తోడయ్యాయి. దీంతో ఆ జట్టు స్కోర్ 180o నమోదైంది. సంజు శాంసన్ (20), రుతురాజ్ (13), ఉర్విల్ పటేల్ (6) విఫలమయ్యారు. లఖ్‌నవూ బౌలర్లలో మహారాజ్ సింగ్ 3, మహ్మద్ షమీ, షహబాజ్ అహ్మద్ చెరో 1 వికెట్ పడగొట్టారు. ఈ సీజన్‌లో ఇప్పటికే ప్లేఆఫ్స్ రేసు నుంచి అధికారికంగా దూరమైన జట్లు ముంబయి ఇండియన్స్, లఖ్‌నవూ సూపర్ జెయింట్స్. అయితే నిన్న ప్లేఆఫ్స్ రేసులో ముందుకేళ్లే అవకాశం ఉన్న పంజాబ్ జట్టును ముంబయి మట్టికరిపించి ఆ జట్టు అవకాశాలను కొంతవరకు దెబ్బతీసింది. ఇప్పుడు తాజా మ్యాచ్‌లో చెన్నైని చిత్తు చేసిన లఖ్‌నవూ ఆ టీమ్ ఛాన్స్‌లను కూడా సంక్లిష్టం చేసింది. ప్రస్తుతం 12 మ్యాచ్‌ల్లో ఆరు విజయాలతో 12 పాయింట్లతో సీఎస్కే ఆరో స్థానానికి పడిపోయింది. దీంతో ప్లేఆఫ్స్‌కు చేరాలంటే మిగిలిన రెండు మ్యాచ్‌ల్లోనూ నెగ్గాల్సిన పరిస్థితి ఏర్పడింది. చెన్నై తమ తదుపరి మ్యాచ్‌లు సన్‌రైజర్స్, గుజరాత్‌తో ఆడాల్సి ఉంది. అయితే సన్‌రైజర్స్, గుజరాత్ కూడా ప్లే ఆఫ్స్ రేసులో ఉండడంతో ఈ మ్యాచ్‌లు రసవత్తరంగా ఉండే ఛాన్స్ ఉంది. ఐపీఎల్ హిస్టరీలో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ సక్సెస్‌ఫుల్‌గా ఛేజ్ చేసిన టాప్ 5 భారీ టార్గెట్ ఇదే. అయితే ఈ లిస్ట్‌లో టాప్ 5లో మూడు చెన్నై పైనే సాధించింది. ఆ జట్టు ఐపీఎల్‌లో ఛేదించిన అతిపెద్ద స్కోర్ 213. 2023 ఎడిషన్‌లో ఆర్సీబీపై ఈ ఫీట్ నమోదైంది. ఈ మ్యాచ్‌లో చెన్నై బౌలర్ అన్షుల్ కంబోజ్ 2.4 ఓవర్లలోనే వికెట్ లేకుండా 63 పరుగులు ఇచ్చాడు. చెన్నై తరఫున ఐపీఎల్‌లో అత్యధిక పరుగులు ఇచ్చిన లిస్ట్‌లో రెండో స్థానంలో అన్షుల్ నిలిచాడు. ఇందులో అతడు 8 సిక్స్‌లు ఇచ్చాడు. గతేడాది ఆర్సీబీపై ఖలీల్ అహ్మద్ 3 ఓవర్లు బౌలింగ్ వికెట్ లేకుండా చేసి 65 పరుగులు ఇచ్చుకున్నాడు.

# ఐపీఎల్ ఫైనల్‌కు పీసీబీ చీఫ్ నఖ్వీ..



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్ 2026) ముగింపు దశకు చేరుకున్న వేళ క్రికెట్ ప్రపంచంలో ఒక ఊహించని పరిణామం చోటుచేసుకుంది. అహ్మదాబాద్ వేదికగా మే 30, 31 తేదీల్లో అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) కీలక బోర్డు సమావేశాలు జరగనున్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా తొలుత దోహాలో జరగాల్సిన ఈ సమావేశాలను ఐసీసీ అహ్మదాబాద్‌కు మార్చింది. ఐసీసీ నిబంధనల ప్రకారం సభ్య దేశాల ప్రతినిధులందరికీ ఆహ్వానాలు వెళ్లాయి. ఇందులో భాగంగానే పీసీబీ ఛైర్మన్, ప్రస్తుత పాకిస్తాన్ అంతర్గత వ్యవహారాల మంత్రి మొహ్సిన్ నఖ్వీకి కూడా భారత్ రావాల్సిందిగా పిలుపు అందింది. ఐసీసీ సమావేశాలతో పాటు నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగే ఐపీఎల్ 2026 మేగా ఫైనల్‌ను వీక్షించేందుకు కూడా నఖ్వీకి ఆహ్వానం అందినట్లు వార్తలు వస్తున్నాయి. ఇది బీసీసీఐ వ్యక్తిగతంగా పంపిన ఆహ్వానం కాకపోయినప్పటికీ, భారత్-పాక్ మధ్య ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో ఆయన రాక పెద్ద చర్చనీయాంశంగా మారింది. అయితే, ఆయన భారత్ పర్యటనకు వస్తారా లేదా అనేది పాక్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ తీసుకునే నిర్ణయంపైనే ఆధారపడి ఉందని అక్కడి మీడియా సంస్థలు పేర్కొంటున్నాయి. మొహ్సిన్ నఖ్వీ భారత్ రాకపై వార్తలు రాగానే, గతేడాది జరిగిన ఆసియా కప్ వివాదాన్ని అభిమానులు మళ్లీ తెరపైకి తెచ్చారు. ఆసియా కప్ 2025 టోర్నీ సమయంలో జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి కారణంగా భారత ఆటగాళ్లు పాకిస్తాన్ ఆటగాళ్లతో కరచాలనం చేయడానికి నిరాకరించారు. ఆ తర్వాత ఫైనల్ గెలిచిన భారత్ ప్రెజెంటేషన్ వేడుకల్లో పీసీబీ ఛైర్మన్ నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీని అందుకోవడానికి ఇష్టపడలేదని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. ఆ సమయంలో తీవ్ర అసంతృప్తికి లోనైన నఖ్వీ, ట్రోఫీని, మెడల్స్‌ను తీసుకుని మైదానాన్ని వీడిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ఆ ప్రతిష్టాత్మక ఆసియా కప్ ట్రోఫీ పీసీబీ ఆదేశాల మేరకు దుబాయ్‌లోని ఒక లాకర్‌లో బంధించి ఉంచినట్లు వార్తలు వచ్చాయి. దీనిపై బీసీసీఐ ఐసీసీకి ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత రాలేదు. ఈ నేపథ్యంలో నఖ్వీ భారత్ పర్యటన వార్తలపై భారత క్రికెట్ అభిమానులు సోషల్ మీడియాలో గట్టిగా స్పందిస్తున్నారు. "నఖ్వీ గారూ.. భారత్‌కు వస్తే కరచాలనాలు వద్దు కానీ, మా ఆసియా కప్ ట్రోఫీని మాత్రం మాతో పాటే తీసుకురండి" అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. "భారత్ రావాలనుకుంటే ఒట్టి చేతులతో కాదు, ఆసియా కప్‌తో పాటు ఆటగాళ్లకు ఇవ్వాల్సిన మెడల్స్ కూడా వెంట పెట్టుకుని రావాలి" అని మరికొందరు హెచ్చరిస్తున్నారు. రాజకీయంగా, క్రికెట్ పరంగా భారత్-పాక్ మధ్య సంబంధాలు క్షీణించిన తరుణంలో మొహ్సిన్ నఖ్వీ అహ్మదాబాద్‌కు రావడం అనేది అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక





## క్రమశిక్షణ కలిగిన నటుడు విజయ్: మాళవిక

కోలీవుడ్ అగ్ర కథానాయకుడు, తమిళనాడు సీఎం విజయ్‌పై నటి మాళవిక మోహనన్ ప్రశంసలు కురిపించారు. విజయ్‌తో కలిసి మాస్టర్ సినిమాలో నటించిన ఆమె ఆయనతో తనకున్న స్నేహం గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఆ షూటింగ్‌లోనే విజయ్‌ను తొలిసారి కలిసినట్లు చెప్పారు.మాస్టర్' సినిమా మొదటిరోజు షూటింగ్‌లోనే చాలా కష్టమైన సీన్ చేయాల్సి వచ్చింది. నా డైలాగ్స్ మీదే దృష్టిపెట్టాను. ఆయన మాత్రం ఎలాంటి కష్టమైన సీన్‌లో నటించాల్సి వచ్చినా చాలా ప్రశాంతంగా ఉంటారు. ప్రతి విషయాన్ని గమనిస్తూ పూర్తిగా పని పైనే ఫోకస్ చేస్తారు. చాలా సరదాగా ఉంటారు. ఎప్పుడు అవసరం వచ్చినా ఫోన్ చేయగలిగే స్వేచ్ఛ ఇచ్చారు. అంత పెద్ద స్టార్ అయినప్పటికీ అలా అందుబాటులో ఉండడం చాలా గొప్ప విషయం అని చెప్పారు. విజయ్ క్రమశిక్షణ తనపై ప్రభావం చూపిందని ఆమె అన్నారు. 'మోహన్‌లాల్, రజనీకాంత్, విజయ్ లాంటి సీనియర్ నటుల సినిమాల్లో పనిచేయడం వల్ల ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చు. ఉదయం 7 గంటలకు కాల్‌షీట్ ఉంటే 6:55కే సెట్స్‌లో ఉంటారు. అలాంటి వారి వల్ల నిర్మాతలకు డబ్బు వృథా కాదు అని తెలిపారు. 'మాస్టర్' సినిమాలో విజయ్‌తో కలిసి డ్యాన్స్ చేసే అవకాశం రాలేదని సరదాగా ఇప్పటికీ ఆయనతో చెబుతుంటానని మాళవిక నవ్వుతూ చెప్పారు.




## అగ్రతారల మూవీకి త్రిష దూరం

### - కమల్, రజనీ సినిమాను తిరస్కరించినట్లు వార్తలు

వరుస సినిమాలతో సందడి చేస్తున్నారు నటి త్రిష. ఇప్పుడు ఆమెకు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అగ్ర కథానాయకులు కమల్ హసన్ – రజనీకాంత్ కలిసి నటిస్తోన్న చిత్రంలో ఆమెను ఎంపిక చేసినట్లు గతంలో వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రం కోసం ఆమె భారీగా పారితోషికం తీసుకోనున్నట్లు కూడా ఎన్నో వార్తలు చక్కర్లు కొట్టాయి. అయితే, తమిళనాడు ఎన్నికల ఫలితాల అనంతరం త్రిష సినిమాల ఎంపికల్లోనూ ఎన్నో విషయాలు ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అందులోభాగంగానే ఈ సినిమా కోసం ఏకంగా రూ.12 కోట్లు ఆఫర్ చేసినప్పటికీ ఇందులో నటించేందుకు ఆమె సుముఖత చూపించడం లేదని ఆంగ్ల మీడియాలో కథనాలు వస్తున్నాయి. కమల్ హాసన్ – రజనీకాంత్ 46 ఏళ్ల తర్వాత కలిసి నటిస్తుండడంతో ఈ ప్రాజెక్ట్‌పై అందరిలో ఆసక్తి నెలకొంది. వీరి స్థాయికి తగినట్లే అగ్రకథానాయికను ఎంపిక చేయాలని టీమ్ త్రిషను తీసుకోనుందని గతంలో వార్తలు వచ్చాయి. భారీ పారితోషికం ఆఫర్ చేసినప్పటికీ ఆమె దీన్ని రిజెక్ట్ చేయడం వెనక బలమైన కారణం ఉందని టాక్. ఈ సినిమాను ఉదయనిధి స్టాలిన్‌కు చెందిన రెడ్‌జెయింట్ నిర్మాణసంస్థ తెరకెక్కించడంతో ఆమె తిరస్కరించినట్లు ఆంగ్ల మీడియా పేర్కొంది. అసలు త్రిష ఈ ప్రాజెక్ట్‌లో నటిస్తున్నారా లేదా అనే దానిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఇక తాజాగా 'వీరభద్రుడు'లో లాయర్ ప్రీతిగా మెప్పించారు త్రిష. ప్రస్తుతం చిరంజీవికి జోడీగా 'విశ్వంభర'లో నటిస్తున్నారు. వశిష్ఠ దర్శకత్వంలో సోషియో ఫాంటసీ ఫిల్మ్‌గా రూపొందుతోంది.

## పెద్ది ట్రైలర్..జస్ట్ వావ్ అంటూ చిరు లీక్స్

**• ముందే ట్రైలర్ చూసి ..బృందాన్ని ప్రశంసించిన చిరంజీవి**

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సన కాంబినేషన్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'పెద్ది'పై అభిమానుల్లో భారీగా అంచనాలు ఉన్నాయి. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రం మే 18న విడుదల కాబోతున్న ట్రైలర్‌ను మెగాస్టార్ చిరంజీవి ముందే వీక్షించారు. ట్రైలర్ చూసిన అనంతరం ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, చిత్ర యూనిట్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. ట్రైలర్ గురించి చిరంజీవి ట్వీట్ చేస్తూ.. ఇప్పుడే పెద్ది ట్రైలర్ చూశాను, జస్ట్ వావ్ అంతే! 3 నిమిషాల పాటు సాగిన ఈ ట్రైలర్ ప్యూర్ పవర్ ప్యాక్డ్‌గా ఉంది. చరణ్, బుచ్చిబాబు, రెహమాన్.. ఇలా ఒక్కొక్కరు తమ బెస్ట్ అవుట్‌పుట్ ఇచ్చారు. అందరూ కలిసి బాక్సాఫీస్‌ను రఫ్ఫాడించేశారు. ఈ సినిమా గురించి మనం ఎంత ఊహించుకున్నా, ఈ ట్రైలర్ దాన్ని మించి ఉంటుంది. ఇందులో ఎమోషన్, ఎలివేషన్, మ్యాడ్నెస్ అన్నీ నెక్స్ట్ లెవెల్‌లో ఉన్నాయి అని చిరు కొనియాడారు. ఎప్పటికప్పుడు తన సినిమాలకు లేదా చరణ్ సినిమాలకు సంబంధించిన ఆసక్తికర విషయాలను లీక్ చేస్తూ అభిమానులను అలరించే చిరంజీవి, ఈసారి కూడా తన అలవాటును రిపీట్ చేశారు. 'చాలా రోజులయ్యింది మీకు 'చిరు లీక్స్' ఇచ్చి' అంటూ సరదాగా వ్యాఖ్యానిస్తూ, పెద్ది ట్రైలర్‌లోని ఒక పవర్‌ఫుల్ డైలాగ్‌ను ఆయన లీక్ చేశారు. 'మీరందరూ నేను ఆడానని అనుకుంటున్నారు నేను పోరాడాను సారు.. అంటూ ట్రైలర్‌లోని ఈ డైలాగ్ ఎంతో అద్భుతంగా ఉందంటూ మెగాస్టార్ ప్రశంసించారు. ఈ క్రమంలోనే దర్శకుడు బుచ్చిబాబుకు క్షమాపణలు చెబుతూ.. 'సారీ బుచ్చిబాబు.. ట్రైలర్ చూశాక కంట్రోల్ తప్పి లీక్ చేయాల్సి వచ్చింది' అంటూ చిరంజీవి చమత్కరించారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం ట్రైలర్ మే 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. మెగాస్టార్ స్వయంగా ఇచ్చిన ఈ రివ్యూతో మెగా అభిమానుల్లో, సినీ ప్రేక్షకుల్లో 'పెద్ది' ట్రైలర్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకాయి.



## రవితో రిలేషన్స్ వదులుకుంటున్నా...

**• ట్రోల్స్ భరించలేక..చెన్నై వదిలి వెళుతున్నా...**

**• గాయని కెనీషా సుదీర్ఘ పోస్ట్**

తమిళ నటుడు జయం రవి (రవి మోహన్)తో రిలేషన్‌లో ఉన్నట్లు వస్తోన్న వార్తలపై కెనీషా స్పందించారు. రవితో తన రిలేషన్‌కు ముగింపు పలికినట్లు పరోక్షంగా చెప్పారు. ఈ మేరకు ఇన్‌స్టా వేదికగా సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. ఈ వార్తలతో తీవ్ర మనస్తాపానికి గురయ్యానని చెప్పిన ఆమె.. చెన్నై వదిలి వెళ్లిపోతున్నట్లు తెలిపారు. తనకెంతో ఇష్టమైన సంగీతాన్ని కూడా వదులుకుంటున్నట్లు చెప్పారు. ఇన్‌స్టా ఖాతాను డిలీట్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే నేను ఎన్నోసార్లు చెప్పాల్సిన దానికంటే ఎక్కువే చెప్పాను. ఈ కథలోకి నేను ఎంతో ప్రేమతో అడుగుపెట్టాను. కానీ ఇప్పుడు నిశ్శబ్దంతో వెనుదిరుగుతున్నాను. కొన్నిసార్లు ప్రపంచం మొత్తం అహంకారాలు, అవాస్తవ కథనాలతో నిండిపోతుంది. అక్కడ మంచితనానికి చోటు కూడా ఉండదు. అలాంటి పరిస్థితుల్లో ప్రేమ కూడా భారంగా మారుతుంది. ఒక మనిషిని రక్షించే ప్రయత్నంలో నేను చాలా కోల్పోయాను. కానీ నాకు ఇప్పుడు ఒక విషయం స్పష్టంగా అర్థమైంది. ప్రదర్శనలకే ప్రాధాన్యమిచ్చే ఈ లోకంలో మంచితనానికి విలువ లేదని అన్నారు. అతడు ఇక పూర్తిగా మీవాడే'. దీనిపై ఇక ఎలాంటి వివరణలు ఇవ్వను. ఇకపై నేను యుద్ధాలు చేయలేను. పోరాడనూ లేను. మంచి వ్యక్తులకు జీవించడానికి ఒక అవకాశం ఇవ్వాలని అనుకోవడం, వారికి అండగా నిలబడాలని ముందుకురావడం నా అమాయకత్వం. కానీ ఈ ప్రపంచం కేవలం అబద్ధాల కోరులు, మాయగాళ్లతో నిండిపోయింది. నేను అతడిని పూర్తిగా వదులుకుంటున్నాను. అలాగే, ఇప్పటివరకూ తీసుకున్న



బాధ్యతలన్నింటి నుంచి వైదొలుగుతున్నా. ఈలోకంలో త్యాగాలు చేసిన జీవితంలోని నిజాల కంటే.. భావోద్వేగాలతో అల్లిన కథలనే జనం నమ్ముతారు. మొత్తానికి మీరు కోరుకున్నదే జరిగిందని అంటూ నేను ఓడిపోయాను. చెన్నై వదిలి వెళ్లిపోతున్నాను. నా సంగీతాన్ని, నా థెరపీని, నా జీవితానికి సంబంధించిన ప్రతిదాన్ని వదిలేస్తున్నాను. తన భార్య ఆర్తి నుంచి విడిపోతున్నట్లు రవిమోహన్ 2024లో ప్రకటించారు. ఆ క్రమంలోనే.. గాయని కెనీషాతో రిలేషన్‌షిప్‌లో ఉన్నారంటూ రూమర్స్ వచ్చాయి.

## అనుపమ మరీచిక ట్రైలర్ విడుదల




టాలీవుడ్ యంగ్ హీరో విరాజ్ అశ్విన్, స్టార్ హీరోయిన్లు రెజీనా కాసాండ్రా, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'మరీచిక'. సతీష్ కాసెట్టి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా చిలకా ప్రోడక్షన్ బ్యానర్‌పై రాజీవ్ చిలకా, మేఘన చిలకా ఈ సినిమాను నిర్మిస్తున్నారు.

సస్పెన్స్, లవ్ అండ్ ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా అధికారిక ట్రైలర్‌ను చిత్ర యూనిట్ తాజాగా విడుదల చేసింది. ఈ సినిమా ట్రైలర్ చూస్తుంటే.. సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రానికి 'మ్యూజికల్ మాస్ట్రో ఇళయరాజా సంగీతం అందించడం విశేషం. ఆయన అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ట్రైలర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. అద్భుతమైన కథాంశంతో వస్తున్న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా మే 29న థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com